www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 239 ఆదివారం, మే 24, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## భద్రత, వాణిజ్య,సాంకేతిక రంగాల్లో సహకారం



**అమెరికాకు భారత్ కీలక భాగస్వామి**

**ప్రధాని మోడీతో అమెరికా విదేశాంగ మంత్రి రూబియో చర్చలు**

**న్యూఢిల్లీ,మే 23 :** భద్రత, వాణిజ్యం, సాంకేతిక రంగాలలో అమెరికా-భారత్ సహకారాన్ని మరింతగా పెంపొందించే మార్గాలపై ప్రధాని మోదీతో చర్చించినట్లు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. తమ దేశానికి భారత్ ఓ కీలక భాగస్వామి అన్నారు. అమెరికా- భారత్ మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలపడుతున్నా యని.. భారతీయ కంపెనీలు తమ దేశంలో 20 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని తెలిపారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు చేరుకున్న మార్కో రూబియో ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. మిగతా2లో...

## దేశంలో పెరుగుతున్న చిన్నారుల అదృశ్యం కేసులు

**చిన్నారుల అంతర్థానంపై సుప్రీంకోర్టు ఆందోళన**

**కిడ్నాప్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేయండి**

**అన్ని రాష్ట్రాలకు సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశం**



**న్యూఢిల్లీ,మే 23 :** దేశవ్యాప్తంగా నానాటికీ పెరిగిపోతున్న చిన్నారుల అదృశ్యం కేసులపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం దేశంలో దాదాపు 47,000 మంది చిన్నారుల ఆచూకీ లభించకుండా పోయిందని, ప్రతి ఏటా ఈ బ్యాక్‌లాగ్ పెరుగుతుండటంపై తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చింది. ఈ వ్యవస్థాగత లోపాలను సరిదిద్దడానికి, అంతర్రాష్ట్ర మానవ అక్రమ మిగతా2లో...




## హరీష్ రావువి పగటి కలలు

**అధికారంలోకి రావడం కల్ల**

**ఫ్యూచటర్ సిటీపై బాధ్యాతారాహిత్య ప్రకటన**

**అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా బిఆర్ఎస్: మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్,మే 23 :** ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇది బ్లాక్ మెయిల్ రాజకీయమని మండి పడ్డారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలా? వద్దా? ఆయన చెప్పాలన్నారు. 'ఇలా చేస్తే పెట్టుబడులు రావు. మిగతా2లో...

# రెండోవిడతలో రెండున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు

**● ప్రతి నియోజకవర్గానికి 2 వేల చొప్పన మంజూరు ● పాత ఇందిరమ్మ ఇల్ల పూర్తికి నిధులు కేటాయింపు ● జూన్ 1న కొరారి గ్రామంలో ఆదివాసీల ఇందిరమ్మ కాలనీ ప్రారంభం ● కేబినేట్ నిర్ణయాలను వివరించిన మంత్రి పొంగులేటి**




**హైదరాబాద్,మే 23 :** రాష్ట్రంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం 2 లక్షల 50 వేల మంది పేద కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతి నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను మంజూరు చేయాలని నిర్ణయించింది. కేబినేట్ వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ కుమార్‌లు మీడియాకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించి మిగతా2లో...



## కర్నాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

**- లారీని ఢీకొన్న క్రూజర్..ఐదుగురు దుర్మరణం**

**బెంగళూరు,మే 23 :** కర్ణాటకలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లాడ్లాపూర్ సమీ పంలో చోటుచేసుకున్న ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెంది న ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. వేగంగా వెళ్తున్న క్రూజ ర్ వాహనం ముందున్న లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మిగతా2లో...

## రైతులకు ఆధునిక టెక్నాలజీలను అందించాలి

**- డిమాండ్ ఉన్న పంటలనే రైతులు సాగు చేయాలి**

**- వ్యవసాయ వర్సిటీలో విత్తన వారోత్సవాలు ప్రారంభించిన మంత్రి తుమ్మల**




**హైదరాబాద్,మే 23 :** భవిష్యత్ వ్యవసాయ రంగంలో కూలీల సమస్య అధికమయ్యే అవకాశం ఉన్నందున డ్రోన్స్ వినియోగం ప్రాముఖ్యతని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేసారు. తదనుగుణం గా వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన డ్రోన్ ఆధారిత వివిధ వ్యవసాయ విధానాల్ని మంత్రి అభినందించారు. రాజేంద్ర నగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మిగతా2లో...

## యాదగిరిగుట్టలో సిఎం పర్యటన

**- వందకోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**- రూ.43.80 కోట్లతో వేదపాఠశాలకు భూమిపూజ**


2లో

## దేశవ్యాప్తంగా భానుడి భగభగలు

**బయటకు రావాలంటే భయపడతున్న జనాలు**




**న్యూఢిల్లీ,మే 23 :** దేశంలో భానుడు తన ఉగ్రరూపం చూపిస్తున్నాడు. చాలా ప్రాంతాల్లో ఉదయం ఎనిమిది గంటల నుంచే ఎండలు భగభగ మండుతున్నాయి. జనం ఇళ్ల నుంచి అడుగు బయటపెట్టాలంటే భయంతో వణికిపోతున్నారు. అత్యవసర పనులు ఉంటే తప్ప ఇళ్లకే పరిమితం అవుతున్నారు. రానున్న వారం రోజులపాటు కూడా తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. రెండు తెలుగు రాష్ట్రాలు సహా వాయవ్య, మధ్య, తూర్పు భారత్‌లోని పలు మైదాన ప్రాంతాల్లో వడగాలులు వీస్తాయని అంచనావేసింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, రాజస్థాన్‌లలోని పలు ప్రాంతాల్లో వడగాలులు వీస్తాయని ఐఎండీ వెల్లడించింది. విదర్భ, ఆంధ్రాలోని తీరప్రాంతం, యానాం, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా, తెలంగాణ, జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలోనూ మిగతా2లో...

## వ్యాపార ఎదుగుదలకు తోడ్పడాలి

**- చార్టెడ్ అకౌంటెంట్లకు కెటిఆర్ హితవు**



**హైదరాబాద్,మే 23 :**చార్టర్డ్ అకౌంటెంట్లు కేవలం పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. వ్యాపారాలను వృద్ధి చేసే సలహాదారులుగానూ ఎదగాలని ఆకాంక్షించారు. కృత్రిమ మేధను తమ వృత్తిలో భాగం చేసుకోవాలన్నారు. గచ్చిబౌలిలో 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా' మిగతా2లో...

## యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

**- దేశవ్యాప్తంగా రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి ఉద్యోగాలు**

**- ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు**

**- 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**




**హైదరాబాద్,మే 23 :** దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో జరిగిన రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి కేంద్ర ప్రభుత్వ ఉద్యో గాలు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపా రు. యువత స్వయం సమృద్ధి సాధించి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షిం చారు. శనివారం నాడు బోయిగూడలోని రైల్ కళారంగ్‌లో జరిగిన 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈరోజు 220 మంది కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నార న్నారు. 2022లో దీపావళి రోజున మొదలైన రోజ్‌గార్ మేళా ద్వారా ఇప్పటివరకు 12.5 లక్షల మిగతా2లో...

## బీఆర్‌ఎస్‌కు ఫ్యూచర్ లేదు.. ఫ్యూచర్ సిటీకి తిరుగులేదు

**- హరీష్ వ్యాఖ్యలపై పొంగులేటి కౌంటర్**



**హైదరాబాద్,మే 23 :** బీఆర్‌ఎస్‌కు ఫ్యూచర్ లేదు.. ఫ్యూచర్ సిటీకి తిరుగులేదు' అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. లాగే మాజీమంత్రి హరీశ్‌రావుపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా నుంచి ఫ్యూచర్ సిటీని ఆపేస్తామంటూ హరీశ్‌రావు ఎలా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పొంగులేటి పోస్టు పెట్టారు. బీఆర్ఎస్‌లో హరీశ్‌రావు ఫ్యూచర్ ఏంటో ఆయనకే తెలియదు అంటూ కౌంటర్ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీ భూములపై అమెరికాలో ఎవరికైనా ఒప్పందాలు చేసుకున్నా రా..? అంటూ నిలదీశారు. కేసీఆర్ హయాం లోని పదేళ్లలో ఒక్క మెట్రోస్టేషన్ కూడా ఎందు కు పూర్తిచేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా2లో...

# దేశంలో పెరుగుతున్న చిన్నారుల అదృశ్యం కేసులు

(మొదటి పేజీ తరువాయి)

రవాణా ముఠాల నెట్‌వర్క్‌ను ఛేదించడానికి సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. చిన్నారుల అదృశ్యం కేసులను కేవలం 'మిస్సింగ్' కేసులుగా కాకుండా, అంతర్రాష్ట్ర ముఠాల కిడ్నాప్ కోణంలోనే దర్యాప్తు చేయాలని స్పష్టం చేసింది. పోలీసుల వద్ద ఉన్న క్రిమినల్ ట్రాకింగ్ డేటాబేస్, చైల్డ్ వెల్ఫేర్ అథారిటీల వద్ద ఉన్న 'విశాల్ వాసిల్య' డేటాబేస్ మధ్య సమన్వయం లేకపోవడాన్ని కోర్టు తప్పుపట్టింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఐదు కీలక ఆదేశాలను జారీ చేసింది. దేశంలోని వివిధ సంస్థలు నిర్వహిస్తున్న చిన్నారుల డేటాబేస్‌లన్నింటినీ అనుసంధానం చేయాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖను కోర్టు ఆదేశించింది. దీనివల్ల పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు , జిల్లా బాలల రక్షణ విభాగాలు చైల్డ్ కేర్ హోమ్‌ల మధ్య సమాచారం రియల్ టైమ్‌లో షేర్ అవుతుంది. చాలా జిల్లాల్లో మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశంలోని అన్ని ఒఊ÷ుజలను తగిన అధికారాలు, మౌలిక సదుపాయాలతో 4 వారాల్లోగా పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఏదైనా చైల్డ్ మిస్సింగ్ కేసు నమోదైన వెంటనే.. అధికారులు ప్రాథమికంగా దానిని కిడ్నాప్ లేదా అపహరణగా భావించి దర్యాప్తు ప్రారంభించాలి. దీనివల్ల ప్రొసీజర్ ఆలస్యం కాకుండా దర్యాప్తులో సీరియస్‌నెస్ వస్తుందని కోర్టు పేర్కొంది. ఒకవేళ ఆ కేసులో హ్యూమన్ ట్రాఫికింగ్ అనుమానాలు ఉంటే.. నిబంధనల ప్రకారం 4 నెలలు వేచి చూడకుండా వెంటనే కేసును బదిలీ చేయాలని స్పష్టం చేసింది. రక్షించిన లేదా రికవరీ చేసిన చిన్నారులను సాధారణంగా 24 గంటల్లోగా వారి కుటుంబాలకు అప్పగించాలి. స్థానిక పోలీసులు, సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తు చేసినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులు ఈ కేసును ఆచూకీ లభించనిది గా పేర్కొంటూ క్లోజర్ రిపోర్ట్ ఇచ్చారు. దీనిపై తండ్రి జి. గణెళిష్ దాఖలు చేసిన పిటిషన్‌ను 2025 మార్చిలో మద్రాస్ హైకోర్టు తిరస్కరించింది. చిన్నారి 2011 లో మిస్ అయింది కావున, 2013 లో వచ్చిన హోం శాఖ యాంటీ-ట్రాఫికింగ్ గైడ్‌లైన్స్ దీనికి వర్తించవని హైకోర్టు పేర్కొంది.ఈ తీర్పును సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. 'చిన్నారి ఆచూకీ లభించనంత కాలం, చైల్డ్ ప్రొటెక్షన్ గైడ్‌లైన్స్, యాంటీ-ట్రాఫికింగ్ ప్రొటోకాల్స్ అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుంది' అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసును సుమోటోగా స్వీకరించి, దేశవ్యాప్తంగా ఉన్న మిస్సింగ్ చిన్నారుల సమస్యపై ఈ సమగ్ర ఆదేశాలు జారీ చేసింది. ఇక, ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టు కు వాయిదా వేసింది. ఆ సమయంలోగా అన్ని రాష్ట్రాలు, అధికారులు దీనిపై నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.

# యాదగిరిగుట్టలో సీఎం పర్యటన

**యాదగిరిగుట్ట,మే 23 :** యాదగిరిగుట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా రూ.100 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. శనివారం ఉదయం యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎం రేవంత్ శ్రీలక్ష్మీనర్సింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.43.80 కోట్లతో నిర్మించనున్న వేద పాఠశాలకు రేవంత్ శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతితో కలిసి వేదపాఠశాలకు భూమిపూజ చేశారు. అనంతరం రూ.9.87 కోట్లతో కొండపై స్వామివారి నిత్య కల్యాణ మండపం నిర్మాణానికి, రూ.1.41 కోట్లతో వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గం పై కప్పు నిర్మాణానికి, రూ.1.35 కోట్లతో నిర్మించనున్న రథశాల వైపు మాడవీధులకు మెట్ల నిర్మాణానికి, రూ.43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదన్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఉదయం ప్రత్యేక హెలికాప్టర్లో యాదగిరిగుట్ట పెద్దగుట్టపైకి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి.. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కలెక్టర్ అనురాగ్ జయంతి ఘన స్వాగతం పలికారు. సీఎంతో పాటు శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ వేంనరేందర్ రెడ్డి.. యాదాద్రికి చేరుకున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంప్రదాయ వేదపాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపది శ్రీశంకర విజయేంద్ర సర్వస్వతి స్వామి సమక్షంలో ఈ క్రతువు జరిగింది. రూ.43.79 కోట్లతో క్షేత్రంలోని పెద్దగుట్ట ఆలయ నగరి లేఅవుట్ వద్ద 15 ఎకరాల విస్తీర్ణంలో వేదపాఠశాల భవనం నిర్మించనున్నారు. వచ్చే రెండేళ్లలో నిర్మాణం పూర్తి చేసి తరగతులు ప్రారంభించనున్నారు. అనంతరం శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని సీఎం దర్శించుకున్నారు.

# యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి)

మందికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. ఇది కేవలం ఉద్యోగాల కార్యక్రమం కాదని, యువత భవిష్యత్తు కోసం మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన పెద్ద మిషన్ అని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ కంపెనీల్లో కూడా కోట్ల సంఖ్యలో ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. స్టార్టప్స్, యూనికార్న్లు వల్ల యువత ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వచ్చిందని కేంద్రమంత్రి అన్నారు. రోడ్లు, ఎయిర్‌పోర్టులు, రైల్వేలు, మెట్రోలు, ఇండస్ట్రియల్ కారిడార్లు వంటి ప్రాజెక్టులతో భారీగా ఉపాధి పెరుగుతోందన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం రూ.12 లక్షల కోట్ల ఇన్‌ఫ్రా పనులు జరుగుతున్నాయని వివరించారు. ప్రతి లక్ష కోట్ల పెట్టుబడికి 14 నుంచి 15 లక్షల ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. యువతను మోదీ 'వికసిత భారతానికి సూపర్ హీరోలు'గా చూస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా కోట్ల మంది యువతకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. గ్రామీణ యువతకు కూడా ంఎ, ఎని వంటి ఆధునిక టెక్నాలజీని మాతృభాషలో నేర్పిస్తున్నామని తెలిపారు.భారత యువత ప్రపంచస్థాయిలో రాణిస్తోందని కిషన్ రెడ్డి అన్నారు. సెమీకండక్టర్లు, స్పేస్, డ్రోన్ టెక్నాలజీలో భారత్ ముందుకు వెళ్తోందన్నారు. చంద్రుడి దక్షిణ ధృవానికి ముందుగా చేరిన దేశం భారత్ అని చెప్పుకొచ్చారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో స్వదేశీ డ్రోన్లు శత్రు క్షిపణులను అడ్డుకున్నాయని అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత పాత్ర కీలకమన్నారు. యూనివర్సిటీలు, కాలేజీలు, పీఎం-శ్రీ స్కూల్స్ సంఖ్య పెంచామని తెలిపారు. భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని అన్నారు. 2014కు ముందు వందల స్టార్టప్స్ మాత్రమే ఉండగా, ఇప్పుడు 1.2 లక్షలకు పైగా ఉన్నాయన్నారు. మైనింగ్, బొగ్గు రంగాల్లో కూడా మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని యువతకు సూచించారు. మైనింగ్, ఇంజనీరింగ్ వంటి కోర్సులపై యువత దృష్టి సారించాలని కేంద్ర మంత్రి సూచనలు చేశారు.

# హరీష్ రావువి పగటి కలలు

(మొదటి పేజీ తరువాయి)

పక్క రాష్ట్రాలకు వెళ్తాయి. ఫ్యూచర్ సిటీలో కాలుష్య కారక పరిశ్రమలు ఉండవు. దాన్ని రద్దు చేస్తామనడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని బీఆర్ఎస్ అడ్డుకుంటోందని మంత్రి ఆరోపించారు. ఆ పార్టీ బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలకు యత్నిస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటిరోజు నుంచే బీఆర్ఎస్ నేతలు విమర్శలే ప్రధాన అంశంగా ముందు కెళ్తున్నారని తెలిపారు. జంట నగరాలకు సంబంధించిన మెట్రోను విస్తరించాలనుకుంటే అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు చీప్ పాలిటిక్స్.. బ్లాక్ మెయిల్ పాలిటిక్స్ చేయొద్దని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్కడ అభివృద్ధి చేస్తే అక్కడ ఆపుతామంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజలు కోరుకున్నది తప్పకుండా చేసి తీరుతామన్నారు. వేలాది కోట్లు పెడతామని మల్టీ నేషనల్ కంపెనీలు వస్తున్నాయని.. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటే పెట్టుబడిదారులు భయపడరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ తెచ్చిన మెట్రోనే ముందుకు సాగిందని మంత్రి తెలిపారు. తాము ఎన్ని కిలోమీటర్లు తెచ్చామో అన్ని కిలోమీటర్లు మాత్రమే మెట్రో వచ్చిందని చెప్పారు. మెట్రోను విస్తరిద్దామంటే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పెరిగిన జనాభాకి అనుగుణంగా మెట్రో విస్తరించకూడదా అని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తామని మాజీ మంత్రి హరీశ్ రావు పగటి కలలు కంటున్నారని విమర్శించారు. అసెంబ్లీ, పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని.. అయినా ఆ పార్టీ నేతల బుద్ధి మారడం లేదని వ్యాఖ్యానించారు. నగరాన్ని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోందని మంత్రి తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇతర నగరాల అభివృద్ధిపై అధ్యయనం చేశామన్నారు. రాబోయే తరాలకు ఉపయోగపడే కార్యాచరణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడానికే బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని మంత్రి ఆరోపించారు. ఓటమితో ఎదురైన నిరాశ నుంచి ఇప్పటికీ బయటకి రాలేకపోతున్నారన్నారు. బుల్లెట్ ట్రైన్ తెస్తామంటే.. ఎందుకని బీఆర్ఎస్ నేతలు అడ్డుపడుతున్నారని ఫైర్ అయ్యారు.

# రెండోవిడతలో రెండున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

గోడలు, శ్లాబు దశలో నిలిచిపోయిన వాటిని కూడా పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. పునాదులు పూర్తయి గోడలు, శ్లాబు పడని ఇళ్లకు రూ.3 లక్షలు, గోడలు పూర్తయి శ్లాబు నిలిచిపోయిన ఇళ్లకు రూ.2 లక్షలు చొప్పున అందిస్తాం. అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసేందుకు నియోజకవర్గానికి 500 ఇళ్లకు చొప్పున నిధులు కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానించింది. తొలి విడతలో నిర్మాణం ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్లలో జూన్ రెండు నాటికి దాదాపు లక్ష ఇళ్ల గృహ ప్రవేశాలు జరుగుతాయి. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కొరారి గ్రామంలో కొలాం ఆదివాసీలకు ప్రభుత్వం కట్టించిన 28 ఇందిరమ్మ ఇళ్లను జూన్ 1న ప్రారంభించాలని నిర్ణయించాం. జూన్ 1వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రులంతా అక్కడికి వెళ్లి ఈ కార్యక్రమంలో పాల్గొంటాం అని మంత్రి పొంగులేటి తెలిపారు. హైదరాబాద్ మహానగరం క్యూర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో అల్పాదాయ వర్గాల వారి కోసం లక్ష ఇళ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ దఫాలుగా చేసిన సర్వేల ప్రకారం 15 వేల కుటుంబాలు గుడిసెల్లో నివాసం ఉంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. వెంటనే ఆ కుటుంబాల న్నింటికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందించాలని రాష్ట్ర క్యాబినెట్ తీర్మానించింది. గుడిసెలు లేని ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణను నిలపాలని క్యాబినెట్ నిర్ణయించింది. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జులై 7వ తేదీ వరకు జరగనున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి వివిధ పనులు చేపట్టేందుకు రూ.1000 కోట్ల నిధులకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో తొలి విడతగా రూ.300 కోట్లు మంజూరుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. విద్యుత్ పంపిణీ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేరేందుకు తెలంగాణ డిస్కంలు తయారు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని అన్ని జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రభుత్వం పాఠశాలలతో పాటు అన్ని జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకూ ఉదయం అల్పాహారంతో పాటు పాలు అందించాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని డిసిఎంఎస్‌లను మార్క్ ఫెడ్లో విలీనం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. తెలంగాణ రూరల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ హౌకాలో విలినం చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం భూ సేకరణ, పునరావాసం, మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు రూ.587 కోట్లు కేటాయిస్తూ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తెలంగాణను 2030 నాటికి ప్రపంచంలోని టాప్ 5 లైఫ్ సైన్సెస్ హబ్‌లలో ఒకటిగా నిలబెట్టాలన్నది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం. అందుకే నెక్స్ట్ జనరేషన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026-30ని రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. దావోస్‌లో ఈ పాలసీని లాంఛనంగా ఆవిష్కరించాం అని తెపిపారు. ఈ పాలసీ ద్వారా వచ్చే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలతో పాటు 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నాం. లైఫ్ సైన్సెస్, ఫార్మా, బయోటెక్, మెడికల్ ఇన్నోవేషన్ రంగాల్లో భారీ పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుస్తాం. యువతకు పరిశోధన, తయారీ, డిజిటల్ హెల్త్, గ్లోబల్ ఇన్నోవేషన్ రంగాల్లో మంచి అవకాశాలు కల్పిస్తాం.

# భద్రత, వాణిజ్య,సాంకేతిక రంగాల్లో సహకారం

(మొదటి పేజీ తరువాయి)

వైట్‌హౌస్‌ను సందర్శించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తరఫున ఆయన మోదీని ఆహ్వానించారు. సేవాతీర్థ్ లో దాదాపు గంటకు పైగా ప్రధానితో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భారత్‌కు ముడి చమురు సరఫరా చేయడానికి తమ దేశం సిద్ధంగా ఉందన్నారు. అదే సమయంలో ప్రపంచ ఇంధన మార్కెట్‌ను తన ఆధీనంలోకి తీసుకోవడానికి ఇరాన్ చేస్తున్న ప్రయత్నాలను తాము ఎప్పటికీ అంగీకరించబోమన్నారు. ప్రధాని మోదీకి, ట్రంప్‌నకు మధ్య మంచి స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని రూబియో అన్నారు. వారిద్దరూ కేవలం తాత్కాలిక ప్రయోజనాల గురించే కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలపైనా దృష్టిపెడతారని పేర్కొన్నారు. ఈ క్రమంలో దేశంలో మండుతున్న ఎండల గురించి మాట్లాడుతూ.. వేడిగా ఉన్నందున తన ప్రసంగాన్ని క్లుప్తంగా ముగించాలనుకుంటున్నానంటూ చమత్కరించారు. అమెరికా విదేశాంగ మంత్రి రూబియోతో భేటీపై ప్రధాని మోదీ స్పందించారు. భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం పురోగతితోపాటు ప్రాంతీయ, అంతర్జాతీయ శాంతి భద్రతలు తదితర అంశాలపై చర్చలు జరిపామన్నారు. భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య బంధం మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ శ్రేయస్సు కోసం అమెరికాతో కలిసి పని చేస్తామన్నారు. ఇరాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతలను పరిష్కరించుకోవడానికి శాంతియుత చర్చలు జరపాలని ఈ సందర్భంగా ప్రధాని సూచించారు.

# కర్నాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

వివరాలు సేకరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... లాడ్లాపూర్ దగ్గర లారీని క్రూజర్ వాహనం ఢీకొట్టడంతో ఐదుగురు మృతిచెందారని పోలీసులు తెలిపారు. ఘటనాస్థలంలోనే ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. మృతులను క్యాష్వార్, హుస్సేన్, అలీ, రసూల్, ఫాతిమాగా గుర్తించారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారని పోలీసులు వెల్లడించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సమీప ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో క్రూజర్ వాహనం పూర్తిగా దెబ్బతింది. ఈ ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఒక్కసారిగా కుటుంబంలోని ఐదుగురు మృతిచెందడంతో బంధువులు, స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు. వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఇటీవల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఘటన మరోసారి ఆందోళన కలిగిస్తోంది. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతివేగం ప్రాణాంతకమని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# దేశవ్యాప్తంగా భానుడి భగభగలు

(మొదటి పేజీ తరువాయి)

వడగాలులు వీచే అవకాశముందని తెలిపింది. శుక్రవారం ఉదయం దాదాపు 11 గంటల సమయానికి నమోదైన ఉష్ణోగ్రతల ప్రకారం.. ప్రపంచంలోనే 50 అత్యంత వేడి నగరాలన్నీ భారత్‌లోనే ఉన్నాయి. ఎయిర్‌క్వాలిటీ ఇండెక్స్ ఈ గణాంకాలను వెల్లడించింది. జాబితాలోని సగం నగరాలు ఉత్తరప్రదేశ్‌లోనివే కావడం గమనార్హం. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, బీహార్, తెలంగాణ, హర్యానా, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలూ ఇందులో ఉన్నాయి.

# బీఆర్ఎస్‌కు ఫ్యూచర్ లేదు.. ఫ్యూచర్ సిటీకి తిరుగులేదు

(మొదటి పేజీ తరువాయి)

ఏకంగా కొత్త నగరాన్ని నిర్మిస్తోందని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబం ఫాంహౌస్‌లు కట్టుకుందని.. కానీ తాము రాష్ట్ర భవిష్యత్తు కోసం ఫ్యూచర్ సిటీ కడుతున్నామని ఉద్ఘాటించారు. మూసీప్రక్షాళన, లగచర్ల ఇండస్ట్రీస్‌కు బీఆర్ఎస్ నేతలు అడ్డుపడ్డారని ఆగ్రహించారు. యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నాలను కుట్రలతో అడ్డుకున్నారని ÷ర్ అయ్యారు. వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశం గర్వించే విధంగా తాము ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని స్పష్టం చేశారు. హరీశ్‌రావు రాజకీయ భవిష్యత్తు ఖతం చేయాలని బీఆర్ఎస్ నేతలే చూస్తున్నారని సెటైర్లు గుప్పించారు.

# వ్యాపార ఎదుగుదలకు తోడ్పడాలి

(మొదటి పేజీ తరువాయి)

స్నాతకోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.
భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో సీఏల పాత్ర అత్యంత కీలకమని.. ట్యాక్స్‌లు, జీఎస్టీ, వ్యాపారాల విస్తరణలో వారి అవసరం చాలా ఉందన్నారు. సీఏలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆయన సత్కరించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల త్యాగాలను, కష్టాన్ని ఎప్పటికీ మరువకూడదని.. వారిని ఎల్లప్పుడూ గౌరవించాలని సూచించారు.

# రైతులకు ఆధునిక టెక్నాలజీలను అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈరోజు పర్యటించారు. తొలుత మంత్రి గత ఏడాది స్థాపించిన సెంటర్ ఫర్ డిజిటల్ అగ్రికల్చర్, టెక్నాలజీ ని సందర్శించి ఆధునిక డ్రోన్స్ వినియోగం పై చేస్తున్న పరిశోధన ల గురించి తెలుసుకున్నారు. అదే విధంగా ఇటీవల అభివృద్ధి చేసిన రోబోటిక్స్ మరియు సెన్సర్ బేస్డ్ ప్రయోగశాలని సందర్శించి ఇప్పటికే కొన్ని రోబోలని వ్యవసాయ రంగం లో ఉపయోగించే విధంగా అభివృద్ధి చేసినందుకు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలని మంత్రి అభినందించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వానికి అందించిన ఉపగ్రహ ఆధారిత గణాంకాల గురించి తెలుసుకున్నారు. రాష్ట్రం లోని రైతాంగం యాజమాన్యం పరిధి లో ఉన్న మొత్తం భూమి లో సుమారు 9.3 శాతం భూమి సాగు లో లేదని ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. 99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగం గా వ్యవసాయ విశ్వవిద్యాలయం తలపెట్టిన విత్తన వారోత్సవాలు కార్యక్రమాన్ని మంత్రి లాంఛనం గా ప్రారంభించి పది మంది రైతులకు వివిధ పంటలకి చెందిన నాణ్యమైన మూల విత్తనాలని పంపిణీ చేశారు. విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమం ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం చాలా అభినందనీయం అని మంత్రి అన్నారు.కొన్ని విత్తన కంపెనీల మాయ మాటలకి మోసపోకుండా రైతులు ఈ నాణ్యమైన విత్తనాలు వినియోగించి తక్కువ ఖర్చు తో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. అదే విధంగా రైతులు మార్కెటింగ్ అవకాశాలు ఉన్న పంటలనే సాగు చేయాలని, పంట మార్పిడి విధానాలని అనుసరించాలన్నారు. 60 ఏళ్ల క్రితం ఏర్పాటు అయిన ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ సహా అనేక మంది మహానుభావుల తోడ్పాటు తో దేశం లో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించిందని మంత్రివర్యులు అభిప్రాయపడ్డారు.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి తోడ్పాటు తో విశ్వవిద్యాలయం ఇంకా పురోగతి సాధిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు నిరంతరం రైతుల తో మమేకం అయి వారికి కావలసిన పరిష్కారాలు అందించా లన్నారు. అదే విధంగా ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న అనేక అదునాతన టెక్నాలజీ లని విశ్వవిద్యాలయం రైతాంగానికి అందుబాటులోకి తీసుకొని రావాలని మంత్రి విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలకి సూచించారు. సాగుకు కీలకం అయిన నాణ్యమైన విత్తనాలని రైతాంగానికి అందించాలనే ఉద్దేశం తో గత ఏడాది నుంచి ఈ విత్తన పంపిణి కార్యక్రమం చేపట్టామని వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉప కులపతి అల్దాస్ జానయ్య తెలిపారు. కార్యక్రమం లో పరిశోధన సంచాలకులు డాక్టర్ మరాఠి బలరామ్,డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ నీలిమ, డాక్టర్ వెంకటేశ్వర్లు,డాక్టర్ జెల్లా సత్యనారాయణ, డాక్టర్ వై.చంద్రమోహన్ శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు

**మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు**



**ములుగు జిల్లా ప్రతినిధి మే 23 (పీపుల్స్ న్యూస్ ):** ఈ పాట విన్నప్పుడల్లా నేటి సమాజంలో జరిగే సంఘటనలు చూస్తుంటే అక్షరాల నిజం అనిపిస్తుంది ఆ మహాకవి రాసిన ఆ పదాలే గుర్తుకొస్తుంటాయి నిన్న పరకాల లో చూసిన ఒక సంఘటన ఈ పాటకు అద్దం పట్టినట్టు ఉంది. వివరాలలోకి వెళితే కొత్తగా పెళ్లయిన ఓ జంట హనుమకొండ నుండి పరకాల మీదుగా రేగొండకు వచ్చే క్రమంలో పరకాల అంబేద్కర్ సెంటర్ దగ్గర మూలమలుపు కాడ వెనుకాలలో కూర్చున్న రేగొండ కు చెందిన నవవధువు కింద పడిపోయింది అయితే గమనించిన తన భర్త టు వీలర్ ఆపి ఆమెను చూడగా తలకు బలమైన గాయమై అపస్మారక స్థితిలోకి పోయింది కంగారు పడిన భర్త హాస్పటల్ తీసుకెళ్తామని ఆటో కోసం వెళ్లగా అక్కడ చుట్టూ ఉన్న జనాలు సహాయం చేయకపోగా భర్త తిరిగి వచ్చే లోపు అపస్మారక స్థితిలో ఉన్న భార్య మెడలో నుంచి తాళిని మరియు చేతి ఉంగరాలను దొంగలించినారు తీరా ఆమెను హాస్పిటల్ తీసుకువెళ్లి స్కానింగ్ తీసే క్రమంలో మెడలో తాళి చేతికి ఉన్న ఉంగరం కనబడకపోవడంతో కంగు తిన్నారు ఆపదలో ఉన్న మనిషికి సహాయం చేయడం మరిచి మెడలో బంగారాన్ని దొంగలించడం ఆ కుటుంబం మరింత బాధతో కృంగిపోయింది ఇలాంటి సంఘటనలు చూసినప్పుడు మానవత విలువలు మంట కలశాయి అనిపిస్తుంది

# మద్యం మత్తులో మృగాళ్ళు.. శాంతి భద్రతలకు విఘాతం

**గోవిందరావుపేటలో యువకుల హల్‌చల్.**
**బీరు సీసాలు పగలగొట్టి రచ్చ..పోలీసులపైనే దాడికి యత్నం.**
**ఏడుగురు యువకులు అరెస్ట్, కేసు నమోదు.**
**పసర ఎస్ఐ తాజుద్దీన్.**




**ములుగు జిల్లా ప్రతినిధి మే 23 (పీపుల్స్ న్యూస్)** గోవిందరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం 11 గంటల సమయంలో మద్యం మత్తులో యువకులు రెచ్చిపోయారు. బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి రెండు వర్గాలుగా విడిపోయిన యువకులు ఒక్కసారిగా ఘర్షణకు దిగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ తాజుద్దీన్ తన సిబ్బందితో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. గొడవ సద్దుమణిగేలా చేసి యువకులను శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అయితే మద్యం మత్తులో ఊగుతున్న యువకులు ఎస్ఐ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ మరింత రెచ్చిపోయారు. చేతిలో ఉన్న బీరు సీసాలను పగలగొట్టి, రాళ్లతో దాడికి దిగారు. అడ్డుకోబోయిన పోలీసులపైనే తిరగబడి దాడికి యత్నించారు.ఈ ఘటనలో మొదటి వర్గం: 1. లెంకలపల్లి కుమారస్వామి, 2. గంటా మల్లేష్, 3. గంటా అంజన్ కుమార్, 4. నాలా అశోక్; రెండవ వర్గం: 1. బద్దం పద్మ రెడ్డి, 2. బద్దం పవన్, 3. బద్దం సాయి. ఏడుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తూ రోడ్లపై మద్యం సేవిస్తే కేసు నమోదు చేసి రౌడీ షీటర్ ఒపెన్ చేస్తామని హెచ్చరించారు.

# బక్రీద్ ను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలి

**మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ బి సుమతి.**





**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో మే 23 (పీపుల్స్ న్యూస్):** బక్రీద్ ను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ బి సుమతి అన్నారు. శనివారం నేరడెమెట్ సిపి కార్యాలయంలో బక్రీద్ పండుగ నేపథ్యంలో వివిధ డిపార్ట్మెంట్ (మల్కాజిగిరి మున్సిపాలిటీ, వెటర్నరీ డాక్టర్, రెవెన్యూ, వాటర్ వర్క్స్,ఫైర్ డిపార్ట్మెంట్, మెడికల్, రోడ్ (ట్రాన్స్పోర్ట్)లతో కలిసి ముస్లిం, గోరక్షక్ సభ్యులతో విడివిడిగా సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బక్రీద్ వంటి ముఖ్యమైన పండుగలను పరస్పర సహకారంతో జరుపుకోవడం వల్ల సమాజంలో ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. పండుగ రోజుల్లో ఎలాంటి అపోహలు, వదంతులు వ్యాప్తి చెందకుండా అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని కోరారు. అనుమానాస్పద వాహనాలు, అక్రమరవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై మీ దృష్టిలో వస్తే పోలీసువారికి సమాచారం ఇచ్చి వారికి సహకరించవలసిందిగా కోరారు. చట్టాన్ని చేతిలో తీసుకోవద్దని కోరారు. గోవులను తరలించే వాహనాలను అడ్డుకోవడం, వ్యక్తులపై దాడులు చేయడం, బలవంతంగా తనిఖీలు చేయడం వంటి చర్యలు పాల్పడరాదని గో రక్షక్ సభ్యులను సూచించారు. ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు పోలీసులకు సహకరించి, వదంతులను నమ్మకుండా భాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం అనుమతించిన ప్రదేశంలోనే జంతువద నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాలలో జంతు అవశేషాలు ఉంచకుండా పరిశుభ్రత పాటిస్తూ మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో , ఎల్బీనగర్ డిసిపి అనురాధ, మల్కాజ్గిరి డిసిపి సిహెచ్ శ్రీధర్, ఉప్పల్ డిసిపి సురేష్, ఎస్బి డిసిపి జి నరసింహారెడ్డి, ఉమెన్ సేఫ్టీ డిసిపి ఉషారాణి, అడ్మిన్ డిసిపి ఇందిరా, ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులు, హెడ్ క్వార్టర్ డిసిపి శ్యాంసుందర్, అడిషనల్ డీసీపీలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి: డీసీపీ రితీరాజ్




**బాలానగర్ మే 24 ( పీపుల్స్ న్యూస్):**సమాజ రక్షణలో నిరంతరం శ్రమించే పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై సైబరాబాద్ పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. విధి నిర్వహణలో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న సిబ్బంది కోసం బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో శనివారం భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కూకట్పల్లి డీసీపీ రితీరాజ్ (ఖ్రూా) ఆధ్వర్యంలో జరిగిన ఈ హెల్త్ క్యాంప్‌నకు విశేష స్పందన లభించింది. శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తూ, మానసిక, శారీరక ఒత్తిడికి లోనవుతున్న పోలీసుల సంక్షేమం కోసం సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు కూకట్పల్లి డీసీపీ రీతిరాజ్ తెలిపారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో జరిగిన ఈ శిబిరంలో కూకట్పల్లి డివిజన్ పరిధిలోని బాలానగర్, కూకట్పల్లి, అల్లాపూర్ ప్రాంతాలకు చెందిన లా అండ్ ఆర్డర్, అలాగే ట్రాఫిక్ విభాగానికి చెందిన సుమారు 157 మంది పోలీస్ సిబ్బంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రముఖ 'సింధు హాస్పిటల్' సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు సిబ్బందికి కీలకమైన పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా పోలీసులలో ఒత్తిడి, జీవనశైలి లోపాలను గుర్తించేందుకు వీలుగా... విటమిన్-డి, విటమిన్-బి12, హెచ్‌బిఏ 1సీ (HbA1c), హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు. పరీక్షల అనంతరం వైద్యులు సిబ్బందికి ఆరోగ్య సూత్రాలను, తగిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి, బాలానగర్, అల్లాపూర్ పరిధిలోని సీఐలు, డీఐలు, ఎస్ఐలు మరియు ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ?అనంతరం డీసీపీ రితీరాజ్, ఐపీఎస్, మాట్లాడుతూ.. ?"పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో నిరంతరం మానసిక, శారీరక ఒత్తిడిని ఎదుర్కొంటుంటారు. అందుకే వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక హాస్పిటల్స్, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో తరచూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి. సరైన సమయానికి భోజనం చేయడం, యోగా, ధ్యానం వంటివి దినచర్యలో భాగం చేసుకోవాలి. సిబ్బందికి మెరుగైన వైద్య సేవలు అందించిన సింధు హాస్పిటల్ బృందానికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు."

# కెటిఆర్, ఎమ్మెల్యే మాయమాటలకు మోసపోకండి..ఆత్మ విమర్శ చేసుకోండి

**-- బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు కాంగ్రెస్ నేత యుగంధర్ రెడ్డి పిలుపు.**



**బాలానగర్ మే 24 ( పీపుల్స్ న్యూస్):**బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను మరోసారి మాయమాటలు చెప్పి మోసం చెయ్యడానికి కేటీఆర్, కూకట్పల్లి ఎమ్మెల్యే రంగం సిద్ధం చేస్తున్నారని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు. 25 వ తేదీన కూకట్పల్లి ఎన్.కె.ఎన్.ఆర్. గార్డెన్ లో విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం అందుకు నిదర్శనమని అన్నారు. గతంలో అనేక సందర్భాల్లో ముఖ్యంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఎన్నిక ముందు అనేక బహిరంగ సభల్లో తెలంగాణ ఉద్యమంలో పోరాడిన ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు ఇస్తామని కెటిఆర్ చెప్పిన మాటలు వాస్తవం కాదా అని గుర్తుచేశారు. కెటిఆర్ మాటలకు ఆహా..ఓహో..అంటూ వత్తాసు పలికిన ఎమ్మెల్యే కూడా అవే మాయమాటలు చెప్పి తెలంగాణ ఉద్యమంలో విరచిత పోరాటం చేసిన తెలంగాణ రాష్ట్ర సమితి కార్యకర్తలకు తీరని అన్యాయం చేశారని పేర్కొన్నారు. పప్పులో కరివేపాకును వేసినట్లు ఎన్నికలు సమీపిస్తున్నాయంటే కార్యకర్తలను వాడుకుని వదిలెయ్యడమే కెటిఆర్, ఎమ్మెల్యే నైజం అని తీవ్రంగా విమర్శించారు. కార్యకర్తలను రెచ్చగొట్టడం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దిట్ట అని పేర్కొన్నారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన మాధవరం కృష్ణారావు ఆయన, ఆయన కుమారుడు దినదినం అభివృధి చెందుతూ కోట్లకు పడగలెతారని, ఎమ్మెల్యేను నమ్ముకున్న కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు గానీ, అభివృధి చెందిన దాఖలాలు గానీ ఎక్కడా లేవని తీవ్రంగా విమర్శించారు. త్వరలో జరగబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మరోసారి కార్యకర్తలను మోసం చేసి మాయమాటలు చెప్పేందుకు సోమవారం వస్తున్నారని అన్నారు. ముఖ్యంగా కూకట్పల్లి నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కెటిఆర్, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చెప్పే మాయమాటలకు మోసపోవద్దని, ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# కాల్చితే కాలుష్యం..కలియదున్నితేనే భూసారం

**-పర్యావరణాన్ని కాపాడుకుందాం..భూమాతను రక్షించుకుందాం**
**-చిట్యాల సీఐ దగ్గు మల్లేష్**
**-వరి కొయ్యలను తగలబెడితే అపార నష్టమని రైతులకు హెచ్చరిక**




**చిట్యాల ప్రతినిధి మే 23(పీపుల్స్ న్యూస్ )** వరి కోతలు ముగిసిన తర్వాత పొలాల్లో మిగిలిపోయే వరి కొయ్యలను, గడ్డిని దహనం చేయడం వల్ల భూమికి, పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని చిట్యాల సీఐ దగ్గు మల్లేష్ తీవ్రమైన ఆందోళనను వ్యక్తం చేశారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో గల తన చాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవగాహన లేమితో రైతులు చేస్తున్న ఈ చిన్న పొరపాటు భవిష్యత్ లో పెద్ద నష్టాలకు దారితీస్తుందని, పంట వ్యర్థాలను కాల్చడం వల్ల మట్టిలోని తేమ మొత్తం ఆవిరైపోతుందని, అంతేకాకుండా భూమికి అవసరమైన సేంద్రీయ కర్బనమ్, నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి ముఖ్యమైన పోషకాలు మంటల్లో కాలిపోయి వృధాగా ఆవిరైపోతాయన్నారు. అదేవిధంగా మంటల వేడికి భూమి పై పొరల్లో ఉండి పంటకు మేలు చేసే ఎన్నో సూక్ష్మజీవులు, వానపాములు మరణిస్తాయన్నారు. అలాగే పొలాల్లో తిరిగే పాములు, ముంగిసలు, ఉడుములు వంటి పర్యావరణానికి మేలు చేసే జీవరాశులు సైతం కాలి బుడిదవుతాయన్నారు. దీంతో నేల గట్టిపడి తదుపరి పంట వేయడానికి భూమిని దున్నడం కష్టమవుతుందన్నారు. వరి మాగిళ్లను కాల్చడం వల్ల విపరీతమైన పొగ బూడిద గాలిలో కలిసిపోయి వాయు కాలుష్యం పెరుగుతుందన్నారు. ఈ కాలుష్యం వల్ల చిన్న పిల్లలు, వృద్ధులకు ఊపిరితిత్తుల సమస్యలు, అస్తమా వంటి తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయని, అంతేకాకుండా పక్క పొలాల్లోని పంటలకు మంటలు వ్యాపించి పెను ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. రైతులు వరి కొయ్యలను కాల్చకుండా వ్యవసాయ యంత్రాలతో వాటిని చిన్న ముక్కలుగా చేసి, పొలంలో నీరు పెట్టి ట్రాక్టర్ రోటావేటర్ లేదా కేజ్ విల్ చక్రాలతో కలియ దున్నాలని, దీనికి ఎకరాకు 50 కేజీల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా వేస్ట్ డీకంపోజర్ ను వాడితే రెండు మూడు వారాల్లో వరి కొయ్యలు కుళ్లిపోయి ఎకరానికి దాదాపు టన్ను వరకు అత్యంత విలువైన సేంద్రీయ ఎరువు తయారవుతుందన్నారు. దీనివల్ల తదుపరి పంట దిగుబడి 5 నుండి 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. వరి కొయ్యలను పొలాల్లో తగలబెట్టడం చట్టరీత్యా నేరమని, అలా నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రభుత్వపరంగా చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. కాబట్టి రైతులు వరి మాగిళ్లను కాల్చడం మానేసి, భూమిలో కలియదున్ని భూసారాన్ని పెంచుకోవాలన్నారు. రైతులందరూ పంట వ్యర్థాలను కాల్చి వేయకుండా..పర్యావరణాన్ని కాపాడుకునేందుకు.. భూమాతను రక్షించుకునేందుకు కంకర బద్ధులు కావాలని ఈ సందర్భంగా సీఐ మల్లేష్ రైతులకు పిలుపునిచ్చారు.

# కూకట్‌పల్లి ఎంకెఎన్ ఆర్ గార్డెన్‌లో ఈనెల 25న భారీ కార్యకర్తల సమావేశం

**-- కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలి: మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**



**బాలానగర్ మే 24 ( పీపుల్స్ న్యూస్)**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఈనెల 25న కూకట్‌పల్లిలోని ఎంకె ఎన్ఆర్ గార్డెన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా పాల్గొననున్న భారీ కార్యకర్తల సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశంలో సర్ 2026 అంశంతో పాటు పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా శనివారం మంగళవారం మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అధ్యక్షతన డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా హాజరవుతున్న ఈ సమావేశం చాలా ప్రతిష్టాత్మకమైనదని, బాలానగర్ డివిజన్ నుండి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈమేరకు కార్యకర్తలే పార్టీకి బలమని,పార్టీ ఆదేశాలను క్షేత్రస్థాయిలో అమలు చేసేది కార్యకర్తలేనని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అందరం సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈనెల 25న జరిగే సమావేశానికి ప్రతి ఒక్క కార్యకర్త హాజరై కేటీఆర్ సందేశాన్ని ఆలకించాలని కోరారు. ఈ డివిజన్ స్థాయి సమావేశంలో డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆదివారం,
మే 24, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ గా డాక్టర్ గడ్డం శ్రీనివాస్



**హైదరాబాద్,మే 23 (పీపుల్స్ న్యూస్) :** తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ గా డాక్టర్ గడ్డం శ్రీనివాస్ నియమితులయ్యారు. తెలంగాణ ఉద్యమ విద్యార్థి జేఏసీ చైర్మన్, ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ ముద్దు బిడ్డ తెలంగాణాలో జరిగిన, జరుగుతున్న వివిధ సామాజిక ధళిత,బహుజన ఉద్యమాలకు నాయకత్వం వహించిన డాక్టర్ గడ్డం శ్రీనివాస్ ప్రస్తుతం టీపీసీసీ కన్వీనర్ గా ఎస్సీ విభాగం బాధ్యతలూ నిర్వహిస్తున్నాడు తనూ ప్రజా సమస్యలపై నిరంతరం నీతి, నిజాయితి , పట్టుదలతో పార్టీ పట్లా అంకితా బావంతో చెస్తున్నా కార్యక్రమాలకూ గుర్తింపుగా తానను రాష్ట్ర స్థాయిలో పార్టీని ఇంకా భలోపేతం చేయాలని వైస్ చైర్మన్ గా ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే , ఏఐసిసి ఎస్ సి డిపార్ట్మెంట్ జాతీయ ఛైర్మన్, ఢిల్లీ ప్రభుత్వ మాజీ మంత్రి రాజేంద్రపాల్ గౌతమ్ , టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ , గాంధీ భవనంలో ప్రెస్ మీట్ పెట్టి నియమించారు. ఈ సందర్భంగా డాక్టర్ గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ భాద్యతలు అప్పచెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కి, చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కి ఢిల్లీ ఎఐసీసీ పెద్దలందరికి పెరు పెరునా హృదయపూర్వక ధన్యవాదలు తెలిపారు.



DR. KAVVAMPALLY SATYANARAYANA
MBBS.MS (Gen. Surg)
M.L.A-MANAKONDUR
TPCC SC CELL CHAIRPERSON

1st Floor, Gandhi Bhavan,
Nampally, Hyderabad,
Telangana - 500001
Kavvampally@gmail.com
Cell: +91 90000 18055

Date: 22.05.2026

ORDER

The Telangana Pradesh Congress Committee (TPCC) SC Department Chairman, **Dr. Kavvampally Sathyanarayana, MLA, Mankondur,** has appointed **State Vice- Chairmans** across Telangana with immediate effect to strengthen organizational activities and coordinate SC Department programs at the grassroots level.

| Sl. No. | Name | S/o / W/o / D/o | Mobile |
|---|---|---|---|
| 1 | Dr. Gaddam Srinivasulu | Balaswamy | 7396870794 |
| 2 | Dr.Chepuri Chiranjeevi | Ilaiah | 9948162161 |
| 3 | Dr. Kolapuri Chandrashekar | Rajaiah | 9704226117 |
| 4 | Gaddam Raja Sekhar | Ram Chander Rao | 9550479388 |
| 5 | Munigalla Vijaykumar | Yadaiah | 9391103528 |
| 6 | Battula Parsharamulu | Lingaiah | 9652434088 |
| 7 | Naren Raja Anerali | Saibaba | 9030999921 |
| 8 | Kurme Mahendar | Gangaram | 9440063483 |

Res : H.No. 17-1-383/M/29, Opp. Rose Garden, Sagar Road, Champapet, Hyderabad-500 059.

DR. KAVVAMPALLY SATYANARAYANA
MBBS.MS (Gen. Surg)
M.L.A-MANAKONDUR
TPCC SC CELL CHAIRPERSON

1st Floor, Gandhi Bhavan,
Nampally, Hyderabad,
Telangana - 500001
Kavvampally@gmail.com

# వరుసగా దొంగతనాలకు పాల్పడుతున్న నింధితుడు రిమాండ్

## స్వాధీనం చేసుకున్న సుమారు 45 తులాల బంగారు ఆభరణాలు భాధితులకు అప్పగింత





**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 23 (పీపుల్స్ న్యూస్) :** వరుసగా దొంగతనాలకు పాల్పడుతున్న నింధితుడిని అమీన్‌పూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. రామచంద్రపురం ఏసీపీ సీహెచ్.వై. శ్రీనివాస్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ..... నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండలం, రామ్ నాయక్ తండాకు చెందిన మండల్లా శివ అలియాస్ ఎర్ర శివ(32 ), సుమారు 18 సంవత్సరాల క్రితం జీవనోపాధి కోసం నగరంలోని మీర్‌పేట్, జిల్లగూడ, భూపేష్ గుప్తా కాలనీ లో గల పోచమ్మ గుడి సమీపంలో నివాసం ఉంటున్నాడు. హైదరాబాద్‌కు వచ్చిన నిందితుడు తాపీ మేస్త్రి వద్ద పనులు చేసేవాడు. భార్య మల్లేశ్వరి, ముగ్గురు పిల్లలతో కలిసి అద్దె ఇంటిలో నివసిస్తున్నాడు. జల్సాలకు అలవాటు పడి, కూలీ పనితో వచ్చిన ఆదాయం సరిపోకపోవడంతో దొంగతనాలకు అలవాటు పడ్డాడు. మల్కాజిగిరి, సైబరాబాద్ , నాగర్‌కర్నూల్ జిల్లాల పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో దొంగతనాలకు పాల్పడి పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చినాడు. గతంలో హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన దొంగతనం కేసులో చర్లపల్లి జైలులో రెండు నెలలు శిక్ష అనుభవించి, అనంతరం బెయిల్‌పై విడుదలయ్యాడు.నిందితుడిపై మొత్తం 24 కేసులు నమోదయ్యాయి. వాటిలో మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో 12 కేసులు, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 3 కేసులు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 9 కేసులు ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నెల రెండో వారంలో అమీన్‌పూర్, బందం కొమ్ము ప్రాంతాల్లో అర్ధరాత్రి సమయంలో తాళం వేసి ఉన్న ఇళ్లలోకి రాడ్ సహాయంతో చొరబడి, బీరువాల తాళాలు పగులగొట్టి డైమండ్ , బంగారు ఆభరణాలను దొంగతనం చేశాడు. అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం మూడు దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. ఈ కేసుల్లో నిందితుడిని ఈ నెల 16న అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో భాగంగా స్వాధీనం చేసుకున్న సుమారు 45 తులాల బంగారు ఆభరణాలను కోర్టు అనుమతితో శనివారం మీడియా సమక్షంలో రామచంద్రపురం ఏసీపీ సీహెచ్.వై. శ్రీనివాస్ కుమార్ బాధితులు వెంకటరమణ , భవానీ దంపతులకు అప్పగించారు.ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ ఇన్‌స్పెక్టర్ పి. నరేష్, క్రైమ్ ఇన్‌స్పెక్టర్ జి. సత్యనారాయణ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమరవీరుల స్మారక చిహ్నాన్ని ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం

## - కుల రాజ్యాధికార పార్టీ కూటమి పొలిట్ బ్యూరో సభ్యుడు వడ్డే ఎల్లయ్య





**జిన్నారం,మే 23 (పీపుల్స్ న్యూస్) :** తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్మారక చిహ్నాన్ని ప్రభుత్వం పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరమని కుల రాజ్యాధికార పార్టీ కూటమి పొలిట్ బ్యూరో సభ్యుడు వడ్డే ఎల్లయ్య అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద ఉన్న 1969 తెలంగాణ అమరవీరుల స్తూపం ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురై దయనీయ స్థితిలో ఉందని ఆయన వ్యక్తం చేశారు. ఇటీవల పొలిట్ బ్యూరో సభ్యులు బి.ఎన్. జాంబావ, బెల్లి చంద్రశేఖర్ యాదవ్, ముక్క ప్రభాకర్ మాదిగ, బద్దుల అఖిల్ చంద్ర కలిసి సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద ఉన్న అమరవీరుల స్తూపాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారని తెలిపారు. స్తూపం చుట్టూ సరైన నిర్వహణ లేకపోవడం, మరమ్మత్తులు అవసరమైన పరిస్థితి ఉండటం పట్ల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారని చెప్పారు.జూన్ 2వ తేదీలోపు ప్రభుత్వం స్పందించి స్తూపానికి తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని, ప్రాంగణంలో శాశ్వత భద్రతా సిబ్బందిని నియమించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను గౌరవించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వం ఆలస్యం చేసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడతామని వడ్డే ఎల్లయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపకుడు బొమ్మల మైసయ్య, ప్రచార కార్యదర్శి ఆకుల పెంటయ్య, మాల మహా రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకుడు కొంగర నరహరి, ప్రధాన కార్యదర్శి నీరుడి శ్రీనివాస్, వడ్డేర రాజ్యాధికార పార్టీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, కృత్రిమ మేధ ను విస్తృతంగా ఉపయోగించాలి

## డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఆఫ్ పోలీస్ సి.వి. ఆనంద్





**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, మే 23 (పీపుల్స్ న్యూస్) :** రాష్ట్రంలో నేర పరిశోధన, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీసింగ్ సామర్థ్యాన్ని మరింత పెంపొందించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ )ను విస్తృతంగా ఉపయోగించాలని డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఆఫ్ పోలీస్ సి.వి. ఆనంద్ పోలీసు అధికారులను ఆదేశించారు. డిజిపి కార్యాలయంలో ప్రత్యేక 'టెక్ టీమ్' (సాంకేతిక బృందం) ఏర్పాటు చేసిన సందర్భంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. డిజి, (టెక్నికల్ సర్వీసెస్) వి.వి. శ్రీనివాసరావుతో పాటు ఇతర అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో డిజిపి సి.వి. ఆనంద్ మాట్లాడుతూ తెలంగాణ పోలీసు అధికారిక వెబ్‌సైట్, హాక్ఐ , సీసీటీఎన్ఎస్ హెచ్ఆర్ఎంఎస్ వంటి అన్ని ప్రధాన సాంకేతిక ప్లాట్‌ఫారమ్‌లను డిజిపి కార్యాలయం పరిధిలోకి తీసుకువచ్చి, ఒకే ఉమ్మడి వ్యవస్థ కింద పనిచేయవలసిన అవసరం ఉందన్నారు. అధికారుల బదిలీలు లేదా మార్పులతో సంబంధం లేకుండా ఈ సాంకేతిక కార్యక్రమాలు నిరంతరాయంగా సాగేందుకు వీలుగానే డిజిపి కార్యాలయంలో శాశ్వత ప్రాతిపదికన ఈ 'టెక్ టీమ్'ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. సాంకేతికతపై ఆసక్తి ఉండి, స్వచ్ఛందంగా సేవలందించేందుకు ముందుకు వచ్చే యువ పోలీసు సిబ్బందిని ఈ బృందంలో చేర్చుకుంటామని, దీనివల్ల వారు సరికొత్త ఏఐ వ్యవస్థలను నేర్చుకోవడంతో పాటు వాటి అభివృద్ధిలో చురుగ్గా భాగస్వాములు కాగలరని పేర్కొన్నారు. అదనపు డేటా లేయర్లను వేగంగా అనుసంధానించేందుకు వీలుగా ఒక కేంద్రీకృత హై-స్పీడ్ ప్లాట్‌ఫారమ్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. అలాగే పోలీస్ శాఖ చేపట్టే అన్ని కృత్రిమ మేధ సంబంధిత ప్రాజెక్టులను పర్యవేక్షించేందుకు డిజిపి కార్యాలయంలో "మార్వెల్" తరహాలో ఒక ప్రత్యేక 'ఏ ఐ టాస్క్ ఫోర్స్'ను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతమున్న సీసీటీఎన్ఎస్, హెచ్ఆర్ఎంఎస్ వంటి వివిధ వ్యవస్థలను అనుసంధానిస్తూ 'టీఎస్-కాప్స్' పేరిట ఒకే ఉమ్మడి మొబైల్ ప్లాట్‌ఫారమ్‌ను రూపొందించాలని, దీని ద్వారా సిబ్బంది ఒకే మొబైల్ ఇంటర్‌ఫేస్ ద్వారా వివిధ అప్లికేషన్లను యాక్సెస్ చేసే వీలుంటుందని డిజిపి తెలిపారు. ఏఐ ఆధారిత ప్లాట్‌ఫారమ్‌లైన సీసీటీఎన్ఎస్ 2.0 సమర్థవంతమైన అమలుకు, డేటా ఆధారిత డ్యాష్‌బోర్డుల రూపకల్పనకు ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వీటితో పాటు ఫైళ్ల కదలికలను నిరంతరాయంగా పర్యవేక్షించేందుకు వీలుగా డిజిపి ఎస్టాబ్లిష్‌మెంట్ పరిధిలోని అన్ని కార్యాలయాలను 'ఈ-ఆఫీస్' సిస్టమ్‌తో అనుసంధానించాలన్నారు. సాంకేతిక కార్యక్రమాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ఆచరణాత్మక ఫలితాలను ఇచ్చేలా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.ఈ సరికొత్త ఏఐ ఆధారిత ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు వీలుగా ఐదుగురు ఐపీఎస్ అధికారులతో కూడిన ఒక ప్రత్యేక 'కోర్ టీమ్'ను డిజిపి ఏర్పాటు చేశారు. రాబోయే ఆరు నెలల్లోగా కీలక ప్లాట్‌ఫారమ్‌లను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా ఉండాలని సూచించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ జాయింట్ సిపి ఎన్. శ్వేతకు సీసీటీఎన్ఎస్ 2.0 అభివృద్ధి, హెచ్ఆర్ఎంఎస్ పర్యవేక్షణ , సీఐడీ విభాగంతో సమన్వయ బాధ్యతలను అప్పగించారు. డిఐజి ఆర్. భాస్కరన్‌కు సీసీటీఎన్ఎస్ ప్రాజెక్టులో ఏఐ సాంకేతికతను అనుసంధానించే బాధ్యతను, డిసిపి (ఎస్ఎమ్ ఛ ఐటీ) శ్రీ చెన్నూరి రూపేష్‌కు సోషల్ మీడియా, వీడియో అనలిటిక్స్, ఏఐ ఆధారిత డ్రోన్ టెక్నాలజీస్ పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు. అలాగే ఎస్పీ కె. అపూర్వ రావుకు డేటా ఇంటెలిజెన్స్, శిక్షణా కార్యక్రమాలు, సిస్టమ్ డిజైనింగ్ బాధ్యతలను అప్పగించగా, ఐపిఎస్ అధికారి అవినాష్ మొహంతి ట్రాఫిక్ , రోడ్ సేఫ్టీ (రహదారి భద్రత) మోడ్యూళ్లను పర్యవేక్షిస్తారని డిజిపి సివి ఆనంద్ వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో హైదరాబాద్ జాయింట్ సిపి ఎన్. శ్వేత, సీఐ సెల్ డి ఐ జి భాస్కరన్, ఎస్పీ అపూర్వ రావు, డీసీపీ సి.హెచ్ .రూపేష్‌లతో పాటు సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

# భాష ఏదైనా.. ఫిర్యాదు ఇక సులభం

## హైదరాబాద్ పోలీసుల అమ్ములపొదిలోకి 'ఏఐ కాప్‌రైటర్' యాప్ ను ఆవిష్కరించిన హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్





**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 23 (పీపుల్స్ న్యూస్):** పోలీసింగ్ వ్యవస్థలో అత్యాధునిక సాంకేతికతను జోడిస్తూ, దేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ ఏఐ ఆధారిత మల్టీలింగ్వల్ కంప్లైంట్ రికార్డర్‌ను అందుబాటులోకి తీసుకురావడం గర్వకారణమని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ అన్నారు. పోలీసింగ్ వ్యవస్థలో అత్యాధునిక సాంకేతికతను జోడిస్తూ హైదరాబాద్ సిటీ పోలీస్ మరో చారిత్రాత్మక ముందడుగు వేసింది. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భాషా పరమైన ఇబ్బందులు కలగకుండా, వారి ఫిర్యాదులను త్వరితగతిన, కచ్చితత్వంతో నమోదు చేసేందుకు దేశంలోనే తొలిసారిగా ఏఐ కాప్‌రైటర్ అనే కృత్రిమ మేధ ఆధారిత మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది హైదరాబాద్ బంజారాహిల్స్ లోని టీజీఐసీసీసీలో శనివారం ఏఐ కాప్‌రైటర్ యాప్ ను హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ ఆవిష్కరించారు. దాని పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని 80కి పైగా పోలీస్ స్టేషన్లలో అందుబాటులోకి రానున్న ఈ యాప్ ద్వారా, బాధితులు తమ మాతృభాషలో చెప్పే ఫిర్యాదులను పోలీసులు తక్షణమే రికార్డు చేసి, అనువదించు కోవచ్చునని అన్నారు. హైదరాబాద్ వంటి మెట్రో నగరంలో తెలుగు, ఇంగ్లీష్ రాని ఇతర రాష్ట్రాల వలస కార్మికులు, పర్యాటకులు ఫిర్యాదు చేసే సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. భాష అర్థం కాక ఎఫ్.ఐ.ఆర్ నమోదులో జాప్యం జరగడం, సమాచారం తప్పుగా నమోదవ్వడం వంటి సమస్యలకు ఈ యాప్ స్వస్తి పలకనుందన్నారు. 10కి పైగా ప్రధాన భారతీయ భాషలను గుర్తించే సామర్థ్యం ఈ యాప్ సొంతం. ఈ వినూత్న యాప్ ను బ్లూక్లౌడ్ సాఫ్టెక్ సొల్యూషన్స్ సంస్థతో పాటు ఇంటర్న్ పాగ్రో చందు సహకారంతో హైదరాబాద్ సిటీ పోలీస్ రూపొందించిందన్నారు. హిందీ, తమిళం, బెంగాలీ, మరాఠీ వంటి 10 భాషల్లో మాట్లాడితే, అది వెంటనే రాతపూర్వక రూపంలోకి మారి, పోలీసులకు అర్థమయ్యే భాషలోకి అనువదించబడుతుందన్నారు. గంటల తరబడి పట్టే ఫిర్యాదు ప్రక్రియను కేవలం సెకన్లలోనే పూర్తి చేయవచ్చు. అనువాదకుల కోసం వేచి చూడాల్సిన అవసరం ఉండదన్నారు. ఫిర్యాదు రికార్డ్ చేసిన అధికారి వివరాలు, సమయం వంటివి ఆటోమేటిక్‌గా పీడీఎఫ్ రూపంలో నిక్షిప్తమవుతాయి. దీనివల్ల రికార్డులను తారుమారు చేసే అవకాశం ఉండదన్నారు. బాధితుడు, నిందితుడు లేదా సాక్షులు మాట్లాడే మాటలను వేర్వేరుగా గుర్తించి రికార్డ్ చేస్తుందన్నారు. హైదరాబాద్ ఒక గ్లోబల్ సిటీ కావడంతో ఇక్కడ తెలుగు, ఇంగ్లీష్ రాని వలసవచ్చిన ఇతర రాష్ట్రాల వారు, విదేశీయులు ఎందరో ఉంటారు. భాష తెలియకపోవడం వల్ల ఫిర్యాదు చేయడంలో జాప్యం జరగడం లేదా సమాచారం తప్పుగా నమోదు కావడం వంటి సమస్యలకు ఈ యాప్ చెక్ పెట్టనుంది. బాధితుడు తన మాతృభాషలో మాట్లాడితే, ఈ యాప్ దానిని వెంటనే గుర్తించి, అనువదించి, అధికారిక రికార్డుగా మారుస్తుంది. మాట్లాడిన ప్రతి 5 సెకన్లకు సమాచారం అప్‌డేట్ అవుతుంది. ఈ సాంకేతికత వల్ల ముఖ్యంగా వలస కార్మికులు, మహిళలు, వృద్ధులకు పోలీసు సేవలపై భరోసా పెరుగుతుంది. బాధితులు చెప్పే ప్రతి మాటను యథాతథంగా నమోదు చేయడం వల్ల దర్యాప్తులో నాణ్యత పెరిగి,తద్వారా నిందితులకు శిక్ష పడే అవకాశాలు మెరుగు పడతాయి. దీనివల్ల పోలీసు అధికారులకు టైపింగ్ భారం తగ్గడమే కాకుండా, రికార్డుల నిర్వహణ పద్ధతి ఏకరీతిగా ఉంటుంది." అని ఆయన అన్నారు. ఆధునిక పోలీసింగ్ పద్ధతుల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో భాగంగా హైదరాబాద్ సిటీ పోలీస్ ఏఐని విస్తృతంగా వినియోగిస్తోంది. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ పనితీరులో మరింత సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో టెక్నాలజీ ఆధారిత పాలనకు ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఇందులో భాగంగానే.. సైబర్ క్రైమ్ ఫిర్యాదులను పక్కాగా రూపొందించడానికి ఇప్పటికే 'సి-మిత్ర' లో ఏఐ సాంకేతికతను పోలీస్ శాఖ విజయవంతంగా అమలు చేస్తోంది. అలాగే సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బందికి విధులను కేటాయించే ప్రక్రియలో ఏఐను వాడుతోంది. గతంలో ఉన్న మ్యాన్యువల్ పద్ధతుల స్థానంలో ప్రవేశపెట్టిన ఈ ఆటోమేటెడ్ విధానం వల్ల, ఎటువంటి పక్షపాతం లేకుండా సిబ్బందికి పోస్టింగ్‌లు కేటాయించబడుతున్నాయి. ఇది వ్యవస్థలో పూర్తి పారదర్శకతను పెంచుతోందన్నారు. సోషల్ మీడియాలో సమాజ శాంతికి భంగం కలిగించే అంశాలను గుర్తించేందుకు 'సాక్-ఐ' అనే ఏఐ ఆధారిత యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. ఇది ఆన్‌లైన్ కంటెంట్‌ను నిరంతరం పర్యవేక్షించడమే కాకుండా, మహిళల, చిన్నారుల భద్రతకు విఘాతం కలిగించే పోస్టులను కనిపెట్టడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. తాజాగా ఫిర్యాదుల నమోదు ప్రక్రియను కూడా ఏఐతో అనుసంధానించింది. అందుకు ఏఐ కాప్‌రైటర్ యాప్ ను రూపొందించింది. దీనివల్ల ప్రజలు ఇచ్చే ఫిర్యాదులు మరింత వేగంగా, క్రమబద్ధంగా నమోదవుతాయన్నారు. న్యాయం పొందడానికి భాష ఎప్పటికీ అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఈ ఏఐ కాప్‌రైటర్ ఆధునిక పోలీసింగ్‌లో సరికొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతికతను అందిపుచ్చుకుని 'స్మార్ట్ పోలీసింగ్' ద్వారా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించడమే హైదరాబాద్ సిటీ పోలీస్ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ యాప్ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు సీపీ(క్రైమ్స్ అండ్ సిట్) ఎం.శ్రీనివాసులు, అదనపు సీపీ(లా అండ్ ఆర్డర్) తఫ్సీర్ ఇక్బాల్, డీసీపీ (ఎస్ఎమ్ఐటీ) సీహెచ్ రూపేష్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ రమేశ్, బ్లూక్లౌడ్ సాఫ్టెక్ సొల్యూషన్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురంలో వడదెబ్బతో గొర్ల కాపరి మృతి

### విషాదంలో కుటుంబ సభ్యులు





**గణపురం ప్రతినిధి మే 23 (పీపుల్స్ న్యూస్)** వడదెబ్బతో గొర్ల కాపరి మృతి చెందిన సంఘటన గణపురం మండలంలోని కొండాపూర్ లో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కొండాపూర్ గ్రామానికి చెందిన ల్యాగల వెంకన్న (50) ప్రతి రోజు గొర్రెలను కాస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. శనివారం గ్రామ శివారులోని గొర్రెలను మేపడానికి వెళ్ళాడు. ఎండ తీవ్రతకు తట్టుకోలేక అక్కడే సొమ్మసిల్లి పడిపోగా, పక్కనున్నవారు గమనించి వెంట నే అంబులెన్స్ కు ఫోన్ చేశారు. అంబులెన్స్ సరైన టైంలో రాకపోవడంతో, ప్రైవేటు వాహనంలో చికిత్స నిమిత్తం ములుగు ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. దీంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు మామిడి నరసింహ రాములు (పులి) డిమాండ్ చేశారు.

## తిరుమల శ్రీవారి దర్శనానికి పోటెత్తుతున్న భక్తులు నిండిన క్యూ కాంప్లెక్స్‌లు



**తిరుమల:** శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తుతున్నారు. తిరుగిరులు వారం రోజులుగా కిటకిటలాడుతున్నాయి. దేవ దేవుని దర్శనం కోసం వేలాది మంది భక్తులు తరలిరావడంతో క్యూ కాంప్లెక్సులు నిండిపోయాయి. వేసవి సెలవుల దృష్ట్యా ప్రత్యేక చర్యలు చేపట్టిన టీటీడీ వివిధ శాఖల సమన్వయంతో గతంలో ఎన్నడూ లేని రీతిలో భక్తులకు దర్శనాలు చేయిస్తోంది. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందిస్తోంది.వేసవి సెవులు తిరుమల రద్దీ: తిరుగిరులు భక్తజనంతో కిటకిటలాడుతున్నాయి. కొండంత జనం శ్రీవారి దర్శనానికి తరలివస్తున్నారు. వేసవి అంటేనే శ్రీవారి భక్తులకు ప్రత్యేక అనుభూతి. కోరిన కోరికలు తీర్చే కలియుగ వైకుంఠనాథుని తనివితీరా దర్శించుకొని మొక్కులు చెల్లిస్తారు. సుమారు 45 రోజుల పాటు దేశ వ్యాప్తంగా విద్యార్థులకు సెలవులు ఉండటంతో శ్రీవారి దర్శనానికి తరలి వస్తున్నారు.కోనేటి రాయుడిని కొండ భక్తులతో నిండిపోయింది. వారం రోజుల నుంచి తిరుమలకు అధిక సంఖ్యలో భక్తులు చేరుకుంటున్నారు. వైకుంఠ క్యూ కాంప్లెక్సులు, నారాయణగిరి ఉద్యానవన షెడ్లు, ఔటర్ రింగు రోడ్డు క్యూలైన్లు కిటకిటలాడుతున్నాయి. రియల్ టైమ్ మానిటరింగ్: సీఎం చంద్రబాబు సూచ నల మేరకు తిరుమలలో టీటీడీ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ప్రణాళి కబద్ధంగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ద్వారా నిరంతర పర్యవేక్షణతో భక్తులకు మెరుగైన సేవలను అందిస్తు న్నారు. సమయపా లన, క్యూలైన్ మేనేజ్మెంట్ ద్వారా రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తూ శ్రీవారి దర్శనంతో పాటు వసతి, అన్నప్రసాదాలను అందజేస్తున్నారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం వీఐపీ సిఫార్సు లేఖలపై ఇచ్చే దర్శనాలను రద్దు చేశారు. గత శుక్రవారం నుంచి నిన్నటి వరకు సుమారు 6 లక్షల మంది స్వామి వారిని దర్శించుకున్నారు.వేసవి రద్దీని ముందస్తుగా అంచనా వేసిన టీటీడీ అధికారులు తిరుపతి జిల్లా యంత్రాంగాన్ని అనుసంధానం చేశారు. తోపులాటలు, ట్రాఫిక్, క్రైమ్ వంటి సమస్యలకు తావులేకుండా పోలీసు సిబ్బందిని నియమించారు.'తిరుమలలో క్యూలైన్, క్యూ కాంప్లెక్స్, భద్రతా వ్యవస్థలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నాం. సుబ్బారాయుడుతో కలిసి క్యూలైన్లు, అన్నప్రసాదాల తయారీ కేంద్రాలనసుబ్బారాయుడుతో కలిసు ఆయన తనిఖీ చేశాం. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వందతులను నమ్మవద్దు.' -వెంకయ్య చౌదరి, టీటీడీ అదనపు ఈవోవారాంతపు సెలవుల నేపథ్యంలో భక్తుల రద్దీ పెరగనున్నందున టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. భక్తుల భద్రతతే ప్రధాన లక్ష్యంగా టీటీడీ విజిలెన్స్, పోలీస్ శాఖలతో పాటు మిగిలిన విభాగాలు పనిచేస్తున్నాయి.

## పర్యాటకుల భద్రతకు, రక్షణకు 'పర్యాటక పోలీస్'



ఏపీలో పర్యాటక పోలీసు విధానంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పర్యాటకుల స్వర్గధామంగా మార్చేందుకు కార్యాచరణ చేపట్టారు. దీనికి సంబంధించి సచివాలయంలో పర్యాటక, అటవీ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.50 వేల యువతకు ఉపాధి అవకాశాలు: సందర్శకులకు పూర్తి భద్రత కల్పించే లక్ష్యంతో నూతనంగా పర్యాటక పోలీసు విధానాన్ని తీసుకురానున్నట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. దీనిపై త్వరలో క్యాబినెట్‌లో చర్చిస్తామని పవన్ ప్రకటించారు. నాలుగు శాఖలతో కూడిన ఉమ్మడి కమిటీని వేసి, 200 అద్భుతమైన పర్యాటక ప్రాంతాలను గుర్తించి ఐదు రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రంలో సుమారు 50 వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. ఈశాన్య రాష్ట్రాల తరహాలో మన గ్రామాలకు పర్యాటక శోభను తీసుకువచ్చి, పర్యాటకులకు ఇళ్లలోనే బస చేసే సదుపాయాలు కల్పించేలా కొన్ని పైలెట్ ప్రాజెక్టులు చేపట్టాలని వివరించారు. అదే విధంగా కర్నూలులో కృష్ణ జింకలు, నల్లమలలో బైర్లూటి, నెల్లూరులో ఫ్లెమింగో పక్షుల కేంద్రాలను అంతర్జాతీ య ప్రమాణాలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచిం చారు.అధికారులకు దిశానిర్దేశం: పర్యాట క ప్రదేశాలకు సంబంధిం చిన రూట్ మ్యాప్‌లు, వసతల పూర్తి వివరాలతో ఒక ప్రత్యేక యాప్‌ను రూపొందించి, టూరి జం సర్క్యూట్ ప్యాకేజీలను అందు బాటులోకి తేవాలని సూచించారు. దేవా దాయ శాఖతో సమన్వయం చేసుకుని, భక్తుల దైవదర్శనంతో పాటు సమీప ప్రకృతి ప్రాంతాలను కూడా కలుపుతూ వినూత్నంగా కాంబో టూరిజం ప్యాకేజీలు డిజైన్ చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ అభివృద్ధి ప్రణాళికలు ముందుకు తీసుకెళ్లేందుకు జూన్ 10వ తేదీలోపు అటవీ, పర్యాటక శాఖల మధ్య అవ గాహన ఒప్పందం కుదుర్చుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గడువు నిర్దేశించారు. మరికొన్ని: ఏపీలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర పథకాలు ఉపయోగపడుతు న్నాయి. ఈ విషయంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినా కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపడంతో వివిధ పథకాల కింద పెద్దఎత్తున నిధులు కేటాయించారు. ప్రసాద్ పథకం కింద రూ. 25 కోట్ల 32 లక్షలతో అన్నవరం దేవస్థా నంలో భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తు న్నారు.సాస్కీ పథకం కింద రూ. 172.35 కోట్లతో గండికోట, అఖండ గోదావరి అభివృద్ధి పనులు చేపడుతున్నారు. స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద అరకు-లంబసింగి, సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ.127.39 కోట్లు వెచ్చిస్తున్నారు. ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్‌మెంట్ కింద రూ. 49.49 కోట్లతో అహోబిలం, నాగా ర్జునసాగర్ ప్రాజెక్టు అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తు తం చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు పర్యా టక రంగ అభివృద్ధిలో కీలకం కానున్నాయి.

## చోరీలపై ఉక్కుపాదం: 51 కేసులు ఛేదించి, 60 మంది అరెస్ట్!



**విశాఖపట్నం, మే23:** నగరంలో చోరీలకు అడ్డు కట్ట వేయడంతో పాటు, బాధితులకు సత్వర న్యాయం చేయడమే లక్ష్యంగా విశాఖ క్రైమ్ విభాగం పోలీసులు శ్రమిస్తున్నారు. ఇందులో భాగంగా విశాఖ పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించిన ఏప్రిల్ నెల 'రికవరీ మేళా'లో రికార్డు స్థాయిలో రికవరీ చేసిన సొత్తును బాధితులకు అందజేశారు. ఏప్రిల్ నెలలో కమిషనరేట్ పరిధిలో మొత్తం 68 చోరీ కేసులు నమోదు కాగా, సాంకేతికత, చాకచక్యంతో వ్యవహరిం చిన క్రైమ్ పోలీసులు కేవలం నెల రోజుల్లోనే 51 కేసులను చేధించారు. ఈ కేసులతో సంబంధం ఉన్న 60 మంది ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నారు.ఈ ముద్దాయిల నుంచి రూ. 1.04 కోట్ల విలువైన ప్రాపర్టీని స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 924.14 గ్రాముల బంగారం, 4.5 కేజీల వెండి మరియు రూ. 3.12 లక్షల నగదు ఉన్నాయి. ఈ సొత్తు ను పోలీస్ కమిషనర్ (సీపీ) శంఖబ్రత బాగ్చి చేతుల మీదుగా శనివారం బాధితులకు సురక్షితంగా అప్పగించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. గడిచిన 22 నెలల్లో విశాఖ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అద్భుతమైన పని తీరు కనబరిచామని, మొత్తం 9,202 మంది సుమారు రూ. 22 కోట్ల విలువైన ప్రాపర్టీని రికవరీ చేసి అందజేశామని వెల్లడించారు.

## జగన్ పాపం పండింది.. అందుకే 11 సీట్లు




**కడప, మే 23 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై పులివెందుల తెలుగుదేశం పార్టీ నేత పేర్ల పార్థసారధి రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి మరణం తర్వాత రిలయన్స్ ఆస్తులను ధ్వంసం చేయలేదా? అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చాక రిలయన్స్ వారికే రాజ్యసభ ఇవ్వలేదా? అని నిలదీశారు. సతీశ్‌రెడ్డి, ఆయన అనుచరుల హత్యకు ప్రయత్నం చేశారని విమర్శించారు. సతీశ్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేకపోయినా అందరిపై కేసులు పెట్టారని ప్రస్తావించారు. ఈరోజు(శనివారం) కడప వేదికగా పేర్ల పార్థసారధి రెడ్డి ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. తన గుండెలో దాగి ఉన్న బాధను చెప్పుకోవడానికి మీడియా ముందుకు వచ్చానని తెలిపారు. 1996లో తనపై హత్యాయత్నం చేశారని గుర్తుచేశారు. తన తమ్ముడు ఉమామహేశ్వరరెడ్డి కేసులో.. ఈసీ గంగిరెడ్డి, భాస్కర్‌రెడ్డి ముద్దాయిలు కాదా..? అని ప్రశ్నించారు. మాజీ మంత్రి వివేకారెడ్డిని గొడ్డలితో నరికి చంపి శత్రువులను కూడా భయపెట్టలేదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. వివేకా హత్య తర్వాత ఆయన కుమార్తె సుప్రీంకోర్టుకు వెళ్తుంటే ఎందుకు పట్టించుకోలేదని నిలదీశారు.వైఎస్ షర్మిలకు ఆస్తి ఇవ్వకుండా జగన్ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహించారు.

## శరవేగంగా తుంగభద్ర పనులు.



**బళ్లారి(బెంగళూరు):** ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణా మూడు రాష్ట్రాల ఉమ్మడి నీటి ప్రాజెక్టుగా ఉన్న తుంగభద్ర జలాశయం (టీబీడీ)కు క్రస్ట్ గేట్ల అమరిక పనులు చకచకా సాగుతున్నాయి. గేట్లను అధికారికంగా ప్రారంభించేందుకు బోర్డు ఇంజనీర్లు సీడబ్ల్యూసీ అధికారులతో పాటు మూడు రాష్ట్రప్రభుత్వాలను ఆహ్వానం పలకను న్నారు. 33 కొత్త క్రస్ట్‌గేట్ల పనులు దాదాపు పూర్తి అయ్యాయి. అందరి సమక్షంలో త్వరలో ప్రారంభిస్తామని బోర్డు అధికారులు, సెక్రటరీ ఓ.ఆర్.కే రెడ్డి, ఎస్సీ నారాయణ నాయక్, బోర్డు చైర్మన్ పాండ్య తెలిపారు. తెలంగాణా, ఏపీ, కర్ణాటక రాష్ట్రాల అధికారులకు ఆహ్వానించామని, కేంద్ర జలవనరులు శాఖకు కూడా సమాచారం ఇచ్చామని ఆయన తెలిపారు. ఈనెల చివరిలో అధికారికంగా గేట్లు అపరేషన్ చేయాలా. జూన్ తొలివారం లోనా అనేది స్పష్టత రావడం లేదని ఇంజనీర్లు తెలిపారు. తుంగభద్ర డ్యాంను 1953లో నిర్మించారు. సాగు, తాగు నీరు అవసరాల కోసం ఈ డ్యాం నీరు వినియోగించేలా ప్రణాళిక చేశారు. 49.5 మీటర్ల ఎత్తు, 162.7 అడుగులు లోతులో డ్యాంను సుమారు 2.441 వేల ఎకరాల్లో నిర్మించారు. డ్యాం నీటి నిల్వ సామర్థం 133 నుంచి 135 టీఎంసీల నిల్వ సామర్థం ఉండేలా నిర్మానం చేశారు. డ్యాంలో నీరు నిల్వ చేరాక నదికి వదిలేందుకు 33 క్రస్ట్ గేట్లు అమర్చారు. సాగు,తాగు నీరుతో పాటు జలవిద్యుత్తు చేసేందుకు అక్కడ హైడ్రోపవర్ జనరేట్ సిష్టం కూడా ఏర్పాటు చేశారు.లో ఏర్పాటు చేసిన గేట్లు వాటి సామర్థం తగ్గిపోయాయి. 2024 ఏడాది ఆగస్టు 10న డ్యాంకు ఉండే 19వ గేటు నీటి ఉధృతికి కొట్టుకుపోయింది. డ్యాంలో నీరు వృథాగా నదికి వెల్లకుండా, అలాగే డ్యాం మరిత ప్రమాదంలోకి చేరుకోకుండా 19వ క్రష్ట్ గేటు స్థానంలో తాత్కాలికంగా స్టాప్‌లాక్ ఏర్పాటుచేసి ఆ ఏడాది రైతులకు, అలాగే ప్రజలకు తాగునీరు అందించారు.అనంతరం సీడబ్ల్యూసీ బృందం, ఏపీ, కర్నాటక రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కమిటీ నియమించారు. క్రష్ట గేట్ల పరిస్థితి అధ్యయం చేసేందుకు కన్నయ్య నాయుడు లాంటి సీనియర్ ఇంజనీర్లతో అధ్యయనం చేయించారు. నిపుణుల సలహా మేరకు 33 కొత్త గేట్లను సుమారు రూ. 60 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. ఇందుకు తక్షణమే గేట్ల తయారీ సంస్థలకు ఈ- టెండర్ ద్వారా పనులు అప్పగించారు. గేట్ల తయారీ, వాటి నాణ్యత పరిశీలనకు కమిటీ ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు డ్యాంకు కొత్తగా 33 గేట్లు తయారీ పనులు పూర్తీ అయ్యాయి. డ్యాం నిర్మాణం సమయంలో గేట్లుకు చైన్ ఆపరేషన్ అప్పట్లో ఉండేది కాదు. కానీ కొత్త విదానంతో కొత్తగా అన్ని గేట్లకూ చైన్ ఆపరేషన్ సిస్టం కల్పించారు. డ్యాంకు బెడ్‌లెవెల్ నుంచి గేట్లు అమర్చే పనులు పూర్తీ అయ్యాయి. చైన్లు అమర్చే పనులు, అలాగే కొత్త గేట్ల నీటిలోతుప్పు పట్టకుండా రంగులు వేసే పనులు చేస్తున్నారు. డ్యాంలో గేట్లు పనులు దాదాపు పూర్తీ కావడం వల్ల అధికారికంగా గేట్లు ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు.

## నేరం జగన్ నైజం గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్




**అమరావతి, మే 23:** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పులివెందులలో వైఎస్ రాజారెడ్డి అకృత్యాలను వివరించారు. ఫ్యాక్షన్ రాజకీయాలకు బీజం వేసింది వైఎస్ కుటుంబం అయితే... జగన్ దాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. జగన్ అరాచక రాజకీయాలపై యువత ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జగన్ బాధితుడు కాదని.. నిందితుడంటూ వ్యాఖ్యానించారు. జగన్ బెంగళూరు నుంచి వచ్చినప్పుడల్లా కొత్త వాదన తెస్తారన్నారు. వివేకా హత్య కేసులో ఏం జరిగిందో నిక్కరు వేసుకున్న కుర్రాడు కూడా చెబుతాడని.. అలాంటి వాటిల్లో కూడా జగన్ అసత్యాలు చెబుతున్నారు' అంటూ దుయ్యబట్టారు.ఇదీ రాజారెడ్డి చరిత్ర.వైఎస్ కుటుంబంతోనే రాజకీయాలు నేరమయ్యాయని.. రాజకీయాల్లోకి ఫ్యాక్షన్ తెచ్చారని మంత్రి మండిపడ్డారు. 1989లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీమలో ఫ్యాక్షనిజానికి అండగా నిలిచిందని ఆరోపించారు. నాటి ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలో పార్నపల్లి అనే గ్రామంలో టీడీపీకి భారీ మెజార్టీ వచ్చిందని.. ఆ గ్రామానికి చెందిన టీడీపీ నేతల ఇళ్లకు డ్రిల్ చేసి డైనమేట్లు పెట్టి పేల్చారని.. ఇదీ రాజారెడ్డి చరిత్ర అని చెప్పుకొచ్చారు. ఓ ఇంటిని డైనమేట్లు పెట్టి పేల్చేసిన ఘటనను ఇప్పటికీ ఎవ్వరూ మరిచిపోలేదన్నారు. తన ప్రత్యర్థుల మీద దాడి చేయించి... అదే సందర్భంలో వేరే చోట ఉన్నట్టు సృష్టించుకోవడం అనేది వైఎస్ కుటుంబంతోనే మొదలైందని అన్నారు.ప్రజలకు నిజాలు చెప్పాలి..కడప జిల్లాలోని లింగాల మండలంలో ముగ్గురు టాప్ లీడర్లను భయపెట్టి లొంగదీసుకున్నారని పయ్యావుల ఆరోపించారు. ఇలాంటివి పదుల సంఖ్యలో పులివెందులలో జరిగాయన్నారు. రాజారెడ్డి నుంచి మొదలుకుని పులివెందులలో జరిగిన ఘటనలపై పుస్తకం వేస్తామన్నారు. చంద్రబాబు సీఎం అయ్యాక సీమలో ఫ్యాక్షన్ కంట్రోల్లోకి వచ్చిందన్నారు. వైఎస్ కుటుంబం మొదలు పెట్టిన ఫ్యాక్షన్ రాజకీయాలను కంట్రోల్ చేయడానికి 30 ఏళు పట్టిందని తెలిపారు. రప్పా రప్పా అంటే వారితో ఫొటోలు దిగుతారని.. సొంత పార్టీ కార్యకర్త కారు కింద నలిగిపోయినా పట్టించుకోరని జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ గొడ్డలి అంటే జగన్ మోహన్ రెడ్డి ఉలికిపాటుకు గురవుతున్నారన్నారు. గొడ్డలిపోటును గుండెపోటుగా చూపించగలరని దుయ్యబట్టారు. 'నిజాలను ప్రజలకు చెప్పాలి... అవగాహన కల్పించాలి. అందుకే గొడ్డలి పార్టీ సమాజానికి హానికరం... గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్' అని స్పష్టం చేశారు.ముందు విచారించాల్సింది జగన్‌నే..ఓ తరానికి ఉపాధి కల్పించేలా చంద్రబాబు అవకాశాలు సృష్టించారని పయ్యావుల కేశవ్ తెలిపారు. జగన్ ఉపాధి అవకాశాలను పోగొడుతున్నారని మండిపడ్డారు. 800 కంపెనీలను గ్రౌండ్ చేయబోతున్నామన్నారు. 'వ్యవస్థల మీద గొడ్డలి పోటు వేశావ్.. పోలవరం మీద గొడ్డలి వేటు వేశావ్.. పరిశ్రమల మీద గొడ్డలి వేటు వేశావ్.. అందుకే మీది గొడ్డలి పార్టీ. అచ్చెన్న అరెస్ట్ నుంచి చంద్రబాబు అరెస్ట్ వరకు భయం సృష్టించే ప్రయత్నం చేశారు. పొక్లెయిన్లతో జగన్ విధ్వంసం చేస్తే... నిర్మాణానికి పొక్లెయిన్లను వాడుతున్నాం. నేరం జగన్ నైజం.. నేరమయ రాజకీయాలను గతంలో వైఎస్ కుటుంబం మొదలు పెట్టింది.. దాన్ని జగన్ కొనసాగిస్తున్నారు. వివేకాను చంపిందెవరో సునీతమ్మ చెబుతోంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మృతి వెనుక రిలయన్స్ ఉందన్నారు. తిరిగి వారికే రాజ్యసభ పదవి ఉందని బొత్స అన్నారు. దానికి సమాధానం చెప్పగలరా..? వైఎస్ఆర్‌ను ముద్దాయిగా చేసింది జగనే అని ఉండవల్లి అరుణ్ కుమార్ స్వయంగా చెప్పారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ముద్దాయిగా చేర్చిన పొన్నవోలుకు పదవి ఇచ్చి గౌరవించారు. పాదయాత్రలో అస్వస్థత గురైనప్పుడు విజయమ్మ వెళ్లారు కానీ... జగన్ వెళ్లలేదు. వైఎస్ మరణం వెనుక ముందుగా విచారించాల్సింది జగన్ మోహన్ రెడ్డినేనని లగడపాటి అన్నారు' అని గుర్తు చేశారు. యువకులు తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని.. ఎవరి చరిత్ర ఏంటో.. యువకులు తెలుసుకోవాలని సూచించారు. ఉద్యోగాలు, ఉపాధి కోసం చంద్రబాబు పరిశ్రమలు తెస్తున్నారని... జగన్ పరిశ్రమలను తరిమేశారంటూ మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆ కేసులో జగన్ హస్తంపై ఓపెన్ పోలింగ్ పెట్టాలి



**అమరావతి, మే 23 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ ( తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి తండ్రి రాజారెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రౌడీషీట్ ఉందని విమర్శించారు. ఓ కులాన్ని అడ్డం పెట్టుకుని దొంగతనాలు చేయించి డబ్బు గడించిన చరిత్ర రాజారెడ్డిదని ఎద్దేవా చేశారు. (శనివారం) అమరావతి వేదికగా మీడియాతో ఎంపీ రమేశ్ మాట్లాడారు. ఓ మైన్ ఓనర్‌ను అంతమొందించి రాజారెడ్డి గనులు దక్కించుకుని ధనవంతుడయ్యారని విమర్శించారు. పులివెందులలో రాజారెడ్డి చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావని చెప్పుకొచ్చారు. వైఎస్ ఎలా చనిపోయారో అందరికీ తెలుసునని... ఈ విషయంలో జగన్ సెల్ఫ్ గోల్ వేసుకున్నారని సెటైర్లు గుప్పించారు.వైఎస్ రాజశేఖరరెడ్డి మరణాన్ని, మాజీ మంత్రి వివేకారెడ్డి మరణాన్ని జగన్ వేరేలాగా చిత్రీకరిస్తున్నారని ఎంపీ రమేశ్ అన్నారు. వివేకా హత్య కేసులో జగన్ హస్తం ఉందా..?, లేదా..? అనేది ఓపెన్ పోల్ పెట్టాలని సవాల్ చేశారు. ఈ కేసుతో జగన్‌కి సంబంధం లేదని వస్తే తాను రాజకీయాలు వదిలేస్తానని ఛాలెంజ్ చేశారు. ప్రజలకు జగన్ హత్యా రాజకీయాల గురించి తెలిసిపోయిందని.. అందుకే ఆయన ఇప్పుడు తాను మంచివాడిని అని చెబుతున్నారని అన్నారు. వివేకా కేసులో సీబీఐ విచారణ చేసి భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసిందని ప్రస్తావించారు. ఎస్టీ కులాన్ని అడ్డుపెట్టుకుని రాజారెడ్డి దోపిడీలు చేశారని.. ఇలా పోలీసుల రికార్డుల్లో కూడా ఉందని గుర్తుచేశారు. పులివెందులలో పార్నపల్లి గ్రామంలో రాజారెడ్డి చేసిన అకృత్యాలకు ఇంకా సజీవ సాక్షులు ఉన్నారని చెప్పుకొచ్చారు. రాజారెడ్డి ఎందరినో రాజకీయ లబ్ధి కోసం హత్య రాజకీయాలు చేశారని ఆరోపించారు. రాజారెడ్డిని హత్య చేసింది ఆయన వల్ల ఇబ్బంది పడిన బాధితులేనని చెప్పుకొచ్చారు. రాజారెడ్డి మీద రౌడీషీట్ సహా పలు కేసులు గతంలో ఉన్నాయని ప్రస్తావించారు. ఆ సమయంలో చంద్రబాబు సీఎం కాదని.. టీడీపీ ప్రభుత్వమే లేదని సీఎం రమేశ్ పేర్కొన్నారు.

# లద్దాఖ్‌లో కుప్పకూలిన ఆర్మీ హెలికాప్టర్- ముగ్గురు అధికారులకు గాయాలు

**లద్దాఖ్ :** సెక్టార్‌లో భారత సైన్యానికి చెందిన చీతా అనే హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పైలట్లు, డివిజన్ కమాండర్ మేజర్ జనరల్ సచిన్ మెహతా గాయపడ్డారు. అయితే వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను నిర్ధారించేందుకు ఈ ఘటనపై విచారణకు ఆదేశించినట్లు వెల్లడించారు. బుధవారం (మే 20న) ఈ ప్రమాదం జరగ్గా, ఆలస్యంగా (శనివారం) వెలుగులోకి వచ్చింది. అసలేం జరిగిందంటే లద్దాఖ్‌లోని లేహ్ సమీపంలో ఉన్న పర్వత ప్రాంతమైన టాంగ్‌స్టేలో ఇండియన్ ఆర్మీకి చెందిన చీతా హెలికాప్టర్ బుధవారం కూలిపోయింది. ఈ ప్రమాదంలో మేజర్ జనరల్‌తో సహా ముగ్గురు భారత ఆర్మీ అధికారులు ప్రాణాపాయం నుంచి త్రుటిలో బయటపడ్డారు. ఈ క్రమంలో స్వల్పంగా గాయపడ్డారు. వారు విమాన శిథిలాల నుంచి నడుచుకుంటూ బయటికి వచ్చారు. ఈ పరిణామాన్ని ఆర్మీ అధికారులు ఒక అద్భుతంగా అభివర్ణించారు. ప్రమాదంపై విచారణకు ఆదేశంసింగిల్ ఇంజిన్ హెచ్‌ఏఎల్ చీతా హెలికాప్టర్‌ను లెఫ్టినెంట్ కల్నల్, మేజర్ నడిపారు. అందులో మూడో పదాతిదళ విభాగం జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ సచిన్ మెహతా ప్రయాణికుడిగా ఉన్నారు. లద్దాఖ్‌లోని ఎత్తైన పర్వత



ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. అయితే ఈ యాక్సిడెంట్ జరగడానికి గల కచ్చితమైన కారణాలు తెలుసుకునేందుకు ఆర్మీ అధికారులు అధికారిక విచారణకు ఆదేశించారు. విమానం కుప్పకూలినా అందులోని సిబ్బంది అందరూ ప్రాణాలతో బయటపడటం అసాధారణ విషయంగా ఉందని ఆర్మీ అధికారులు అభిప్రాయపడ్డారు. ఫ్రెంచ్ అలోయెట్ లైసెన్స్ నిర్మిత వెర్షన్ అయిన చీతా హెలికాప్టర్ ముఖ్యంగా సియాచిన్ గ్లేషియర్ వంటి ఎత్తైన ప్రాంతాలలో భారత సైన్యానికి చాలా కాలంగా కీలకం ఉంది. అయితే చీతా విమానాలు ఇటీవల కాలంలో వరుస ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ విమానాలపై తీవ్రమైన చర్చ జరుగుతోంది. గత 10-12 సంవత్సరాలలో 15కు పైగా చీతా, చేతక్ హెలికాప్టర్లు ప్రమాదాలకు గురయ్యాయి. ఈ యాక్సిడెంట్లలో పలువురు పైలట్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో ఇండియన్ ఆర్మీ విస్తృత ఆధునీకరణ చర్యలు చేపట్టేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా భారత సైన్యం రాబోయే ఒకటి నుంచి రెండు ఏళ్లలో పాతబడిన హెలికాప్టర్లను క్రమంగా తొలగించి, వాటి స్థానంలో కొత్త తేలికపాటి యుటిలిటీ హెలికాప్టర్లను ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ భర్తీ ప్రక్రియ రాబోయే 8-10 సంవత్సరాల పాటు కొనసాగే అవకాశం ఉంది. కార్యాచరణ అవసరాలను తీర్చడానికి సైన్యానికి సుమారు 250 కొత్త హెలికాప్టర్లు అవసరం. ఇండియన్ ఆర్మీ విమానాల కొనుగోలు విషయంలో రెండు విధాల వ్యూహాన్ని అనుసరించాలని యోచిస్తోంది. తక్షణ కార్యాచరణ లోపాలను పూడ్చడానికి స్థానికంగా తయారైన తేలికపాటి యుటిలిటీ హెలికాప్టర్లను ఉపయోగించుకోవడంతో పాటు, అవే తరహా హెలికాప్టర్లను లీజుకు కూడా తీసుకోవాలనుకుంటోంది. ఈ పరివర్తనలో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తోంది. గంటకు 220 కిలోమీటర్ల గరిష్ఠ వేగం, 6.5 కిలోమీటర్ల సర్వీస్ సీలింగ్, 350 కిలోమీటర్ల కార్యాచరణ పరిధిని సాధించేలా రూపొందించిన ఆరు పరిమిత శ్రేణి తేలికపాటి యుటిలిటీ హెలికాప్టర్ల కోసం సైన్యం ఇప్పటికే హెచ్‌ఏఎల్‌కు ఆర్డర్ ఇచ్చింది. హెచ్‌ఏఎల్ సాయుధ దళాల కోసం 625 చీతా, చేతక్ హెలికాప్టర్లను లైసెన్స్‌పై ఉత్పత్తి చేసింది. భారతదేశంలో చీతా హెలికాప్టర్‌ను తయారు చేయడానికి హెచ్‌ఏఎల్ 1970లో ఫ్రెంచ్ ఏరోస్పేస్ కంపెనీ ఏరోస్పేషియల్‌తో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. అంతకుముందు, 1962లో చేతక్ హెలికాప్టర్‌ను ఉత్పత్తి చేయడానికి ఎయిర్‌బస్‌లో భాగమైన ఫ్రెంచ్ సంస్థ సుడ్ ఏవియేషన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారత సైన్యం, వైమానిక దళం నుంచి కనీసం 187 తేలికపాటి యుటిలిటీ హెలికాప్టర్ల కోసం సంయుక్త ఆర్డర్లు వస్తాయని హెచ్‌ఏఎల్ ఆశిస్తున్నట్లు ఆ సంస్థ అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఉన్న చీతా విమానాలు లైఫ్ ఇంకొంత కాలం ఉందని ఆర్మీ వర్గాలు తెలిపాయి. అయినప్పటికీ అత్యంత క్లిష్టమైన ఎత్తైన ప్రాంతాలలో కార్యకలాపాల కోసం, ఈ విమానాలను పునరుద్ధరించాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నాయి. లద్దాఖ్ విమాన ప్రమాదం వంటి ఘటనలు పునరావృతం కాకుండా నిరోధించడానికి వీలైనంత త్వరగా సమగ్ర, కార్యాచరణ విచారణను పూర్తి చేస్తామని వెల్లడించాయి.

# భవిష్యత్‌లో యుద్ధాలు కేవల సరిహద్దుకే పరిమితం కావు



**న్యూ ఢిల్లీ :** భవిష్యత్ యుద్ధాలు సంప్రదాయ పద్ధతులకు భిన్నంగా మల్టీ-డొమైన్ విధానంలో జరుగు తాయని భారత సాయుధ దళాల చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ వ్యాఖ్యా నించారు. భూభాగం, సముద్రం, గగనం మా త్రమే కాకుండా సైబర్, కాగ్నిటివ్ వార్‌ఫేర్ వం టి రంగాలు కూడా యుద్ధాల్లో కీలక పాత్ర పోషి స్తాయని పేర్కొన్నారు. ఆధునిక యుద్ధాలు ఇక పై కేవలం సైనిక బలం, సంప్రదాయ ఆయు ధాలు లేదా ప్లాట్‌ఫామ్ ఆధారిత ఆపరేషన్లతో మాత్రమే పరిమితం కావని స్పష్టం చేశారు. మహారాష్ట్రలోని అహిల్యానగర్ జిల్లాలో ఒక రక్షణ తయారీ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జనరల్ అనిల్ చౌహాన్ ఈమేరకు వ్యాఖ్యానించారు. కృత్రిమ మేధ (ఏఐ), డ్రోన్లు, రోబోటిక్స్, సైబర్ సిస్టమ్స్, ఆటోనమస్ ప్లాట్‌ఫామ్స్, అంతరిక్ష సాంకేతి కతలు భవిష్యత్ యుద్ధాలకు నిర్ణయాత్మక రూపం ఇస్తాయని తెలిపారు. రానున్న రోజుల్లో సాంకేతికత, వేగం, ఆవిష్కరణలే విజయ వంతమైన సైనిక ఆపరేషన్లను నిర్ణయిస్తాయని సీడీఎస్ తెలిపారు. భవిష్యత్‌లో యుద్ధభూములు కేవలం భౌగోళిక ప్రాంతాలకు మాత్రమే పరిమి తం కావని, సమాచార నెట్‌ర్క్‌లు, డిజిటల్ ఎకోసిస్టమ్‌లు, సైబర్ మౌలిక వసతులు కూడా యుద్ధరంగాలుగా మారతాయని ఆయన హెచ్చరించారు. ఏ దేశం వేగంగా సాంకేతిక ఆవిష్కరణలు చేస్తుందో, రక్షణ ఉత్పత్తిని త్వరగా పెంచుతుందో, అలాగే తమ సాయుధ దళాలను కొత్త పరిస్థితులకు వేగంగా అనుగు ణంగా దేశానికే వ్యూహా త్మక ఆధిక్యం జనరల్ చౌహాన్ అన్నారు.

# రష్యా సైన్యంలోని 49 మంది భారతీయులు మృతి

**న్యూఢిల్లీ:** రష్యా సైనిక దళంలో పనిచేస్తున్న 49 మంది భారతీయలు.. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో మృతిచెందినట్లు సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. రష్యా దళంలో మొత్తం 217 మంది భారతీయులు ఉన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితిపై ఓ నివేదికను సుప్రీంకోర్టుకు ప్రభుత్వం అందజేసింది. ఆ నివేదిక ప్రకారం.. రష్యన్ ఆర్మీలో చేస్తున్న సుమారు 139 మంది భారతీయులను కాంట్రాక్టు నుంచి తప్పించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. రష్యా, ఉక్రెయిన్ వార్‌లో 49 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆ రిపోర్టులో పేర్కొన్నారు.ష్యా వైపు ఆరుగురు భారతీయ సైనికులు మిస్సింగ్‌లో ఉన్నారు. మరో 23 మంది ఎక్కడ ఉన్నారో స్పష్టంగా తెలియదు. మాస్కోలో ఉన్న భారతీయ ఎంబసీ వారి కోసం అన్వేషణ కొనసాగిస్తుందని ఆ రిపోర్టులో చెప్పారు. విదేశాంగ శాఖ సమాచారం ప్రకారం.. 217 మంది భారతీయులు.. రష్యా సైనిక దళంలో చేరినట్లు తెలుస్తోంది. బాధిత కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని ఓ పిటీషనర్ కోర్టులో కోరారు. రష్యా 26 మంది భారతీయుల్ని తమ ఆధీనంలో ఉంచుకుందని, వారిని ఉక్రెయిన్‌తో వార్‌లో పోరాడేలా వత్తిడి చేస్తోందని, వారిని ఎలాగైన భారత్‌కు తీసుకురావాలన్న డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో దాఖలైన పిటీషన్‌పై ప్రభుత్వం స్పందించింది.



# ప్రపంచ దేశాలన్నీ భారత్ అభివృద్ధి ప్రయాణంలో భాగం కావాలని కోరుకుంటున్నాయ్

**న్యూ ఢిల్లీ :** రోజ్‌గార్ మేళాలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా 51 వేల మందికి పైగా యువతకు ఉద్యోగ నియామక పత్రాలను వర్చు వల్‌గా అందజేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో కేంద్రం తీసుకొచ్చిన ఈ కార్యక్రమాన్ని 47 ప్రాంతాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ కార్య క్రమం సందర్భంగా ప్రధాని మోదీ వివిధ అం శాలపై మాట్లాడారు. నియామక పత్రాలు అందుకున్న యువత రైల్వే, బ్యాంకింగ్, రక్షణ, ఆరోగ్యం, విద్యా రంగాలలో కొత్త బాధ్యతలు స్వీకరిస్తూ దేశ అభివృద్ధిలో కీలక భాగస్వాములు కాబోతున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో 'వికసిత్ భారత్' సంకల్పాన్ని నెరవేర్చడంలో ఈ యువశక్తి ముఖ్య పాత్ర పోషిస్తుందని ఆయన ఆకాంక్షించారు. దేశ యువత, సాంకేతిక ప్రగతి పట్ల ప్రపంచం ఎంతో ఉత్సాహంగా ఉందని చెప్పారు. ప్రపంచ దేశాలన్నీ భారత్ అభివృద్ధి ప్రయాణంలో భాగం కావాలని కోరుకుంటున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నా రు. రోజ్‌గార్ మేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు దేశవ్యాప్తం గా 18 విడతలుగా ఈ కార్యక్ర మాన్ని నిర్వహించారు. సుమారు 12 లక్షల మందికి పైగా యువతకు నియామక పత్రాలను అందజేశారు."నేను కేవలం రెండు రోజుల క్రితమే ఐదు దేశాల పర్యటనను ముగించుకుని తిరిగి వచ్చాను. చెప్పడానికి ఇవి కేవలం ఐదు దేశాల పర్యటనే అయినప్పటికీ, ఈ సమయంలో నేను డజన్ల కొద్దీ దేశాలకు చెందిన పెద్ద పెద్ద కంపెనీల లీడర్లతో మాట్లాడటం జరిగింది. వారితో విస్తృతంగా చర్చలు, సమావేశాలు జరిగాయి. అయితే ప్రతి చోటా నేను ఒక విషయాన్ని స్పష్టంగా గమనించాను. ప్రపంచం మొత్తం భారతదేశ యువతను చూసి, అలాగే భారతదేశ సాంకేతిక ప్రగతిని చూసి ఎంతో ఉత్సాహంగా ఉంది. ఈ రోజు ప్రపంచం భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వామి కావాలని కోరుకుంటోంది. భారత్ కూడా ప్రపంచంలోని వివిధ దేశాలతో భాగస్వామ్యాన్ని పెంచుకుంటోంది. దీని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే, దేశ యువతకు మరిన్ని అవకాశాలు లభించాలి. ఉపాధి దొరకాలి. వారి సామర్థ్యం మరింతగా పెరగాలి. వీటితో పాటుగా దేశ యువతకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు కూడా లభించాలి" అని మోదీ తెలిపారు.



# ఎవరెవరికి ఎంత అందిందో బయటపెట్టనా.. హర్భజన్ సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సీటును అమ్మేసి ందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు టీమిం డియా మాజీ స్పిన్నర్, రాజ్యసభ ఎంపీ హర్భ జన్ సింగ్ . ఆప్ నుంచి రాజ్యసభ ఎంపీగా ఎన్నికై.. బీజేపీలో చేరడంపై ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు బజ్జీ ఘాటుగా స్పందించారు. అందరి ప్రశ్నలకు సమయం వచ్చినప్పుడు కచ్చితంగా సమాధానం చెబుతానన్నారు హర్భజన్.. తాను ఎప్పుడూ, ఎవరి గురించి తప్పుగా మట్లా డలేదని, విమర్శలు చేయలేదన్నారు. తనను ద్రోహి అనే వాళ్లు.. ముందు వాళ్ల పార్టీలో నేతలు రాజ్యసభ సీటును ఎంతకు అమ్ముకు న్నారో అడగాలని హితవు పలికారు. ఒకవేళ వాళ్లు చెప్పకపోతే ఎవరికి ఎంత అందిందో, ఎవరి వైపు నుంచి ఎంత ఇచ్చారో తాను చెబుతానన్నారు. పంజాబ్ ప్రజల్ని దోచుకోవడా నికి మంత్రులు, అధికారులు ఎలా మోసం చేశారో కూడా తానే చెబుతానని బాంబ్ పేల్చారు. పంజాబ్‌ను పూర్తిగా దొచుకుని నాశనం చేశారంటూ ధ్వజమెత్తారు. ఆ పార్టీ నాయకుడికి పంజాబ్‌పై ప్రేమ ఉంటే బావుండేది అంటూ కేజ్రీవాల్‌పై పరోక్షంగా విమర్శలు చేశారు. రాజ్యసభ ఎంపీ హర్భజన్ వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ నేతలు కౌంటరి చ్చారు. హర్భజన్ వ్యాఖ్యలు పంజాబ్‌లో జరుగు తున్న అవినీతిని బయటపెట్టాయని.. ఆప్‌లో రాజ్యసభ సీటును అమ్మేసిన వారి వివరాలు చెప్పాలన్నారు. ఈ ఆరోపణలపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హర్భజన్ ఆప్ రాజ్యసభ ఎంపీ పదవులు అమ్ముకుందంటూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. ఈ ఆరోపణలపై ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ ఎలా స్పందిస్తారో చూడాలి. టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ పంజాబ్ నుంచి ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు. అయితే ఇటీవల బజ్జీ తోటి ఆప్ ఎంపీలతో కలిసి బీజేపీలో చేరిరాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు. అయితే న సంగతి తెలిసిందే. హర్భజన్ బీజేపీలో చేరడంపై విమర్శలు వచ్చాయి.. ఈ క్రమంలో ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నపై స్పందిస్తూ బజ్జీ సీరియస్ అయ్యారు. ఆప్ రాజ్యసభ ఎంపీ పదవుల్ని అమ్మేసిందంటూ సంచలన ఆరోపణలు చేశారు.



# 2025 యూఎన్ మిలిటరీ జెండర్ అవార్డు గెలుచుకున్న మేజర్ అభిలాష

**న్యూయార్క్:** మేజర్ అభిలాష బరాక్‌కు అరుదైన గౌరవం దక్కింది. లెబనాన్‌లో ఐక్యాసమితి శాంతి మిషన్‌లో పాల్గొన్న భారతీయ పీస్‌కీపర్ మేజర్ అభిలాషను యూఎన్ అవార్డు వరించింది. ప్రతిష్టాత్మక మిలిటరీ జెండర్ అడ్వకేట్ అవార్డును ఆమెకు ప్రకటించారు. 2025 యునైటెడ్ నేషనల్ మిలిటరీ జెండర్ అడ్వకేడ్ ఆఫ్ ద ఇయర్ అవార్డును గెలుచుకు న్నట్లు యూఎన్ భారత విభాగం తెలిపింది. పశ్చిమ ఆసియా దేశాల్లోని మహిళలు, టీనేజీ అమ్మాయిల్లో జెండర్ అంశాల్లో చైతన్యం కలిగించిన నేపథ్యంలో అభిలాషకు ఆ గుర్తింపు వచ్చినట్లు యూఎన్‌లోని ఇండియన్ పర్మినెంట్ మిషన్ తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నది. లెబనాన్‌లో ఉన్న భారత బెటాలియన్‌లోని ఫిమేల్ ఎంగేజ్మెంట్ టీమ్‌కు ఆమె కమాండర్‌గా ఉన్నారు. లెబనాన్‌లోని యూఎన్ ఇంటీరియం ఫోర్స్‌లో ఆమె సేవలు అందిస్తున్నది. భారతీయ ఆర్మీకి చెందిన మహిళా యుద్ధ హెలికాప్టర్ పైలట్‌గా ఆమెకు రికార్డు ఉన్నది. యూఎన్ పీస్‌కీపర్స్ అం తర్జాయతీ దినోత్సవం సందర్భంగా మే 29వ తేదీన ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో జరిగే ఈవెంట్‌లో అభిలాషను అవార్డుతో సత్క రించనున్నారు. యూఎన్ పీస్‌కీపర్స్ అవార్డు అందుకున్న మూడవ భారతీయ మహిళగా ఆమె గుర్తింపు పొందారు. గతంలో మేజర్ సుమన్ గవాని, మేజర్ రాధికా సేన్ కూడా యూఎన్ పీస్‌కీపర్స్ అవార్డు గెలుచుకున్నారు.




# మమతా రూపొందించిన ఫుట్‌బాల్ శిల్పం.. కూల్చేసిన బీజేపీ ప్రభుత్వం



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ స్వయంగా రూపొందించిన భారీ ఫుట్‌బాట్ శిల్పాన్ని బీజేపీ ప్రభుత్వం కూల్చివేసింది. కోల్‌కతాలోని ప్రసిద్ధ సాల్ట్ లేక్ స్టేడియానికి గుర్తింపుగా ఉన్న ఈ శిల్పం శనివారం ధ్వంసం కావడం చూసి స్థానికులు నివ్వెరపోయారు. మమతా బెనర్జీ ఆలోచనతో రూపొందించిన ఆ శిల్పాన్ని 2017లో ఫీఫా అండర్-17 ప్రపంచ కప్‌కు ముందు ఏర్పాటు చేశారు. గత టీఎంసీ ప్రభుత్వపు చిహ్నమైన 'బిస్వా బంగ్లా' లోగో కూడా కూడా దీనిపై ఉన్నది. కాగా, మొండెంపై ఫుట్‌బాల్ ఉన్న ఈ స్టాట్యూపై పలు విమర్శలు కూడా వచ్చాయి. దీనిని ఆవిష్కరించినప్పటి నుంచి వివాదాస్పదంగా మారింది. ఈ విచిత్ర డిజైన్‌ను పలువురు ఫుట్‌బాల్ అభిమానులు ప్రశ్నించారు. అయినప్పటికీ అనేక ప్రతిష్టాత్మక ఫుట్‌బాల్ టోర్నీలకు ఆతిథ్యం ఇచ్చిన ఈ స్టేడియానికి ఒక గుర్తింపుగా అది నిలిచింది. మరోవైపు బెంగాల్‌లో బీజేపీ తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారి, ఆ మరునాడే ఈ నిర్మాణాన్ని తొలగిస్తామని ప్రకటించారు. క్రీడల మంత్రి నిసిత్ ప్రమాణిక్ కూడా ఈ విషయాన్ని పునరుద్ఘాటించారు. ప్రఖ్యాత స్టేడియం సౌందర్యానికి ఆ 'వికృతమైన' నిర్మాణం ఏమాత్రం తగినది కాదని వ్యాఖ్యానించారు.

# అభిజీత్ దీప్కే అకౌంట్లు హ్యాక్, వెబ్‌సైట్ డౌన్

**న్యూఢిల్లీ:** సామాజిక మాధ్యమాల్లో వ్యంగ్యంగా రాజకీయ విమర్శలు చేస్తూ, యువతలో మంచి క్రేజ్ సంపాదించుకున్న 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే శనివారం సంచలన ఆరోపణలు చేశారు. తన సోషల్ మీడియా అకౌంట్లు హ్యాక్ అయ్యాయని, తన వెబ్‌సైట్ డౌన్ అయ్యిందని అన్నారు. అందువల్ల ప్రస్తుతం తనకు ఏ ఒక్క అకౌంట్ కూడా అందుబాటులో లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టిన అభిజీత్, చివరకు తన వ్యక్తిగత ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ కూడా హ్యాక్ అయ్యిందని పేర్కొన్నారు. భారతదేశంలో సీజేపీ అధికారిక ఎక్స్ ఖాతాను నిలిపివేసిన రెండు రోజుల తర్వాత, అభిజీత్ 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' అనే కొత్త అకౌంట్ ఓపెన్ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన అకౌంట్లు అన్నీ హ్యాక్ లేదా డౌన్ కావడం గమనార్హం. ఆ క్యాంపెయిన్ ఎఫెక్టేనా విద్యా వ్యవస్థలోని లోపాలను, తప్పులను తూర్పారబట్టిన కాక్రాచ్ జనతా పార్టీ, నీట్-యూజీ 2026 పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని శుక్రవారం ఒక క్యాంపెయిన్ మొదలుపెట్టింది. దీనితో తనను చంపేస్తామంటూ బెదిరింపులు వస్తున్నాయని అభిజీత్ దిప్కే ఆరోపించారు. అంతేకాదు సదరు బెదిరింపులకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌లను కూడా ఎక్స్ వేదికగా చూపించారు. "కాక్రోచ్ జనతా పార్టీపై అణిచివేత మొదలైంది. మా అధికారిక ఇన్‌స్టాగ్రామ్ పేజీ హ్యాక్ అయ్యింది. చివరకి నా వ్యక్తిగత ఇన్‌స్టాగ్రామ్ ఖాతా కూడా హ్యాక్ చేశారు. మా ఎక్స్ (ట్విట్టర్) అకౌంటను నిలిపివేశారు. మేము పెట్టిన బ్యాకప్ అకౌంట్?ను కూడా తీసేశారు. సీజేపీ వెబ్‌సైట్ కూడా ఇప్పుడు పనిచేయడం లేదు, దానిని తీసేశారు. అందువల్ల ప్రస్తుతం మా అకౌంట్లు ఏవీ మా చేతిలో లేవని దయచేసి గమనించండి. దీని తర్వాత మా పేరుతో వచ్చే ఏ పోస్టును కూడా కాక్రోచ్ జనతా పార్టీ అధికారిక ప్రకట నగా నమ్మకండి. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధా న్‌కు వ్యతిరేకంగా తాము చేసిన క్యాంపెయిన్ వల్లే నాపై ఈ చర్యలు తీసుకుంటున్నారు."- అభిజీత్ దిప్కే, కాక్రోచ్ జనతా పార్టీ అకౌంట్ హోల్డర్మంత్రిపై చర్యలు తీసుకోవాల్సిందే! నీట్ పరీక్ష పేపర్ లీకేజీ విషయంలో కేంద్ర విద్యా శాఖ మంత్రిపై తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అభిజీత్ డిమాండ్ చేశారు. 'నీట్ పేపర్ లీక్ విషయంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం ఫెయిల్ అవ్వడం వల్ల ప్రాణాలు కోల్పోయిన విద్యార్థి కోసం ఈ చర్యలు తప్పనిసరిగా తీసుకో వాలి. కానీ నేడు ఆ తప్పులను ప్రశ్నిం చినందుకు కాక్రోచ్ జనతా పార్టీపై యాక్షన్ తీసుకుంటున్నారు' అని ఆయన విమర్శించారు. ఎక్స్‌లో తమ ప్రధాన ఖాతాను మూసివేసిన వెంటనే, బ్యాకప్‌గా 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' అకౌంట్‌ను ఓపెన్ చేశారు. దీనిలో సీజేపీ ఒక పోస్టు చేసింది. అందులో కేవలం వారం రోజుల్లోనే 10 లక్షల మంది సభ్యులు తమ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ అయ్యారని సీజేపీ తెలిపింది.



# రిజర్వేషన్లతో కొందరికే లబ్ధి !



స్వాతంత్య్రం లభించి 80ఏళ్లకు చేరువలో ఉన్నాం. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ప్రజలు త్యాగాలు చేస్తుంటే కొందరు ఫలితాలు అనుభవిస్తున్నారు. ముఖ్యంగా భారతదేశంలో రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు అనుభవిస్తున్న లగ్జరీ జీవితం అంతా ఇంతా కాదు. ఒక్కసారి ఎమ్మెల్యే, ఎంపి అయితే చాలు..జీవితాంతం సుఖంగా బతికేయవచ్చన పరిస్థితి ఏర్పడింది. పేరుకే ప్రజాస్వామ్యం కానీ.. అదృష్టమంతా ప్రజాప్రతినిధులదే. అధికారాన్ని గుప్పిట్లో పెట్టుకుని ప్రజలను ఓట్లేసే పురుగుల్లా చూస్తున్నారు. కొన్ని తాయిలాలు ప్రకటించి, మొత్తం అధికారం, ఆర్థిక స్వేచ్ఛ వారు అనుభవిస్తున్నారు. అందుకే ప్రజల్లో నివురుగప్పిన నిప్పులా ఉన్న ఆగ్రహం అప్పుడప్పుడు కట్టలు తెంచుకుంటోంది. ఒక్కోసారి చిన్న సమస్యగా ఉన్న వ్యవహారం పెద్ద ఎత్తున ఉవ్వెత్తున ఎగిసి పడుతోంది. ఇటీవల కాక్రోచ్ జనతా పార్టీ ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవాలి. ప్రజల్లో ఏమూలో దాగివున్న ఆగ్రహం ఇలా బయటకు వస్తోంది. వివిధ రూపాల్లో ఉన్న వ్యతిరేకత ఒక్కటైతే రాజకీయ పార్టీల నేతలు తట్టుకోవడం కష్టం. అనేక దేశాల్లో ఇలాగే ప్రజాగ్రహం కట్టలు తెంచుకున్న సంగతి చూశాం. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక, వెనిజులా తదితర దేశాల్లో ప్రజల ఆగ్రం ఎలా పరిణమించిందో చూశాం. అందువల్ల పాలకులు ప్రజాసంక్షేమం కోరి నిర్ణయాలు తీసుకోవాలి. వాటిని ఆచరణలో పెట్టాలి. నిరంతరం సమస్యలతో పోరాడుతున్న ప్రజలను పట్టించుకోవాలి. తమ సుఖం కాదు..ప్రజల సంక్షేమం ముఖ్యమని గమనించాలి. ధాన్యం కొనుగోలల్లు కావచ్చు, ఫీజుల మోత కావచ్చు...నిరుద్యోగం కావచ్చు...ఇలా అనేక సమస్యలపై ప్రజల్లో ఆందోళనలు గూడుకట్టుకుని ఉన్నాయి. అంఉదకే తరతరాలుగా అధికారంలో తామే ఉండాలన్న కుటిల రాజకీయాలు మానాలి. ఇకపోతే తాజాగా సుప్రీం ధర్మాసనం రిజర్వేషన్ల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. దీనిపై చర్చ జరగాలి. చట్టసభల్లో ఇలాంటి వాటిపై చర్చించాలి. కొందరే రిజర్వేషన్ల ఫలాలు అనుభవించడంపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. కొందరే వీటిని పదేపదే అనుభవించడం ద్వారా మిగతావారికి అడ్డుపడుతున్నారని అభిప్రాయపడింది. గతంలో సిజెఐగా పనిచేసిన బిఆర్ గవాయ్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. క్రిమీలేయర్ ఉండాలని ఆయన ఆనాడు అభిప్రాయ పడ్డారు. కొందరు రిజర్వేషన్లు అనుభవించాక, తమ కుటుంబంలోని వారంతా అదే రిజర్వేషన్ల మెట్లెక్కాలని చూస్తున్నారు. తాజాగా ఇప్పుడు సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఎందుకంటే ఇలా ర ఇజర్వేషన్లు పొందిన వారు రాజకీయంగా వారే స్థిరపడిపోతున్నారు. ఉన్నత శ్రేణి ఉద్యోగలు సాధించిన ఐఎఎస్, ఐపిఎస్‌లు కూడా తమ పిల్లకు రిజర్వేషన్లు పొందుతున్నారు. దీనినే సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులై, ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది. ఇది చర్చించాలి. లేకుంటే ప్రజల్లో ఇలాంటి వ్యత్యాసాలపైనా వ్యతిరేకత వస్తుంది. ఎక్కడో ఒకచోట దీనికి చెక్ పెట్టాలి. రిజర్వేషన్లు ఎల్లకాలం కాదన్న నిజం బయటకు రావాలి. అవసరమైతే చట్టం చేయాలి. వెనుకబడిన వర్గాల్లోని 'క్రీమీలేయర్' పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై దాఖలైన పిటిషన్లను విచారించిన సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక స్థాయి లభిస్తుందని పేర్కొన్నారు. 'రిజర్వేషన్ల ద్వారా ఒకసారి ఉన్నత స్థాయికి చేరుకున్నాక కూడా, మళ్లీ వారి పిల్లల కోసం రిజర్వేషన్ కోటాను ఆశించడం సరికాదన్నారు. ఇలాగైతే మనం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉందని వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండవచ్చని.. కానీ, రిజర్వేషన్ల ప్రయోజనం పొంది తల్లిదండ్రులు ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత అవసరమని కోర్టు స్పష్టం చేసింది. ఒకే కుటుంబంలో ఉన్నత వర్గాలే అన్ని అవకాశాలను చేజిక్కించుకుంటే, అదే వర్గంలోని అత్యంత వెనుకబడిన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొందరికే పరిమితం కాకుండా, సమాజంలో కిందిస్థాయిలో ఉన్న చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. రాజకీయంగా ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు పొందుతున్న వారు తమ కుటుంబాలకు కూడా రిజర్వేషన్ కోటాలో లబ్ది పొందుతున్నారు. ఒకే కుటుంబం నుంచి రిజర్వేషన్ల కోటాలో ఎన్నికై ఎమ్మెల్యేలు, ఎంపిలు అయి మంత్రి పదవులు అనుభవిస్తున్నారు. ఇలాంటి వారివల్ల పక్కన ఉన్నవారు ఎన్నటికీ రిజర్వేషన్లు పొందలేక పోతున్నారు. దీనిపై దేశవ్యాప్తం చర్చ జరగాలి. కాక్రోచ్ జనతాపార్టీ కూడా చర్చించాలి. వెనకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా ఉన్నత స్థితిలో ఉన్న కుటుంబాలకు చెందిన పిల్లలకు రిజర్వేషన్లు ఎందుకని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. అలాంటి వారు కూడా రిజర్వేషన్లు కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. కర్ణాటకకు చెందిన ఓ వ్యక్తి తల్లిదండ్రులిద్దరూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అయినందున క్రీమీలేయర్ కిందకు వస్తారని.. రిజర్వేషన్ వర్తించదంటూ ఆ రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చింది. దాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై శుక్రవారం జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా రిజర్వేషన్లపై కీలక వ్యాఖ్యలు చేసింది. ఇప్పుడు రాజకీయాల్లోనూ రిజర్వేషన్లపై చర్చించాలి. అప్పుడే మిగతా వారికి రిజర్వేషన్ ఫలాలు దక్కుతాయి.

## పశ్చిమాసియాలో సడలని ఉద్రిక్త పరిస్థితులు

**ఇరాన్‌పై దాడులకు అమెరికా సన్నద్ధమైనట్లుగా వార్తలు**

**తమ గగన తలాన్ని మూసేస్తూ ఇరాన్ ఆదేశాలు**

**టెహ్రాన్,మే23:** పశ్చిమాసియాలో పరిస్థితులు ఎప్పటికప్పుడు మారిపోతున్నాయి. ఓవైపు చర్చలు కొనసాగుతు ండగానే.. ఇరాన్‌పై మరోసారి దాడికి దిగేందుకు అమెరికా సన్నద్ధమవుతుందంటూ వార్తలు వెలువడ్డాయి. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ తన గగనతలాన్ని మూసివేసింది. దేశంలోని పశ్చిమ ప్రాంతం వైపున్న గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ఇరాన్ పౌర విమానయాన సంస్థ విమానయాన సిబ్బందికి నోటమ్ జారీ చేసింది. ఈనెల 25 వరకు అన్ని విమానాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు తెలిపింది. ఈ నోటమ్ జారీ చేసే సమయంలో ఖతార్ ప్రభుత్వానికి చెందిన ఓ వీఐపీ విమానం ఇరాన్ గగనతలాన్ని దాటింది. ఆ విమానం శాంతి ఒప్పందానికి సంబంధించిన చర్చల కోసం టెహ్రాన్‌కు వచ్చిన ఖతార్ ప్రతినిధి బృందానికి చెందినదిగా తెలుస్తోంది. ఇక, అమెరికా- ఇరాన్ మధ్య చర్చలు తుది దశకు చేరుకున్నాయని, ఒప్పందానికి సంబంధించిన చాలా అంశాల్లో ఇరుదేశాల మధ్య సయోధ్య కుదిరినట్లు తెలుస్తోంది. దీంతో ఏ క్షణమైనా ఒప్పంద ప్రకటన వెలువడే అవకాశముంది. అదే సమయంలో ఈ దౌత్య ప్రయత్నాలు చివరి నిమిషంలో విఫలమైతే.. టెహ్రాన్‌పై మళ్లీ దాడులు చేసే విషయాన్ని అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో ఇరాన్ కూడా తన గగనతలాన్ని మూసివేయడంతో.. పశ్చిమాసియాలో ఏ క్షణాన ఏం జరుగుతుందోననే భయాందోళనలు నెలకొన్నాయి. అమెరికా మరోసారి దాడులకు సిద్ధం అవుతోందన్న వార్తల నేపథ్యంలో ఇరాన్ ఇలా అప్రమత్తమైంది. ఈ పరిణామంతో గల్ఫ్‌లో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. యూఎస్ మరోసారి యుద్ధాన్ని ప్రారంభించిన పక్షంలో దీటుగా ఎదుర్కొనేందుకు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్, ఇతర సాయుధ దళాలు సిద్ధమవుతున్నట్టు ఇరాన్ వార్తా సంస్థ తస్నిమ్ ఒక కథనాన్ని ప్రచురించింది. అమెరికా ఆస్తులకు నష్టం కలిగేలా, ప్రయోజనాలు దెబ్బతినేలా దాడులకు ప్రణాళికలను ఇరాన్ మిలిటరీ సిద్ధం చేసినట్టు సమాచారం. ఈ వారాంతాన్ని న్యూజెర్సీలో గడపాల్సిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చివరి నిమిషంలో తన ప్లాన్స్‌ను అకస్మాత్తుగా రద్దు చేసుకుని రాజధాని వాషింగ్టన్‌కు తిరిగొచ్చారు. దీంతో, పశ్చిమాసియాలో మళ్లీ ఘర్షణలు మొదలవుతాయన్న వార్తలు మీడియాలో వెలువడ్డాయి. ఈ వారాంతంలో మెమోరియల్ డే వేడుకల్లో పాల్గొనాల్సిన అమెరికా నిఘా సంస్థల సీనియర్ అధికారులు కూడా తమ ప్రణాళికలను రద్దు చేసుకుని వాషింగ్టన్‌కు తిరిగొచ్చేశారు. రాబోయే 24 గంటల్లో దౌత్యపరమైన పురోగతి లేని పక్షంలో దాడులు మొదలుపెట్టేందుకు ట్రంప్ కూడా సుముఖంగానే ఉన్నట్టు స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. పరిస్థితులు అంతకంతకూ ఉద్రిక్తంగా మారుతున్నా తెరవెనుక దౌత్యమార్గాల్లో ప్రయత్నాలు ముమ్మర స్థాయిలో జరుగుతున్నట్టు కూడా తెలుస్తోంది. చర్చల్లో కొంత పురోగతి కనిపించిందని విశ్వసనీయ వర్గాలు చెప్పినట్టు తస్నిమ్ వార్తా సంస్థ పేర్కొంది.



## కుమారుడు ట్రంప్ జూనియర్ వివాహం



### ప్రస్తుత పరిస్థితుల్లో హాజరు కాలేనన్న ట్రంప్

వాషింగ్టన్,మే23: ఇరాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో జరగనున్న తన పెద్ద కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ వివాహానికి తాను హాజరుకాక పోవచ్చని పేర్కొన్నారు. ఆ వేడుకకు హాజరైనా.. హాజరుకాకపోయినా తప్పుడు వార్తలతో తనను చంపేస్తారని చమత్కరించారు. అందుకే వివాహానికి హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని.. అయితే ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలు, భద్రతాపరమైన ఆందోళనల నేపథ్యంలో అది కష్టంగా మారే అవకాశం ఉందని తెలిపారు. 48 ఏళ్ల డొనాల్డ్ ట్రంప్ జూనియర్ ఈ వారాంతంలో తన ప్రియురాలు బెట్టినా ఆండర్సన్‌ను వివాహం చేసుకోనున్నారు. ఈ వేడుక బహమాస్‌లో జరగనుంది. భద్రతా కారణాల దృష్ట్యా ఈ వివాహానికి సన్నిహితులను మాత్రమే ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ట్రంప్ జూనియర్ 2005లో వెనెసాను వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత వీరి మధ్య విభేదాలు రావడంతో 13 ఏళ్ల తమ వైవాహిక బంధానికి స్వస్తి పలుకుతూ 2018లో విడాకులు తీసుకున్నారు. వీరికి ఐదుగురు సంతానం. 2020లో ట్రంప్ జూనియర్‌కు ఫాక్స్‌న్యూస్ మాజీ హోస్ట్ కింబర్లీతో నిశ్చితార్థం జరగ్గా.. తర్వాత దానిని రద్దు చేసుకున్నారు. అనంతరం మోడల్, సామాజికవేత్త అయిన బెట్టినా ఆండర్సన్‌తో ట్రంప్ జూనియర్ గతేడాది ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు.

## బెంగుళూరులో కాక్రోచ్ జనతా పార్టీ

**నేడు మానవహారం అంటూ వెలసిన పోస్టర్లు**

**అలాంటిదేమీ లేదంటూ పోలీసుల కొట్టివేత**

**బెంగళూరు,మే23:** సోషల్ మీడియాలో సంచలనం సృష్టించిన 'బొద్దింకల జనతా పార్టీ' పేరుతో మే 24న బెంగళూరులో మానవహారం నిర్వహించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. 'బొద్దింకల జనతా పార్టీ కర్ణాటక' పేరుతో విడుదలైన పోస్టర్‌లో టౌన్ హాల్ సమీపంలో శాంతియుత మానవహారం చేపడతామని పేర్కొన్నారు. 'బొద్దింకల శక్తి ఆన్‌లైన్‌లోనే కాదు, వీధుల్లో కూడా ఉంది' అని పోస్టర్‌లో పేర్కొనడం చర్చనీయాంశమైంది. అయితే ఈ కార్యక్రమానికి ఎలాంటి అనుమతి ఇవ్వలేదని బెంగళూరు పోలీసులు స్పష్టం చేశారు. మానవహారం నిర్వహించేందుకు ఏ వ్యక్తి, సంస్థ లేదా రాజకీయ పార్టీ నుంచి ఇప్పటివరకు దరఖాస్తు రాలేదని తెలిపారు. టౌన్ హాల్ పరిసరాల్లో అనుమతి లేకుండా గుమికూడవద్దని, సోషల్ మీడియాలో ఈ కార్యక్రమానికి సంబంధించిన సందేశాలను షేర్ చేయవద్దని హెచ్చరించారు. నిరుద్యోగ యువతను బొద్దింకలతో పోలుస్తూ ప్రధాన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలపై వ్యంగ్యంగా స్పందిస్తూ 'బొద్దింకల జనతా పార్టీ' పేరుతో సోషల్ మీడియాలో ప్రచారం ప్రారంభమైంది. ఈ పేరుతో ప్రారంభమైన ఎక్స్ ఖాతా కొద్ది రోజుల్లోనే వైరల్‌గా మారింది.

అనంతరం ఆ ఖాతా నిలిపివేయబడినప్పటికీ, ఇన్‌స్టాగ్రామ్‌లో సీజేపీకి భారీ స్థాయిలో ఆదరణ లభించింది. కొద్ది రోజుల్లోనే సీజేపీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా 1.85 కోట్ల ఫాలోవర్లను సంపాదించి, ప్రధాన రాజకీయ పార్టీల అధికారిక పేజీలను అధిగమించింది. పుణెకు చెందిన అభిజీత్ దీప్కే అనే యువకుడు ఈ ఖాతాను ప్రారంభించారు. ఖాతా నిలిపివేసిన తరువాత తనకు ప్రాణహాని బెదిరింపులు వస్తున్నాయని ఆయన తెలిపారు.



# సత్యనారాయణ వ్రతం- ఈ నియమాలు పాటిస్తే అష్టైశ్వర్యాలు ఖాయం!



సాధారణంగా కొత్తగా పెళ్లైన వధూవరులచేత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని చేయించడం సంప్రదాయం. అలాగే నూతన గృహప్రవేశం సమయంలో కూడా సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకోవడం ఆచారం. అలా కాకుండా ఒక నియమం ప్రకారం ప్రతి మాసంలో వచ్చే పౌర్ణమి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరిస్తే అనేక కష్టనష్టాల నుంచి ఉపశమనం లభిస్తుందని శాస్త్రవచనం. ఈ కథనంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత విశిష్టతను తెలుసుకుందాం.

**అన్ని సమస్యలకు ఒకటే పరిష్కారం**

జీవితంలో ఎంత ప్రయత్నించినా ఎదుగుదల లేకపోవడం, ఆర్థిక సమస్యలు, తలపెట్టిన పనుల్లో ఆటంకాలు, వివాహ ప్రయత్నాలు కలిసి రాకపోవడం, అనారోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు, ఆస్థి తగాదాలు, కోర్టు సమస్యలు ఇలా సమస్య ఏదైనా దానికి పరిష్కారం ఒక్కటే అని పురాణాలు చెబుతున్నాయి. అదే శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం. ప్రతి మాసంలో పౌర్ణమి తిథి వస్తుంది. 'శ్రీ సత్యనారాయణ స్వామి' వ్రతాన్ని పౌర్ణమి రోజున ఆచరించడం వల్ల విశేషమైన ఫలితాలు కలుగుతాయనేది మహర్షుల మాట. మరి ఈ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఎలా ఆచరించాలి? ఎన్ని మాసాలు ఆచరించాలి అనే విషయాలు ఇప్పుడు చూద్దాం.

**సత్యనారాయణ స్వామి వ్రతం ఎప్పుడు ప్రారంభించాలి?**

ప్రతి మాసంలో పౌర్ణమి తిథి వచ్చినప్పటికీ ఒక నియమానుసారం ఏడాది పాటు ప్రతి పౌర్ణమికి సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించాలనుకునే వారు వైశాఖ శుద్ధ పౌర్ణమి నుంచి ప్రారంభించడం మంచిది. మే 1, శుక్రవారం వైశాఖ శుద్ధ పౌర్ణమి కాబట్టి ఈ రోజు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించడం సకల శుభప్రదమని స్కంద పురాణంలో వివరించి ఉంది.

**సత్యనారాయణ స్వామి వ్రత విశిష్టత**

శ్రీ మహావిష్ణువును సత్య స్వరూపుడిగా ఆరాధించే అత్యంత పవిత్రమైన పూజ శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం. ఈ వ్రతం ఆచరించడం వల్ల కుటుంబంలో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, ఆరోగ్య సిద్ధి కలుగుతాయని, సత్యం పలికే అలవాటు పెరుగుతుందని నమ్మకం. ముఖ్యంగా నూతన గృహప్రవేశం, వివాహం, ఇతర శుభకార్యాల సమయంలో ఈ వ్రతం చేయడం హిందూ సాంప్రదాయంలో చాలా విశిష్టమైనది. ముఖ్యంగా వైశాఖ పౌర్ణమి, కార్తీక పౌర్ణమి, మాఘ పౌర్ణమి రోజుల్లో సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరిస్తే ఇతర మాసాల్లో పున్నమి రోజుల్లో చేసిన దానికన్నా కోటిరెట్ల అధిక ఫలం లభిస్తుందని మహర్షులు చెబుతారు.

**సత్యమే దైవం**

సత్యనారాయణ స్వామి వ్రతం సత్యం, ధర్మంయొక్క ప్రాముఖ్యతను తెలుపుతుంది. "సత్యమేవ జయతే" అన్న వేద వాక్యానికి అనుగుణంగా, సత్యాన్ని ఆశ్రయించడం ద్వారా సకల శుభాలు కలుగుతాయనే సందేశాన్ని ఈ వ్రతం అందిస్తుంది.

**అష్టైశ్వర్య సిద్ధి**

ప్రతి పౌర్ణమికి ఇంట్లో సత్యనారాయణ వ్రతం చేసుకోవడం వల్ల ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, శ్రేయస్సు పొందుతారని పురాణాలు చెబుతున్నాయి.

**కష్టాలు తొలగిపోవడం**

సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఒక ఏడాది పాటు ప్రతి మాసంలో వచ్చే పున్నమి రోజు ఆచరించడం ద్వారా జీవితంలో ఎదురయ్యే అడ్డంకులు, కష్టాలు, దరిద్రం తొలగిపోతాయని, భగవంతుని అనుగ్రహం లభిస్తుందని విశ్వాసం.

***వ్రత విధానం***

సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించడానికి ముందుగా ఒక పీటపై బియ్యం పోసి దానిపై శ్రీ సత్యనారాయణ స్వామి చిత్రపటాన్ని ప్రతిష్టించుకోవాలి. ముందుగా దీపారాధన చేసి పసుపు గణపతిని పూజించాలి. అనంతరం అష్టోత్తర శతనామాలతో సత్యనారాయణుని పూజించాలి.

**కథా శ్రవణం**

సత్యనారాయణ స్వామి వ్రతంలో ముఖ్యమైన అంశం కథా శ్రవణం. ఈ వ్రతంలో మొత్తం 5 కథలు ఉంటాయి. ఈ కథలన్నీ సత్యాన్ని పాటించడం ఎంత గొప్పదో వివరిస్తాయి. భగవంతునికైనా సరే ఇచ్చిన మాట తప్పకూడదన్న సత్యాన్ని చెబుతూ, మాట తప్పితే ఎలాంటి పరిణామాలు ఉంటాయో వ్రతమాహత్యం తెలుపుతుంది. వ్రతంలో భాగంగా భక్తిశ్రద్ధలతో ఈ 5 కథలు వినాలి. సత్యం, రుజువర్తనం ద్వారా సకల శుభాలు, ఐశ్వర్యాలు ఎలా పొందవచ్చో ఈ కథలు మనకు తెలుపుతాయి.

**ప్రసాద మహత్యం**

సత్యనారాయణ స్వామి వ్రతానికి ఎంత మహత్యం ఉందో, ఈ వ్రతంలో స్వామికి నివేదించే ప్రసాదానికి కూడా అంతే మహిమ ఉంది. అసలు సత్యనారాయణ స్వామి వ్రతం మొత్తం చేసుకుని ప్రసాదం స్వీకరించక పోవడం కానీ, ప్రసాదాన్ని చులకన చేయడం కానీ చేస్తే ఎలాంటి అనర్థాలు కలుగుతాయో వ్రత కథలో వివరించి ఉంటుంది. రవ్వ, పంచదారాలతో చేసే శ్రీ సత్యనారాయణ స్వామి ప్రసాదం రుచి శుచిలోనే కాదు మహిమలో కూడా ఉన్నతమైనది. అందుకే సత్యనారాయణ స్వామి ప్రసాదాన్ని అడిగి మరీ తీసుకోవాలి శాస్త్రం చెబుతోంది.సత్యనారాయణ స్వామి వ్రతం కేవలం ఒక పూజ మాత్రమే కాదు, సత్యాన్ని ఆచరిస్తూ, కష్టాలను తొలగించమని భగవంతుని శరణు వేడుకుంటూ, మానసిక ప్రశాంతతను పొందే అద్భుతమైన మార్గం. అందువలన పౌర్ణమి రోజున సత్యనారాయణ స్వామి వ్రతాన్ని చేసుకునే అవకాశాన్ని వదులుకోకూడదు.ఈ పౌర్ణమి రోజు మనం కూడా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరిద్దాం. సకల శుభాలు పొందుదాం. ఓం శ్రీ సత్యనారాయణ స్వామినే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# రోజ్‌మేరీ వల్ల ఉపయోగాలెన్నో - బొద్దింకలు పారిపోతాయట!



వంటలకు కమ్మని సువాసన, అమోఘమైన రుచిని అందించే ఆకుకూరలనగానే పుదీనా, కొత్తిమీర, మెంతి ఇవే గుర్తొస్తాయి. అయితే, రోజ్?మేరీలో కూడా ఈ గుణాలన్నీ ఉన్నాయంటున్నారు నిపుణులు. అందుకే, కొంతమంది ఈ మొక్క ఆకుల్ని కొత్తిమీరకు బదులుగా వాడుతుంటారని తెలియజేస్తున్నారు. అందుకే, ఇది కిచెన్ గార్డెన్?లోనూ ఓ భాగమైందట. అయితే, ఇలా వంటకాలకు రుచిని అందించడమే కాదు, దీనివల్ల ఇంట్లో, పెరట్లో బోలెడన్ని ఉపయోగాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!చీడపీడల నివారణ : బాల్కనీ, పెరట్లో పెంచే కాయగూర మొక్కలకు చీడపీడల బెడద ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యను దూరం చేసుకోవాలంటే ఈ మొక్కలకు దగ్గర్లో రోజ్?మేరీ మొక్కని నాటాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఎందుకంటే, ఈ మొక్క వాసన మనకు పరిమళ భరితంగా అనిపిస్తుందట. కానీ, చీడపీడలకు కారణమయ్యే క్రిములు, పురుగులు ఈ వాసనను భరించలేవని అంటున్నారు. అందుకే, కాయగూరల మొక్కలకు దగ్గర్లో అక్కడక్కడా వీటిని నాటడం వల్ల మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు. వార్డ్?రోబ్ మూలల్లో : వార్డ్?రోబ్స్?లో చేరిన సిల్వర్ ఫిష్ వంటి చిన్నచిన్న పురుగులను తరిమికొట్టడంలోనూ రోజ్?మేరీ చక్కగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం ఎండిపోయిన రోజ్‌మేరీ ఆకుల్ని వార్డ్‌రోబ్ మూలల్లో ఉంచడం మేలని సూచిస్తున్నారు.తేనెతో నిగనిగలాడే చర్మం – తాజాదనంతో పాటు మొటిమలు, మచ్చలు మాయంక్రిమి సంహారిణిగా : రోజ్?మేరీలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు అధికంగా ఉంటాయి. కొద్దిగా వైట్ వినెగర్‌లో కొన్ని నిమ్మతొక్కలు, కొన్ని రోజ్‌మేరీ ఆకుల్ని వేసి కాసేపు మరిగించాలి. ఈ మిశ్రమాన్ని చల్లారాక స్ప్రే బాటిల్?లో పోసుకోవాలని చెబుతున్నారు. ఇది సహజసిద్ధమైన క్రిమి సంహారిణిగా పనిచేస్తుందని పేర్కొంటున్నారు. దీంతో ఆయా ఉపరితల ఏదైనా అత్యవసర నూనె కూడా కలుపుకోవచ్చని వివరిస్తున్నారు.బొద్దింకలు పారిపోతాయి : చాలామంది ల ఏదైనా అత్యవసర నూనె కూడా కలుపుకోవచ్చని వివరిస్తున్నారు.బొద్దింకలు పారిపోతాయి : చాలామంది ఇళ్లలో బొద్దింకల బెడద ఎక్కువగా ఉంటుంది. దీని నుంచి విముక్తి పొందాలంటే ఎండబెట్టిన రోజ్?మేరీ ఆకుల్ని ఇళ్లలో బొద్దింకల బెడద ఎక్కువగా ఉంటుంది. దీని నుంచి విముక్తి పొందాలంటే ఎండబెట్టిన రోజ్?మేరీ ఆకుల్ని ేస్తున్నారు. కావాలంటే సువాసన కోసం ఇందులో కొన్ని చుక్కల ఏదైనా అత్యవసర నూనె కూడా కలుపుకోవచ్చని వివరిస్తున్నారు.బొద్దింకలు పారిపోతాయి : చాలామంది ఇళ్లలో బొద్దింకల బెడద ఎక్కువగా ఉంటుంది. దీని నుంచి విముక్తి పొందాలంటే ఎండబెట్టిన రోజ్?మేరీ ఆకుల్ని ఇంట్లో అక్కడక్కడా ఉంచాలంటున్నారు. దీనివల్ల మంచి ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు. అలంకరణ కోసం : పండగలు, ప్రత్యేక సందర్భాల్లో ఇంటి అలంకరణ కోసం కూడా రోజ్‌మేరీ ఆకుల్ని ఉపయోగించుకోవచ్చని నిపుణులు ఇంటి గుమ్మాలు, పూజా మండపాన్ని డెకరేట్ చేసుకోవచ్చని అంటున్నారు.ఇల్లంతా పరిమళ భరితంగా : నీళ్లు, నిమ్మరసం, రోజ్?మేరీ ఆకులు.. ఈ మూడింటినీ కొద్ది మోతాదుల్లో తీసుకొని నిపుణులు. ఈ క్రమంలో వెలువడే వాయువుల వల్ల ఇల్లంతా పరిమళ భరితంగా మారుతుందని చెబుతున్నారు. ఇలా ఇంటిని సువాసన భరితం చేయడంలోనూ రోజ్?మేరీ కీలక పాత్ర పోషిస్తుందని వివరిస్తున్నారు. పర్యావరణ హితంగా : రోజ్?మేరీ ఆకుల్ని ఎండబెట్టి పొడిచేసి రూపొందించే హెర్బల్ శాషేలు, ఎండిన ఆకులు నింపిన గాజు జార్స్ మొదలైన వాటిని బహుమతులుగా కూడా అందించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రయత్నం పర్యావరణ హితంగానూ ఉంటుందని అంటున్నారు.

# మత్స్య రూపంలో దర్శనమిచ్చే నేతి వెంకన్న స్వామి- ఒక్కసారి దర్శిస్తే మనోభీష్టం నెరవేరడం ఖాయం!



గుంటూరు జిల్లా పల్నాడు ప్రాంతంలో వెలసిన దేవరంపాడు నేతి వెంకన్న స్వామి ఆలయం ప్రసిద్ధి చెందిన అతి పురాతనమైన ఆలయం. ఈ జిల్లాలో కోటప్పకొండ తర్వాత ఇదే అతి ప్రసిద్ధి చెందిన ఆలయం. ఈ ఆలయంలో ప్రధాన దైవం వేంకటేశ్వర స్వామి మత్స్య రూపంలో దర్శనమివ్వడం విశేషం. ఈ కథనంలో నేతి వెంకన్న స్వామి ఆలయ విశేషాలు తెలుసుకుందాం.

**నేతి వెంకన్న స్వామి ఆలయం ఎక్కడుంది?**

గుంటూరు జిల్లా పల్నాడులో రాజుపాలెం మండలం, కొండమోడు గ్రామానికి సుమారు 1.5 కిలోమీటర్ల దూరంలో దేవరంపాడు గనేతి వెంకన్న స్వామి ఆలయం వేంచేసి ఉంది.

**నేతి వెంకన్న స్వామి పేరు ఎలా వచ్చింది?**

ఈ ప్రాంతవాసులు వేంకటేశ్వర స్వామి విశిష్ఠ దైవమని విశ్వసిస్తారు. నేతి వెంకన్న క్షేత్రంలో స్వామికి పాడి పశువులు ఈనిన తర్వాత మొదట వచ్చిన వెన్నతో అభిషేకించడం ఆనవాయితీ! అందుకే ఇక్కడ స్వామిని నేతి వెంకన్న అంటారు. ఈ ప్రాంతంలో నివసించే వారందరు వారింట్లో పశువులు ఈనిన తర్వాత మొదట కవ్వం పెట్టగానే మూడు పూటలు కానీ, ఐదు పూటలు కానీ మీదు కట్టిన వెన్నను తెచ్చి స్వామికి సమర్పిస్తారు. అలాగే ఆలయ ప్రాంగణంలో స్వామివారికి పొంగళ్లు పొంగించి తరువాత స్వామి వారి ఆలయం చుట్టూ పశువులను నెయ్యి, బియ్యం, పప్పు, బెల్లం మొదలైనవి స్వామికి భక్తితో సమర్పిస్తారు.

**కలశం గోపురం లేని ఏకైక వేంకటేశ్వరుడు**

పల్నాటి తిరుమలగా ఖ్యాతి చెందిన నేతి వెంకన్న క్షేత్రం చరిత్ర పరిశీలిస్తే చాలా ఆసక్తికరంగా ఉంటుంది. స్వయంభువుగా వెలసిన ఈ స్వామి గర్భాలయానికి పైకప్పు నిర్మించాలని ఎంతో మంది అనేక సార్లు ప్రయత్నించి విఫలమయ్యారు. గోపురం నిర్మించే సమయంలో మధ్యలో పడిపోతూ ఉండటం వలన స్వామికి అలానే ఉండడం ఇష్టమని వారు ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. అందుకే స్వామి వారి గర్భాలయానికి నేటికీ పైకప్పు ఉండదు. లోకంలో ఎక్కడలేని విధంగా కలశం, గోపురం లేని వేంకటేశుడు కేవలం దేవంవిఫలమయ్యారు. గోపురం నిర్మించే సమయంలో మధ్యలో పడిపోతూ ఉండటం వలన స్వామికి అలానే ఉండడం ఇష్టమని వారు ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. అందుకే స్వామి వారి గర్భాలయానికి నేటికీ పైకప్పు ంపాడులోనే కనిపించడం విచిత్రం. పైకప్పు లేకప్వామికి అలానే ఉండడం ఇష్టమని వారు ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. అందుకే సోవడం చేత మధ్యాహ్న సమయంలో వెంకన్న శిరస్సును సూర్యకిరణాలు తాకడం విశేషం. ఈ సమయంలో ఎండవేడికి స్వామి విగ్రహానికి అలంకరించిన వెన్న కరిగి నెయ్యిలా మారి, ఆ నేతిలో శ్రీవారు మత్స్య విశేషం. ఈ సమయంలో ఎండవేడికి స్వామి రూపంలో జలకాలాడుతున్నట్లు దర్శనమివ్వడం విశేషం.

**పల్నాటి తిరుమలగా వినుతికెక్కిన నేతి వెంకన్న క్షేత్రం**

దేవరంపాడు నేతి వెంకన్న గర్భాలయంలో వెలసిన విగ్రహానికి వెనుక వైపు తిరుమల తిరుపతి దేవస్థానం నుంవెలసిన విగ్రహానికి వెనుక వైపు తిరుమల చి తయారు చేయించి తెప్పించిన శ్రీ వేంకటేశ్వర స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ స్వామిని దర్శిస్తే సాక్షాత్తు తిరుమల శ్రీనివాసుని దర్శించినట్లే అని విశ్వాసం. అందుకే ఈ క్షేత్రం పల్నాటి తిరుమలగా ప్రసిద్ధి చెందింది.

**తిరునాళ్లు**

ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసం మొదలైన మొదటి శనివారం రోజున నేతి వెంకన్న క్షేత్రంలో తిరునాళ్లు ప్రారంభం అవుతుంది. ఉగాది పండుగ రోజు జరిగే ప్రధాన ఉత్సవంతో తిరనాళ్లు ముగుస్తాయి. నేతి వెంకన్న స్వామిగా ప్రసిద్ధి గాంచిన మత్స్య రూపంలో ఉన్న దేవరంపాడు వేంకటేశ్వరుడు భక్తుల పాపాలను సుఖసంతోషాలు ప్రసాదిస్తాడని విశ్వాసం.

**ఎలా చేరుకోవాలి?**

ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు నుంచి దేవరంపాడు చేరుకోవడానికి ప్రత్యేక బస్సు సౌకర్యం ఉంది. ప్రతి శనివారం అదనపు బస్సులు కూడా నడుపుతారు. పిలిస్తే పలికే దైవంగా బవిశేషం. ఈ సమయంలో ఎండవేడికి స్వామి క్తులను అనుగ్రహిసున్న దేవరంపాడు నేతి వెంకన్న స్వామిని మనం కూడా దర్శిద్దాం. మన మనోభీష్టం నెరవేర్చుకుందాం. ఓం నమో వేంకటేశాయ!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి.న్ని ఎంత వరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# మారుతి కార్లు ప్రియం: జూన్ 2026 నుంచి రూ.30వేల వరకు రేట్ల పెంపు




భారతదేశపు అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి ఇండియా కస్టమర్లకు షాక్ ఇచ్చింది. జూన్ 2026 నుంచి తమ అన్ని మోడళ్ల కార్ల ధరలను గరిష్ఠంగా 30 వేల రూపాయల వరకు పెంచుతున్నట్లు గురువారం ప్రకటించింది. స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు సమర్పించిన రిపోర్ట్‌లో కంపెనీ ఈ మేరకు వెల్లడించింది. ముడిసరుకుల ధరలు, తయారీ ఖర్చుల భారీ పెరుగుదల కారణంగానే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని మారుతి పేర్కొంది.

"గత కొన్ని నెలలుగా ఖర్చుల భారాన్ని తగ్గించుకోవడానికి అనేక చర్యలు తీసుకున్నాం. అయినా ఖర్చులు విపరీతంగా పెరగడంతో, ఆ భారంలో కొంత భాగాన్ని కస్టమర్లపై వేయక తప్పడం లేదు. అయితే కస్టమర్లపై ఈ ప్రభావం కనిష్ఠ స్థాయిలోనే ఉండేలా మేం చూసుకుంటాం. ధర ఎంత పెరుగుతుందనేది మోడల్‌ను బట్టి ఉంటుంది" అని కంపెనీ తన రిపోర్ట్‌లో పేర్కొంది.ప్రస్తుతం మన భారత ఆటో మొబైల్ ఇండస్ట్రీలో చాలా వరకు కార్ల తయారీ సంస్థలు తమ మోడళ్ల ధరలను పెంచుతున్నాయి. ముడిరుకుల ధరలు, రవాణా ఖర్చులు, సప్లై చెయిన్‌లో ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు పెరగడమే ఇందుకు కారణం. ఈ తరుణంలోనే మారుతి నుంచి కూడా ఈ ప్రకటన వెలువడింది.

ఇంతకుముందు మహీంద్రా అండ్ మహీంద్రా కూడా తమ ాఖఎలు, కమర్షియల్ వెహికల్స్ ధరలు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఏప్రిల్ 6 నుంచి ఈ పెంపు అమల్లోకి వచ్చింది. పెరుగుతున్న ముడిసరుకు, నిర్వహణ వ్యయాలను కారణంగా చూపుతూ ధరలు గరిష్ఠంగా 2.5 శాతం వరకు పెరుగుతాయని, వివిధ మోడళ్లలో సగటున సుమారు 1.6 శాతం పెరుగుదల ఉంటుందని కంపెనీ తెలిపింది.ఇదిలా ఉండగా మారుతి సుజుకి ఇటీవలే తన 'మారుతి సుజుకి ఈకో' (జువఎశీ) శ్రేణిని సరికొత్త 'స్టార్ ఎడిషన్' ప్యాకేజీతో అప్‌డేట్ చేసింది. ఈ ప్యాకేజీ అసలు విలువ రూ. 37,000 అని, అయితే దీనిని ప్రస్తుతం రూ. 19,999 ప్రత్యేక ధరకే విక్రయిస్తున్నామని పేర్కొంది. ఇందులో కారు ఎక్స్?టీరియర్, ఇంటీరియర్? భాగాలకు సంబంధించిన మొత్తం 18 యాక్సెసరీలు లభిస్తాయి. ఈ కొత్త ప్యాకేజీ ధర, సాధారణ మారుతి ఈకో ధర కంటే కాస్త ఎక్కువగా ఉంది. దీని 5-సీట్ల ాజ వేరియంట్ ధర రూ. 5.54 లక్షలు (ఎక్స్-షోరూమ్) కాగా, 5-సీట్ల ాజ జచీ+ వెర్షన్ ధర రూ. 6.36 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ స్టార్ ఎడిషన్ ఎంపిక చేసిన మారుతి సుజుకి అరీనా డీలర్‌షిప్‌ల ద్వారా విక్రయించే అవకాశం ఉంది.

# సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పర్యటన



**సత్తుపల్లి, మే 23:**వేంసూరు గ్రామంలో సుమారు 200 మంది ఉపాధి హామీ కూలీలను స్థానిక చెరువు వద్ద ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కలుసుకున్నారు. గ్రామ సర్పంచ్ ఫక్రుద్దీన్, వేంసూరు తహసిల్దార్, ఎంపీడీఓలతో కలిసి ఆమె స్వయంగా కూలీలు పనిచేస్తున్న ప్రాంతానికి వెళ్లారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని, అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఉపాధి హామీ కూలీల పని విధానం, ఆరోగ్య సమస్యలు, బ్యాంక్ డబ్బుల చెల్లింపుల్లో ఎదురవుతున్న ఇబ్బందులను ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూలీలకు మెడికల్ కిట్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడంతో పాటు, వారికి స్వయంగా టిఫిన్ వడ్డించారు.?రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు, కొత్త పెన్షన్లను కాంగ్రెస్ ప్రభుత్వం అతి త్వరలోనే అందిస్తుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం వేంసూరు గ్రామంలో మోరంపూడి భాస్కరరావు సతీమణిని కలుసుకొని, ఆమె ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.
?ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, గ్రామ సర్పంచ్ ఫక్రుద్దీన్, ఎమ్మార్వో, ఎంపీడీఓ, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ సోమిరెడ్డి, వేంసూరు గ్రామ ఉపసర్పంచ్, సీనియర్ నాయకులు దుగ్గిరాల అశోక్, వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, కందుకూరు సొసైటీ చైర్మన్ గొర్ల సంజీవరెడ్డి, వేంసూరు మండలం మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, మహిళలు, యూత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దమ్మపేట ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**దమ్మపేట, మే 23 :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ఇటీవల వరంగల్ నుండి దమ్మపేటకు బదిలీపై వచ్చి దమ్మపేట ఎస్ ఐ గా బాధ్యతలు స్వీకరించిన బి రాజేష్ కుమార్,ను తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎండి వలీపాషా,సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప,మర్యాదపూర్వ కంగా కలిసి ఎస్ఐ రాజేష్ కుమార్,ను శాలవాతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు.

# చెన్నారావు సేవా కార్యక్రమానికి తిరుమలకుంటలో అపూర్వ స్పందన

**– 30 దైవాల ఘన ఊరేగింపుతో భక్తి పారవశ్యం**



**అశ్వారావుపేట, మే 23:**అశ్వారావుపేట మండలం తిరుమలకుంట గ్రామ పంచాయతీలో చెన్నారావు సేవా కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధల నడుమ ఘనం గా జరిగింది. గ్రామానికి చెందిన కోనా రోశయ్య, కోనాకళ్ల నాగయ్య, పామర్తి వెంకటరమణ, గొల్లపల్లి వెంకన్నబాబు.. గ్రామ ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొనగా, చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దీనికోసం గ్రామ యువత, మహిళలు, పెద్దలు సమిష్టిగా కృషి చేశారు.
ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన 30 దైవాల ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. డప్పు చప్పుళ్ళు, భక్తి గీతాలు, మంగళ హారతుల నడుమ దైవాలను గ్రామ వీధుల్లో ఘనంగా ఊరేగించారు. దైవాల ఊరేగింపు సాగుతుండగా భక్తులు భక్తిభావంతో నీళ్లు చల్లబోసి, కొబ్బరికాయలు కొట్టి, మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలోని ప్రతి వీధిలోనూ భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. సాయంత్రం వరకు కొనసాగిన ఈ ఊరేగింపులో మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
అనంతరం రాత్రి వాలీబాల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ఈ 30 దైవాలను ప్రతిష్ఠించి, సుమారు రెండు గంటలపాటు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై ఈ సేవలను తిలకించి పునీతులయ్యారు.
నాయకుల ఆర్థిక సాయం:ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల బీఆర్ఎస్ కీలక నాయకులు కాసాని చంద్రమోహన్, డా. భూక్యా ప్రసాద్ రావు సేవా కార్యక్రమ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ సంప్రదాయాలను యువత ముందుకు తీసుకెళ్తుండడం ఆనందంగా ఉందన్నారు. తమ వంతు సహాయంగా ఇద్దరు నేతలు చెరో రూ.5,000 చొప్పున ఆర్థిక సాయం అందజేసి మద్దతు ప్రకటించారు. అలాగే బిర్రం వెంకటేశ్వరరావు కార్యక్రమం కోసం బియ్యం విరాళంగా అందజేసి ఉదారత చాటుకున్నారు. గ్రామ ప్రజల ఐక్యత, భక్తి భావమే ఈ కార్యక్రమ విజయానికి కారణమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బొల్లుకొండ చెన్నారావు, సున్నం రామలక్ష్మయ్య, జుజ్జురి సత్యనారాయణ, పానుగంటి లక్ష్మణరావు, మాడి ముత్యాలరావు, మోడియం జగన్నాథం, కొనకళ్ల శ్రీనివాస్, మడకం ముత్యాలరావు, సిరిబోత్తుల సాంబయ్య, కొనకళ్ల రామలింగయ్య, పానుగంటి వీరభద్రం తదితరులతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధిచెక్కును అందజేసిన : చింతలపూడి ఎమ్మెల్యే



**మే 23: కామవరపు కోట :** మండలానికి చెందిన ములకాల శేషు కు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.80,833/–విలువైన చెక్కులను చింతలపూడి శాసనసభ్యులు,సొంగా రోషన్ కుమార్ వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు శాసనస భ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చోరీ కేసులో నిందితుడు అరెస్ట్.. బంగారం, వెండి వస్తువుల స్వాధీనం




**అశ్వాపురం మే 23:** అశ్వాపురం మండల ఎస్సీ కాలనీలో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించి ఒక నిందితుడిని అరెస్ట్ చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 10వ తేదీన ఎస్సీ కాలనీకి చెందిన నల్లగట్ల ప్రశాంత్ తన బంధువుల ఇంటికి వెళ్లిన సమయంలో అతని ఇంట్లో చోరీ జరిగినట్లు ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో ఎస్సీ కాలనీకి చెందిన రాగం అశోక్, ఇసంపల్లి జంపయ్యలు చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో నిందితుడు రాగం అశోక్‌ను అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 35 గ్రాముల బంగారు వస్తువులు, 206 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు ఇసంపల్లి జంపయ్య ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు ఊరికి వెళ్లే ముందు విలువైన వస్తువులను ఇళ్లలో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని, అలాగే ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు.

# రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధునిక టెక్నాలజీలను అందించాలి

- **మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలనే రైతులు సాగు చేయాలి.**
- **వ్యవసాయ వర్సిటీ విత్తన వారోత్సవాలు–2026 ప్రారంభించిన మంత్రి తుమ్మల**




**మే 23: రాజేంద్రనగర్ :**రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యా లయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. తొలుత మంత్రి, గత ఏడాది స్థాపించిన 'సెంటర్ ఫర్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీ'ని సందర్శించి, ఆధునిక డ్రోన్ల విని యోగంపై జరుగుతున్న పరిశోధనల గురించి తెలుసుకున్నారు. భవిష్యత్తులో వ్యవసాయ రంగంలో కూలీల సమస్య అధికమయ్యే అవకాశం ఉన్నందున డ్రోన్ల వినియోగం యొక్క ప్రాధాన్యతను ఆయన గుర్తుచేశారు. తదనుగుణంగా వ్యవసాయ విశ్వవి ద్యాలయం రూపొందించిన డ్రోన్ ఆధారిత వివిధ వ్యవసాయ విధానాలను మంత్రి అభినందించా రు.అ దేవిధంగా, ఇటీవల ఎస్బీఐ – సీఎస్ఆర్ నిధుల సాయంతో అభివృద్ధి చేసిన రోబోటిక్స్ మరియు సెన్సర్ బేస్డ్ ప్రయోగశాలను సందర్శించారు. ఇప్పటికే కొన్ని రోబోలను వ్యవసాయ రంగంలో ఉపయోగించే విధంగా అభివృద్ధి చేసినందుకు విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలను మంత్రి అభినందించారు. సీ-డాట్ లో భాగమైన ఆర్ఎస్ & జీఐఎస్ ల్యాబ్‌ను సందర్శించి, ఇటీవల తెలంగాణ ప్రభుత్వానికి అందించిన ఉపగ్రహ ఆధారిత గణాంకాల గురించి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని రైతాంగ యాజమాన్య పరిధిలో ఉన్న మొత్తం భూమిలో సుమారు 9.3 శాతం భూమి సాగులో లేదని ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మంత్రికి వివరించారు.'99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం తలపెట్టిన 'విత్తన వారో త్సవాలు' కార్యక్రమాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పది మంది రైతులకు వివిధ పంటలకు చెందిన నాణ్యమైన మూల విత్తనాలను పంపిణీ చేశారు.విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమం ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం చాలా అభినందనీయమని మంత్రి అన్నారు. కొన్ని విత్తన కంపెనీల మాయమాటలకు మోసపోకుండా, రైతులు ఈ నాణ్యమైన విత్తనాలను వినియోగించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు.అదేవిధంగా, రైతులు మార్కెటింగ్ అవకాశాలు ఉన్న పంటలనే సాగు చేయాలని, పంట మార్పిడి విధానాలను అనుసరించాలన్నారు. 60 ఏళ్ల క్రితం ఏర్పాటైన ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ సహా అనేక మంది మహానుభావుల తోడ్పాటుతో దేశంలోనే ప్రముఖ స్థానాన్ని ఆక్రమించిందని మంత్రి అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోడ్పాటుతో విశ్వవిద్యాలయం ఇంకా పురోగతి సాధిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు నిరంతరం రైతులతో మమేకమై వారికి కావలసిన పరిష్కారాలు అందించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న అనేక అధునాతన టెక్నాలజీలను విశ్వవిద్యాలయం రైతాంగానికి అందుబాటులోకి తీసుకురావాలని శాస్త్రవేత్తలకు సూచించారు. సాగుకు కీలకమైన నాణ్యమైన విత్తనాలను రైతాంగానికి అందించాలనే ఉద్దేశంతో గత ఏడాది నుంచి ఈ విత్తన పంపిణీ కార్యక్రమం చేపట్టామని వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి అల్దాస్ జానయ్య తెలి పారు.ఈ కార్యక్రమంలో పరిశోధన సంచాలకులు డాక్టర్ మరాఠి బలరామ్, డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ నీలిమ, డాక్టర్ వెంక టేశ్వర్లు, డాక్టర్ జెల్లా సత్యనారాయణ, డాక్టర్ వై. చంద్రమో హన్, పలువురు శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ (సీఎంపాత పద్ధతి) చట్టాన్ని అమలు చేయాలి




**జీలుగుమిల్లి, మే 23:**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో విబి జీవంజి ఉపాధి హామీ పథకం పని ప్రాంతాన్ని పర్యటనలో భాగంగా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు కారం నాగ దుర్గ సంఘం జీలుగుమిల్లి మండల అధ్యక్షులు కలపాల జగదీష్, సిపిఎం పార్టీ మండల కన్వీనర్ సిరి బత్తుల సీతారామయ్య మధ్య బర్రింకలపాడు ఉదయ భాస్కర్ కాలనీ లోని ఉపాధి కూలీల వద్ద పర్యటన సందర్భంగా కూలీలతో మాట్లాడారు ఈ సందర్భంగా కారం నాగ దుర్గ కూలీల సమస్యలపై మాట్లాడుతూ రెండుసార్లు ఫోటోలు తీయటం అనేది కూలీలు చేసే పనికి ఆటంకంగా ఉందని ఈ ఫోటోలు తీయటానికే సమయం సరిపోతుందని పని జరగక పని మీరు తక్కువ చేశారు తక్కువ కూలి పడుతుందని చెప్పి అనడం కరెక్ట్ కాదని పాత పని పద్ధతిలో ఉదయం 6 గంటలకు వెళితే 10 గంటలకు వచ్చే వాడమని ఈ యాప్ సిస్టం వల్ల నూటికి 20 శాతం మంది కళ్ళు పడక ఫోటో తీస్తే కళ్ళు పడక పడని కారణంగా మీరు పనికి రావద్దు మీ కళ్ళు పడటం లేదు అనడం అనేది చాలా సిగ్గుచేటు అని కళ్ళు పడకుంటే వారికి భోజనం అక్కర్లేదా ఈ విధానం తప్పు అని ఆమె విమర్శించారు. ఈ ఫోటోలు యాప్ లు ఈ యాప్ కళ్ళు తీసుకొని కారణంగా సగానికి సగం మంది ఉపాధి పని చేయడానికి వెనుకాడుతున్నారని ఉపాధి పని మాకు వద్దు అని కూలీలతోనే చెప్పించాలని ఈ యొక్క యాప్ లు ఫోటోలు సిస్టం తీసుకొచ్చారని ఇది కరెక్ట్ కాదని కూలీలు అంటున్నారు అనే ప్రత్యక్షంగా చూసిన విన్న ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఫోటో యాప్ అనేది లేకపోతేనే పని బాగా జరుగుతుందని సమయం అంతా నుంచు అని కళ్ళు పడటం పడకపోవడం అనే దానిమీదటే చర్చి జరుగుతుందే తప్ప ఆ పని జరగట్లేదని ఈ విధానం కరెక్ట్ కాదని అక్కర్లేదు అనే విధంగా ఈ ప్రభుత్వం చేస్తుంది అని ఆయన దుయ్యబట్టారు ఈ కళ్ళు యాప్ ద్వారా గా పట్టలేదని పని చేసి కూడా డబ్బులు పట్టలేదు అని చెప్పని చాలామంది కూలీలు పనికి రావడం కూడా మానేస్తున్నారని ఈ విధానాన్ని పక్క నపెట్టి పాత విధానం ఏదైతే ఉందో మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం ఆ చట్టాన్ని అమ లు చేయాలని లేకుంటే ఆ అలాకాని పక్షంలో మండలంలోని ఉపాధి కూలీలందరిని ఏకం చేసి ఆ విధానం అమలయ్యేంతవ రకుపోరాడుదాం అనిచెప్పనితఅ యనఅన్నారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు

# ఎండలు కాదు నిప్పుల కుంపటి: అసలు మానవ శరీరం ఎంత వేడిని తట్టుకోగలదు? చర్మం ఎప్పుడు కాలిపోతుంది



**మే 23 :** తెలుగు రాష్ట్రాల్లో ఎండలు నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో రోజురోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా గత కొన్ని రోజులుగా తెలంగాణలో ఎండలు మరింత మండిపోతున్నాయి. పెద్దపల్లి జిల్లా ముత్తారంలో 46.5 డిగ్రీలు, సూర్యాపేట జిల్లాలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రికార్డు స్థాయి వేడి కారణంగా ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు.మండుతున్న ఎండలు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మన శరీరంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. 45 డిగ్రీల సెల్సియస్ దాటిన తర్వాత కేవలం చెమటలు పట్టడమే కాదు, శరీరంలోని అంతర్గత అవయవాలపై కూడా ఒత్తిడి పెరుగుతుంది. అసలు మానవ శరీరం ఎంత వేడిని తట్టుకోగలదు? ఏ ఉష్ణోగ్రత వద్ద చర్మం దెబ్బతినడం ప్రారంభమవుతుంది? ఈ విషయాలను శాస్త్రీయంగా, సులభంగా అర్థం చేసుకుందాం.మన శరీరం సక్రమంగా పనిచేయడానికి ఒక నిర్దిష్ట అంతర్గత ఉష్ణోగ్రత అవసరం. సాధారణంగా మానవ శరీర ఉష్ణోగ్రత 37 డిగ్రీల సెల్సియస్ (98.6ఫీఫ్) వద్ద ఉంటుంది. బయట వాతావరణం ఎంత వేడిగా ఉన్నా, శరీరం తన అంతర్గత ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచేందుకు ప్రయత్నిస్తుంది.బయట వేడి పెరిగినప్పుడు శరీరం తనను తాను చల్లబరుచుకోవడానికి కొన్ని సహజ ప్రక్రియలను ఉపయోగిస్తుంది.చెమట పట్టడం: చర్మంపై వచ్చే చెమట ఆవిరి కావడం ద్వారా శరీరం చల్లబడుతుంది.రక్త ప్రసరణ పెరగడం: గుండె వేగంగా పనిచేస్తూ రక్తాన్ని చర్మం వైపు పంపిస్తుంది. దీంతో శరీరంలోని వేడి బయటకు విడుదల అవుతుంది.
శ్వాస వేగం పెరగడం: వేగంగా శ్వాస తీసుకోవడం ద్వారా కూడా కొంత వేడి బయటకు వెళ్తుంది.45 డిగ్రీల సెల్సియస్ దాటితే ఏమవుతుంది..?ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే ఎక్కువకు చేరినప్పుడు శరీరం తనను తాను చల్లబరుచుకోవడం కష్టమవుతుంది. తీవ్రమైన వేడి, ఉక్కపోత ఉన్నప్పుడు శరీర ఉష్ణోగ్రత నియంత్రణ వ్యవస్థ సరిగా పనిచేయకపోవచ్చు. చెమట ద్వారా శరీరం చల్లబడకపోతే అంతర్గత ఉష్ణోగ్రత ప్రమాదకరంగా పెరిగి వడదెబ్బ (హీట్ స్ట్రోక్) తగులుతుంది.హీట్ స్ట్రోక్‌కు సకాలంలో చికిత్స అందించకపోతే మెదడు, గుండె, కిడ్నీలు వంటి ముఖ్య అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. తీవ్ర స్థితిలో ఇది ప్రాణాపాయానికి కూడా దారి తీస్తుంది.చర్మం ఎంత వేడిని తట్టుకోగలదు..?మానవ చర్మం కూడా ఒక నిర్దిష్ట స్థాయి వరకు మాత్రమే వేడిని తట్టుకోగలదు. శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం 44 డిగ్రీల సెల్సియస్ దాటిన దగ్గర నుంచే చర్మ కణజాలంపై ప్రభావం ప్రారంభమవుతుంది. అయితే అది వెంటనే కనిపించకపోవచ్చు. పొడి వేడి పరిస్థితుల్లో మన చర్మం కొద్దిసేపు 48 డిగ్రీల సెల్సియస్ వరకు తట్టుకోగలదు. కానీ ఉష్ణోగ్రత 50 డిగ్రీల సెల్సియస్ దాటిన తర్వాత చర్మ కణజాలం వేగంగా దెబ్బతినడం ప్రారంభమవుతుంది. ఉష్ణోగ్రత పెరిగేకొద్దీ చర్మం దెబ్బతినే వేగం కూడా పెరుగుతుంది. ఉదాహరణకు 50ఠీజ వేడి ఉన్న నీరు లేదా వస్తువు చర్మాన్ని కొద్ది నిమిషాలు తాకితే చర్మ కణజాలం దెబ్బతినడం ప్రారంభమవుతుంది. అదే 55ఠీజ వద్ద అయితే కేవలం కొన్ని సెకన్లలోనే చర్మం తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. 60ఠీజ వద్ద అయితే చాలా తక్కువ సమయంలోనే తీవ్రమైన కాలిన గాయాలు సంభవించవచ్చు. ప్రత్యేకంగా వేడి నీరు, ఆవిరి లేదా తేమ ఉన్న వేడి మరింత ప్రమాదకరం. ఎందుకంటే తేమ వేడిని చాలా వేగంగా చర్మానికి బదిలీ చేస్తుంది. దీంతో చర్మం తక్కువ సమయంలోనే తీవ్రంగా దెబ్బతింటుంది.వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అనవసరంగా బయట తిరగకూడదు. దాహం వేయకపోయినా తరచూ నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు లేదా ఓఆర్ఎస్ ద్రావణం తాగాలి. లేత రంగు, సుతిమెత్తని కాటన్ దుస్తులు ధరించాలి. బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ, సన్‌గ్లాసెస్ వాడాలి. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఎండలో ఎక్కువసేపు ఉండకుండా జాగ్రత్తపడాలి. తీవ్రమైన తలనొప్పి, వాంతులు, అధిక చెమటలు, కళ్లు తిరగడం, శరీరం వేడెక్కిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. రికార్డు స్థాయి ఎండలు నమోదవుతున్న ఈ పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండటం చాలా అవసరం. సరైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మాత్రమే వడదెబ్బ, డీహైడ్రేషన్, చర్మ సమస్యల నుంచి మనల్ని మనం రక్షించుకోవచ్చు.

# ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యలను వక్రీకరించారు

**– అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్**



**భద్రాద్రి కొత్తగూడెం:** ఇటీవల ఒక సోషల్ మీడియా ఇంటర్వ్యూలోరాజకీయ విశ్లేషకుడు సామాజిక సేవకుడు అందరివాడు అయిన మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యానించిన కొన్ని వ్యాఖ్యలను సోషల్ మీడియాకు చెందిన కొందరు వక్రీకరించి నెగటివ్ గా చిత్రీకరించడం జరిగిందని దానికి జనసేన సైనికులు అపార్థం చేసుకుని ప్రొఫెసర్ నాగేశ్వర్ ని తీవ్రంగా విమర్శిస్తూ పోలీస్ స్టేషన్లో కూడా కేసులు పెట్టడం సమంజసం కాదని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ప్రకటన విడుదల చేశారు.

ప్రొఫెసర్ నాగేశ్వర్ పై పెట్టిన పోలీస్ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని లేకపోతే ఇది ప్రజాస్వామ్య పరిరక్షణకే గొడ్డలి పెట్టు అవుతుందని పేర్కొన్నారు.

ప్రొఫెసర్ నాగేశ్వర్ మీద కేసులను పెట్టడం సమంజసం కాదంటూ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అపరబాలు అల్లి శంకర్, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు శ్రీ నయీమ్ ఖురేషి, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు లావుడియా సత్యనారాయణ, లాల్ సింగ్ నాయక్, న్యాయవాది బానోత్ రమేష్ నాయక్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పి.సురేందర్, మాల మహానాడు జిల్లా నాయకులు సుంద్రు రఘునాథ్ బాబు, శనగ లక్ష్మణ్, టిఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు బొమ్మెర అశోక్, పృథ్వీరాజ్, అంబేద్కర్ సంఘ నాయకులు నరేందర్, రాజేశ్వర్, మాల మహానాడు రాష్ట్ర మహిళ నాయకురాళ్లు బడికెల పుష్పలత, కొదురుపాక మీనాక్షి, కుంచే లావణ్య, జోగు రమాదేవి, మాధవిలత తదితరులు ఖండించారు.

# రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లా మొదటి స్థానం

- **ఓటర్ల మ్యాపింగ్‌లో 92.24 శాతం పూర్తి**
- **జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**



**మహబూబాబాద్, :** కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)కు ముందస్తు సన్నాహాల్లో భాగంగా మ్యాపింగ్ లో రాష్ట్రంలో అత్యధికంగా మహబూబాబాద్ జిల్లాలో 92.24 శాతం మ్యాపింగ్ చేసి. రాష్ట్రంలోనే ముందు వరుసలో మహబూబాబాద్ జిల్లా ఉందన్నారు. 2002, 2025 రెండు ఓటరు జాబితాల్లోనూ పేర్లు ఉంటే ఓటర్లు ఆధారాల కోసం ఎలాంటి ధ్రువపత్రాలు చూపాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం జరుగుతున్న మ్యాపింగ్‌లో ధ్రువపత్రాలు సమర్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో బిఎల్వోలు, భారత్ ఎన్నికల చట్టం ప్రకారం ఓటర్ జాబితా తయారు చేయడం జరుగుతుందని, సవరణలకు పూర్తిగా అధికారం కలిగి ఉందని, ఓటర్ జాబితా యొక్క సమగ్రతను కాపాడడానికి కమిషన్ ప్రతి ఎన్నికలకు ముందు లేదా అవసరాన్ని బట్టి ఓటరు జాబితా సవరణలకు ఆదేశించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం ప్రజలు తరచుగా వలసలు వెళ్లడం వల్ల ఉన్న ఓటరు జాబితాలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని, తద్వారా ఓటరు ఒకటి కంటే ఎక్కువ ప్రదేశాలలో నమోదు అయి ఉన్నారని, మరణించిన ఓటర్లు పేర్లు తొలగించడం, తదితర సమస్యలను ఉత్పన్నమయ్యాయి అని, అందువలన అర్హుడైన పౌరుడు కూడా ఓటరు జాబితా నుండి తప్పి పోకుండా అలాగే ఏ అనర్హుడు కూడా ఇందులో చేర్చబడుతుందని ముఖ్య లక్ష్యంతో ఎన్నికల సంఘం ఈ ప్రత్యేక సమగ్ర సవరణ ను ప్రకటించింది అన్నారు. ఎస్ ఐ ఆర్ సవరణ కోసం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా సహకరించాలని కోరారు, ఈ సమావేశంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు మార్నేని వెంకన్న, సురేష్ నాయుడు, శ్యామ్ లోయ శర్మ, చక్రపాణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపర్డెంట్ కిరణ్, రంజిత్ తదితరులు ఉన్నారు.

# వీటిని చాలా మంది వ్యర్థాలుగా పడేస్తుంటారు.. కానీ ఈ విషయాలు తెలిస్తే ఇకపై పడేయరు..

ఆహారాన్ని వృథా చేయకుండా ప్రతి పదార్థాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడం భారతీయ వంటింటి ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ముఖ్యంగా పండ్ల తొక్కలు, గింజలు, మిగిలిపోయిన భాగాలను చాలామంది నేరుగా చెత్తబుట్టలో వేస్తుంటారు. అయితే కొంచెం సృజనాత్మకంగా ఆలోచిస్తే ఇవే రుచికరమైన వంటకాలు, ఆరోగ్యకరమైన స్నాక్స్, శీతల పానీయాలుగా మారవచ్చు. వేసవిలో ఎక్కువగా తినే పండ్ల మిగతా భాగాలను ఇంట్లో ఎలా ఉపయోగించుకోవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం. పుచ్చకాయలో ఎర్రని గుజ్జు తిన్న తర్వాత మిగిలే తెల్లని భాగాన్ని చాలామంది పారేస్తారు. కానీ ఈ భాగంతో రుచికరమైన కూర తయారు చేయవచ్చు. బయట గట్టిగా ఉండే ఆకుపచ్చ పొర తీసేసి తెల్లటి భాగాన్ని ముక్కలుగా కోసి ఆవాలు, పచ్చిమిర్చి, పసుపు, ఆమ్‌చూర్‌తో వండితే సొరకాయ కూరలాగే మంచి రుచితో ఉంటుంది. మసాలాలు బాగా పట్టి ప్రత్యేకమైన టెక్స్చర్ ఇస్తుంది.తర్బూజా గింజలు..అలాగే తర్బూజా లేదా మస్క్‌మిలన్ గింజలను కూడా ఆరోగ్యకరమైన స్నాక్‌గా మార్చుకోవచ్చు. గింజలను శుభ్రంగా కడిగి ఎండబెట్టి నెయ్యిలో వేయించి అందులో బ్లాక్ సాల్ట్, చాట్ మసాలా, వేయించిన జీలకర్ర పొడి కలిపితే మంచి కరకరలాడే స్నాక్ సిద్ధమవుతుంది. వీటిని మఖానాల్లా తినవచ్చు. పోహా, చాట్‌లపై టాపింగ్‌గా కూడా ఉపయోగించవచ్చు. నారింజ,



నిమ్మ, బత్తాయి తొక్కల్లో సువాసన గల నూనెలు అధికంగా ఉంటాయి. ఈ తొక్కలను ఎండలో లేదా తక్కువ ఉష్ణోగ్రతలో డ్రై చేసి పొడిగా చేసుకుంటే వంటల్లో ఉపయోగించవచ్చు. ఈ పొడిని కేకులు, టీ, మెరినేడ్లు, డెజర్ట్‌లలో కలిపితే మంచి ఫ్లేవర్ వస్తుంది.నిమ్మ, నారింజ తొక్కలు..అదే విధంగా నిమ్మ లేదా నారింజ తొక్కలతో భోజనం తిన్న తర్వాత తీసుకునే చిన్న డైజెస్టివ్ మిఠాయిలను కూడా తయారు చేయవచ్చు. తొక్కలను మరిగించి పాకంలో ఉడికించి తర్వాత చక్కెర, బ్లాక్ సాల్ట్ కలిపితే తీపి, పులుపు, స్వల్ప చేదు రుచులతో ప్రత్యేకమైన క్యాండీలా మారుతుంది. భోజనం తర్వాత తింటే రుచిగా ఉంటుంది. యాపిల్, పియర్, అనాస, బెర్రీల తొక్కలు, మిగిలిపోయిన భాగాలతో ఇంట్లోనే ఫ్రూట్ వెనిగర్ తయారు చేయవచ్చు. ఒక సీసాలో నీరు, చక్కెరతో కలిసి వీటిని కొన్ని రోజులు ఉంచితే సహజంగా ఫర్మెంటేషన్ జరిగి వెనిగర్ తయారవుతుంది. దీనిని సలాడ్ డ్రెస్సింగ్, మెరినేడ్ లేదా ఇంటి శుభ్రత కోసం కూడా ఉపయోగించవచ్చు.పుచ్చకాయ తొక్కలు..నారింజ తొక్కలతో ప్రత్యేకమైన చట్నీ కూడా తయారు చేయవచ్చు. తొక్కలను ముందుగా మరిగించి చేదు తగ్గించి, బెల్లం, చింతపండు, ఎర్ర మిర్చి, వేయించిన జీలకర్రతో గ్రైండ్ చేస్తే తీపి, పులుపు, కారం కలిసిన రుచికరమైన చట్నీ సిద్ధమవుతుంది. సాధారణ దాల్–చావల్‌కే కొత్త రుచి తీసుకొస్తుంది. అనాస, పుచ్చకాయ తొక్కలు లేదా సిట్రస్ పండ్ల మిగిలిన భాగాలతో వేసవికి సరిపోయే శర్బత్ కూడా తయారు చేయవచ్చు. వీటిని చక్కెర, పుదీనా, బ్లాక్ సాల్ట్, కొద్దిగా నిమ్మరసంతో మరిగించి వడగట్టి చల్లబరిస్తే రుచికరమైన సిరప్ సిద్ధమవుతుంది. దీన్ని చల్లని నీరు లేదా సోడాతో కలిపి తాగితే శరీరానికి తేమను అందిస్తుంది. ఆహార వ్యర్థాలు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సమస్యగా మారుతున్నాయి. ముఖ్యంగా పండ్ల తొక్కలు, గింజలే ఎక్కువగా వృథా అవుతున్నాయి. కానీ కొద్దిగా శ్రద్ధ పెడితే ఇవే రుచికరమైన వంటకాలు, ఆరోగ్యకరమైన పానీయాలుగా మారి ఇంటి వంటల్లో కొత్త రుచులను తీసుకువస్తాయి.

# ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది ఇష్టపడే పానీయం టీ.. అసలు ఎక్కడ ఎవరు తయారు చేశారు..

ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది రోజును ఒక కప్పు టీతో ప్రారంభిస్తారు. భారతీయుల జీవితంలో చాయ్‌కు ప్రత్యేక స్థానం ఉంది. ఉదయం నిద్రలేచింది మొదలు సాయంత్రపు చిట్‌చాట్‌ల వరకు టీ దైనందిన జీవితంలో భాగమైపోయింది. అయితే ఇప్పుడు భారతీయుల అభిమాన పానీయంగా మారిన టీ అసలు పుట్టింది మాత్రం భారత్‌లో కాదు. వేల సంవత్సరాల క్రితమే చైనాలో టీ చరిత్ర ప్రారంభమైంది. టీ ఆవిష్కరణకు సంబంధించిన కథ దాదాపు 5 వేల సంవత్సరాల క్రితం చైనాలోని యున్నాన్ ప్రాంతంతో ముడిపడి ఉంది. చారిత్రక కథనాల ప్రకారం చైనా చక్రవర్తి షెన్ నాంగ్ ఒక చెట్టు కింద కూర్చుని ఉండగా పక్కనే నీరు మరుగుతుండేది. ఆ సమయంలో చెట్టు ఆకులు కొన్ని ఆ వేడి నీటిలో పడిపోయాయి. ఆ నీటిని రుచి చూసిన చక్రవర్తి దాని ప్రత్యేక రుచి, ఉల్లాసాన్ని చూసి ఆశ్చర్యపోయాడట. దాన్నే ప్రపంచంలో తొలి టీ కప్పుగా భావిస్తారు.చైనాలో అలాగే తాగుతారు..తర్వాత అనేక శతాబ్దాల పాటు చైనాలో టీని కేవలం పానీయంగా మాత్రమే కాకుండా ఔషధంగా కూడా భావించేవారు. టీ తాగితే మెదడు చురుకుగా పనిచేస్తుందని, జీర్ణక్రియ మెరుగుపడుతుందని, శరీరానికి శక్తి వస్తుందని అక్కడి ప్రజలు నమ్మేవారు. క్రమంగా టీ వారి దైనందిన జీవితంలో భాగమై, ఆ తర్వాత ప్రత్యేక కళారూపంగా కూడా మారింది. చైనాలో సాధారణంగా టీని పాలు, చక్కెర



లేకుండా స్వచ్ఛమైన రూపంలోనే తాగుతారు. అలా తాగితే టీ ఆకుల సహజ రుచి పూర్తిగా ఆస్వాదించవచ్చని భావిస్తారు. చైనా వ్యాపారుల ద్వారా టీ యూరప్‌కు చేరింది. 17వ శతాబ్దానికి బ్రిటిష్ ప్రజలు టీకి బాగా అలవాటు పడ్డారు. అయితే టీ వ్యాపారంపై పూర్తిగా చైనాకే ఆధిపత్యం ఉండటంతో బ్రిటన్ కొత్త మార్గాలను వెతకడం ప్రారంభించింది. అదే సమయంలో భారత్‌లో టీ సాగు ప్రారంభమైంది.20వ శతాబ్దంలో భారత్‌లోకి..మొదట బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ చైనా టీ విత్తనాలను భారత్‌లో నాటే ప్రయత్నం చేసింది. కానీ అసలు మలుపు అస్సాంలో సహజంగా పెరుగుతున్న అడవి టీ మొక్కలను గుర్తించిన తర్వాత వచ్చింది. ఈ టీ రకం చైనా టీ మొక్కలకంటే భిన్నంగా ఉండేది. దీని ఆకులు పెద్దగా ఉండటంతో పాటు చక్కని రుచిని ఇస్తుండేవి. బ్లాక్ టీ తయారికి ఇది ఎంతో అనుకూలంగా మారింది. ఆ తర్వాత అస్సాం, డార్జిలింగ్, నీలగిరి వంటి ప్రాంతాల్లో భారీ స్థాయిలో టీ తోటలు ఏర్పడ్డాయి. అయితే ప్రారంభంలో భారత్‌లో పండించిన టీ ఆకులను ఎక్కువగా విదేశాలకు ఎగుమతి చేసేవారు. భారతీయులు అప్పట్లో పెద్దగా టీ తాగేవారు కాదు. 20వ శతాబ్దంలో జరిగిన ప్రచార కార్యక్రమాల తర్వాతే టీ భారతీయ ఇళ్లలో సాధారణ పానీయంగా మారింది. టీని భారత్ పూర్తిగా కొత్త రూపంలో మార్చింది. చైనాలో స్వచ్ఛమైన టీకి ప్రాధాన్యం ఇస్తే, భారతీయులు అందులో పాలు, చక్కెర, అల్లం, యాలకులు, లవంగాలు వంటి మసాలాలు కలిపారు. అలా మసాలా చాయ్ అనే ప్రత్యేక రుచికరమైన పానీయం రూపుదిద్దుకుంది.భిన్న రకాల రుచులు..చైనా టీ సాధారణంగా మృదువైన, సున్నితమైన రుచితో ఉండి నెమ్మదిగా ఆస్వాదించేందుకు అనుకూలంగా ఉంటుంది. భారతీయ టీ మాత్రం ఘాటుగా, బలమైన రుచితో వెంటనే ఉత్సాహాన్ని ఇచ్చేలా ఉంటుంది. టీ తాగే విధానంలో కూడా రెండు దేశాల మధ్య తేడా కనిపిస్తుంది. చైనాలో టీ తాగడం ప్రశాంతత, ధ్యానంతో ముడిపడి ఉంటే, భారత్‌లో టీ అనేది సంభాషణలతో ముడిపడి ఉంటుంది. కుటుంబ చర్చలు, ఆఫీస్ విరామాలు, మారిపోయింది.

## అభివృద్ధిపై మంత్రిని కలిసిన ఎమ్మెల్యే యరపతినేని



**గురజాల, :** ఆంధ్రప్రదేశ్ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు శుక్రవారం కలిశారు. దాచేపల్లి కొత్త మున్సిపల్ బిల్డింగ్ కి రూ. 2 కోట్లు, గురజాల కొత్త మున్సిపల్ బిల్డింగ్ కి రూ. 2 కోట్లు శాంక్షన్ చేశారు. దాంట్లో రెండు మున్సిపాలిటీల కొత్త బిల్డింగులకు కోటి, కోటి రూపాయలు చొప్పున రిలీజ్ చేస్తున్నారు. రెండు బిల్డింగులు శాంక్షన్ అయ్యాయి అని తెలియజేశారు. గురజాల టౌన్ లోని సుంకర కుంట చెరువు ఆధునీకరణకు రూ.2.5 కోట్లు ప్రపోజల్ పెట్టాము అని, దీనిని కూడా మంత్రి శాంక్షన్ ఇస్తామని చెప్పారు.

## ఉద్యోగ నియామక పత్రాలను అందజేసిన కలెక్టర్



**ములుగు జిల్లా :** ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 8వ తేదీన వరంగల్ వేదికగా జరిగిన మెగా జాబ్ మేళాలో వివిధ ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలకు ఎంపికైన ములుగు జిల్లాకు చెందిన 25 మంది యువతీ యువకులకు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు గారు తన ఛాంబర్ లో ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. 99 రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, యువజన ఢ క్రీడా వారోత్సవాలను పురస్కరించుకొని 6వ రోజున జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ములుగు టాస్క్ సెంటర్‌లో “ఉద్యోగ సాధన -- ప్రతిభకు అవకాశాల అనుసంధానం” అనే అంశంపై శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

## ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులపై నివేదిక సమర్పణ



**మహబూబ్ నగర్, :** మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారికి సమగ్ర నివేదిక సమర్పించబడింది. నియోజకవర్గంలోని మొత్తం 199 ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన విద్యా సమన్వయకర్తలు జగపతి రావు, హర్షవర్ధన్ రెడ్డి, డి. వెంకటనర్సయ్య యాదవ్, ఫరూక్ హుస్సేన్ పాఠశాలల ప్రస్తుత పరిస్థితులపై నివేదికను సిద్ధం చేసి ఎమ్మెల్యే గారికి క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ నివేదికలో పాఠశాలలకు అవసరమైన భౌతిక వనరులు, మైనర్, మేజర్ మరమ్మత్తులు, మౌలిక వసతుల కల్పన, పాఠ్యాంశాల బోధనకు అవసరమైన విద్యా వాలంటీర్ల నియామకం వంటి కీలక అంశాలపై సమగ్ర సమాచారం పొందుపరచబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి పాఠశాల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించి సమగ్ర నివేదిక సమర్పించిన విద్యా సమన్వయకర్తల కృషి ప్రశంసనీయమని తెలిపారు. ఇది వారి నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, రాబోయే విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు.

## ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

**– డాక్టర్ బి సాంబశివరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి**



**వరంగల్ జిల్లా :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు గారి అధ్యక్షతన నేడు ఐఎంఎ సమావేశం మందిరం వరంగల్ నందు వైద్యాధికారులతో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో వరంగల్ జిల్లాను అన్ని విభాగాలలో ముందు ఉంచాలని, ప్రత్యేకంగా టీబీ ముక్తి అభియాన్ కార్యక్రమము కింద క్షేత్రస్థాయిలో విస్తృతంగా ఎక్స్ రే క్యాంపులు నిర్వహించి జిల్లాను ముందు ఉంచాలని, అదేవిధంగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన మాతా శిశు ఆరోగ్య కార్యక్రమం కింద క్షేత్రస్థాయిలో గర్భిణీ స్త్రీలను గుర్తించి నమోదు చేయించాలని, జాతీయ వ్యాధి నిరోధక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రస్తుతం ఎండాకాలంలో వడగలుల వలన జిల్లాలో ఎవరు వడదెబ్బకు మరణిం చకుండా గ్రామాలలో ప్రత్యేకంగా పని ప్రదేశాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచా లని వడగాలుల పట్ల అవగాహన కార్యక్రమము నిర్వహించాలని తద్వారా వడదెబ్బ మరణాలను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ,ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు,పల్లె దవాఖాన డాక్టర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

## పెద్దమ్మ జాతర లో పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి



**మెదక్ జిల్లా, :** మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని అహక్కన్నపేట గ్రామంలో జరుగుతున్న ప్రసిద్ధ పెద్దమ్మ జాతర మహోత్సవానికి మెదక్ శాసనసభ్యులు డా. మైనంపల్లి రోహిత్ గారు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈ జాతరలో ఎమ్మెల్యే గారు పాల్గొని గ్రామాభివృద్ధి, భక్తుల సౌకర్యాల గురించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా డా. మైనంపల్లి రోహిత్ గారు మాట్లాడుతూ, “పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రాంతం సుభిక్షంగా, ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటున్నాను. గ్రామంలోని భక్తులకు, నిర్వాహకులకు అన్ని విధాలా ప్రభుత్వ సహకారం అందిస్తాం” అని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన హెన్రిచ్ క్లాసెన్



సౌతాఫ్రికా మాజీ బ్యాటర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ ఆటగాడు హెన్రిచ్ క్లాసెన్ అరుదైన ఘనత సాధించాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో 600 పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. శుక్రవారం ఉప్పల్ వేదికగా ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో 51 పరుగులు చేయడం ద్వారా ఈ మైలురాయిని అందుకున్నాడు. ఈ నేపథ్యంలో ఓ టీ20 టోర్నమెంట్‌లో 4వ స్థానం లేదా అంతకంటే దిగువన బ్యాటింగ్ చేస్తూ 600కి పైగా పరుగులు చేసిన తొలి క్రికెటర్‌గా క్లాసెన్ చరిత్ర సృష్టించాడు. ఆర్సీబీ మ్యాచ్‌కు ముందు హెన్రిచ్ క్లాసెన్ 4వ స్థానం లేదా అంతకంటే తక్కువ స్థానంలో బ్యాటింగ్ చేస్తూ 13 ఇన్నింగ్స్‌లలో 555 పరుగులు సాధించాడు. ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో 4వ స్థానంలో ఆడిన క్లాసెన్ కేవలం 24 బంతుల్లోనే మెరుపు వేగంతో 51 పరుగులు చేసి ఈ టోర్నమెంట్‌లో 600 పరుగులను పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలోనే రిషబ్ పంత్‌ను అదిగమించాడు. ఐపీఎల్ 2018లో పంత్ 11 ఇన్నింగ్స్‌లలో 579 పరుగులు చేశాడు. ఈ

# లేడీ ఫ్యాన్‌కు 'సారీ' చెప్పిన రోహిత్ శర్మ



రోహిత్ శర్మ అంటే అభిమానులకు ఎప్పుడూ ప్రత్యేకమే. అలాగే అభిమానులంటే కూడా రోహిత్‌కు స్పెషలే. మరోసారి దీనిని హిట్‌మ్యాన్ నిరూపించుకున్నాడు. ఇంతటీ బడా స్టార్ క్రికెటర్ అయినప్పటికీ, తాజాగా ఓ లేడీ ఫ్యాన్‌కు రోహిత్ 'సారీ' చెప్పాడు. తనను కలవలేకపోయానని ఏడుస్తూ బాధపడుతున్న ఓ యువతి కోసం రోహిత్ వీడియో సందేశం పంపించాడు. మళ్లీ కోల్‌కతాకు వచ్చినప్పుడు ఆ అమ్మాయిని తప్పకుండా కలుస్తానంటూ వీడియోలో చెప్పుకొచ్చాడు. దీంతో ఆ అమ్మాయి ఆనంధానికి అవధుల్లేకుండా పోయాయి!కోల్‌కాతా ఈడెన్ గార్డెన్స్ వేదికగా ముంబయి రీసెంట్‌గా కేకేఆర్‌తో మ్యాచ్ ఆడింది. ఈ మ్యాచ్ సందర్భంగా రోహిత్‌ను కలవాలని ఓ లేడీ ఫ్యాన్ స్టేడియానికి వెళ్లింది. హిట్‌మ్యాన్‌ను కలిసేందుకు కొన్ని గంటల నుంచి వెయిట్ చేస్తున్నానని, అతడని కలవడమే తన డ్రీమ్ అని చెప్పింది. అయితే డ్రెస్సింగ్ రూమ్ నుంచి ప్లేయర్లు ఒక్కొక్కరు వస్తుండగా రోహిత్ కోసం ఆత్రుతగా ఎదురుచూసింది. అతడు రాగానే 'రోహిత్ భాయ్', 'రోహిత్ భాయ్' అంటూ గట్టిగా అరిచింది. అయితే క్రౌడ్ శబ్దం వల్ల రోహిత్ ఆమెను పట్టించుకోకుండా వెళ్లిపోయాడు. అంతే ఒక్కసారిగా ఆ యువతి ఏడ్చేశింది. ఈ మొత్తం సన్నివేశాన్ని పక్కనే ఉన్న ఆమె బంధువు వీడియో రికార్డ్ చేశాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో రోహిత్ దాకా చేరింది. అయితే తనను కలవలేకపోయానన్న బాధతో ఆ అమ్మాయి ఏడవడం రోహిత్‌ను కలచివేసినట్లుంది. దీంతో ఆమెకు సారీ చెబుతూ హిట్‌మ్యాన్ ఓ వీడియో చేశాడు. 'హాయ్, జినియా! ఈడెన్ గార్డెన్స్‌లో నిన్ను కలవలేకపోయినందుకు నన్ను క్షమించు. నీ వీడియో చూశాను. నాకూ బాధేసింది. అయితే క్రౌడ్ ఎక్కువగా ఉండడం వల్ల కొన్నిసార్లు ఎవరు పిలుస్తున్నారో గుర్తుపట్టడం కష్టంగా ఉంటుంది. నేనూ అలాగే మిస్ అయినట్లు ఉన్నాను. కానీ, నెక్స్ట్ ఈడెన్ గార్డెన్స్‌కు వచ్చినప్పుడు మాత్రం నిన్ను కచ్చితంగా కలుస్తాను' అని వీడియో షేర్ చేశాడు. ఈ వీడియో ఓ అభిమాని ద్వారా సదరు యువతికి చేరింది. తన వీడియోకు రోహిత్ రెస్పాన్స్ ఇవ్వడంతో హ్యాపీగా ఫీల్ అయ్యింది. మహిళా అభిమానికి సారీ చెబుతూ రోహిత్ చేసిన వీడియో వైరల్ అయ్యింది. ఆయన రేంజ్ స్టార్ అభిమానికి సారీ చెప్పడంతో హిట్‌మ్యాన్‌పై ప్రశంసలు కురుస్తున్నాయి. రోహిత్ తన అభిమానులను ఎప్పుడూ నిరాశ పర్చదని, అతడి బంగారం అంటూ పోస్టులు షేర్ చేస్తున్నారు. ఇక ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ముంబయికి ఇంకా ఒక మ్యాచే మిగిలింది. ఆదివారం (మే 24) మధ్యాహ్నం 3.30 గంటలకు రాజస్థాన్ రాయల్స్‌తో తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌కు ముంబయి వాంఖడే స్టేడియం వేదిక కానుంది. ఇది ముంబయికి పెద్దగా అవసరం లేకున్నా, రాజస్థాన్‌కు మాత్రం కీలకమైన మ్యాచ్. ప్లేఆఫ్స్‌కు చేరుకోవాలంటే ఈ మ్యాచ్‌లో తప్పక నెగ్గాల్సిందే! ప్రస్తుతం 14 పాయింట్లతో ఉన్న రాజస్థాన్ 16 పాయింట్లతో బెర్త్ ఖరారు చేసుకుంటుంది. ఒకవేళ ఓడితే పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు ఛాన్స్ ఉంటుంది.రోహిత్ ఈ మ్యాచ్‌లో బరిలో దిగనున్నాడు. ఇప్పటిదాకా 8 మ్యాచ్‌లు ఆడిన హిట్‌మ్యాన్ 283 పరుగులు చేశాడు. ఇందులో రెండుసార్లు 50o స్కోర్లు నమోదు చేశాడు. ఇక ఆఖరి మ్యాచ్‌లో రాజస్థాన్‌పైనా భారీ ఇన్నింగ్స్‌తో చెలరేగిపోవాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఈ మ్యాచ్ తప్పితే మళ్లీ వచ్చే ఏడాదే రోహిత్ టీ20ల్లో కనిపిస్తాడు.

# రెజ్లర్ వినేష్ ఫొగాట్‌కు భారీ ఊరట



గత కొంతకాలం నుంచి వివాదాల్లో చిక్కుకున్న భారత స్టార్ రెజ్లర్ వినేష్ ఫోగాట్‌కు ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. మే 30 నుంచి జరగనున్న ఏషియన్ గేమ్స్ 2026 సెలక్షన్ ట్రయల్స్‌లో పాల్గొనేందుకు మహిళా రెజ్లర్ వినేష్ ఫోగాట్‌కు ఢిల్లీ హైకోర్టు అనుమతి ఇచ్చింది. వినేష్ ఫోగాట్ వంటి మహిళా రెజ్లర్లను దూరం పెట్టడానికి మాతృత్వం (తల్లి కావడం) ఒక ప్రాతిపదిక కాకుండా చట్టం చూసుకుంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఆసియా క్రీడలకు భారత రెజ్లింగ్ సమాఖ్య నిర్దేశించిన ప్రమాణాలు వివక్షపూరితంగా ఉన్నాయని ఢిల్లీ హైకోర్టు సీజే జస్టిస్ డీకే ఉపాధ్యాయ, జస్టిస్ తేజస్ కారియాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఒక మహిళా రెజ్లర్ గర్భధారణ, ప్రసవానంతర కాలం నాటి ప్రయాణం అసాధారణమైన శారీరక సవాళ్లతో కూడి ఉంటుందనే విషయాన్ని తిరస్కరించలేమని హైకోర్టు పేర్కొంది. అయితే దీని తీవ్రతను క్రీడా రంగంలో తరచుగా గుర్తించరని ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యానించింది. వినేష్ ఫోగాట్ వంటి మహిళా అథ్లెట్లను దూరం పెట్టడానికి మాతృత్వం కారణం కాకూడదని న్యాయమూర్తి పేర్కొన్నారు. 'వినేష్ ఫోగాట్ ప్రసూతి సెలవులో ఉన్నందున భారత రెజ్లింగ్ సమాఖ్య మినహాయింపు సెలక్షన్ పాలసీని పూర్తి చేయలేకపోయారు. వినేష్ ఫోగాట్ వంటి మహిళా అథ్లెట్లను బహిష్కరించడానికి లేదా పక్కన పెట్టడానికి మాతృత్వం కారణం కాకూడదని' ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. రెజ్లర్ వినేష్ ఫోగాట్‌కు జారీ చేసిన షోకాజ్ నోటీసుపై కూడా ఢిల్లీ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ చర్యను ద్వేషపూరితమైనదిగా కోర్టు అభివర్ణించింది. ఆమె విషయంలో పదాల ఎంపికపై సైతం కోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. వైపు నుంచి దురుద్దేశం ఉందని స్పష్టంగా అర్థమవుతోందని కోర్టు వ్యాఖ్యానించడం హాట్ టాపిక అవుతోంది. 2025లో మెడల్స్ గెలిచిన వారికే అర్హతను పరిమితం చేసేలా నిబంధనలు ఉన్నాయని ధర్మాసనం తప్పుపట్టింది.



# 200 స్కోర్లు సాధించిన జట్టుగా సన్‌రైజర్స్ ప్రపంచ రికార్డు

ఉప్పల్ వేదికగా శుక్రవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్‌హెచ్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 255 పరుగులు చేసింది. ఈ క్రమంలో ఓ టీ20 టోర్నమెంట్‌లో ఓ సీజన్‌లో అత్యధిక సార్లు 200 ప్లస్ పరుగులు సాధించిన జట్టుగా చరిత్ర సృష్టించింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ ఇప్పటి వరకు 9 సార్లు 200 ప్లస్ పరుగులు చేసింది.ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ బ్యాటర్లు పరుగుల వరద పారిస్తున్నారు. ఈ క్రమంలో కోల్‌కతా నైట్‌రైడర్స్, పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్‌పై రెండేసి సార్లు, ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై ఒక్కోసారి 200కి పైగా పరుగులు సాధించింది.

# సచిన్‌లో చూసిందే వైభవ్‌లో కనిపించింది

● భారత మాజీ క్రికెటర్ కిరణ్ మోరే



రాజస్థాన్ రాయల్స్ టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీపై భారత మాజీ క్రికెటర్ కిరణ్ మోరే ప్రశంసల జల్లు కురిపించాడు. క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్‌లో చూసిన తెగువ తనకు వైభవ్ సూర్యవంశీలో కనిపించిందని తెలిపాడు. వరల్డ్ క్లాస్ బౌలర్లను సైతం అలవోకగా ఎదుర్కొంటుండటం తనను విపరీతంగా ఆకట్టుకుందన్నాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగుతున్నాడు. 13 ఇన్నింగ్స్‌లలో 44.54 సగటు, 236.32 స్ట్రైకరేట్‌తో 579 పరుగులు చేశాడు. ఆరెంజ్ క్యాప్ రేసులో కొనసాగుతున్నాడు. ఈ సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ 53 సిక్సర్లు బాదాడు. ఐపీఎల్ చరిత్రలోనే ఒక సీజన్‌లో భారత బ్యాటర్ కొట్టిన అత్యధిక సిక్స్‌లు ఇవే కావడం గమనార్హం.తాజాగా ఓ ఇంటర్వ్యూలో వైభవ్ ఆటతీరుపై స్పందించిన కిరణ్ మోరే.. సచిన్‌తో పోల్చుతూ బుడ్డోడిని ఆకాశానికెత్తాడు. 'నేను తొలిసారి సచిన్ టెండూల్కర్‌ను చూసినప్పుడు అతను వరల్డ్ క్లాస్ బౌలర్లను ఎలా ఎదుర్కొన్నాడో నాకు ఇప్పటికీ గుర్తుంది. అప్పుడే నాకు అర్థమైంది సచిన్ చాలా ప్రత్యేకమైన ఆటగాడు అని. ఇప్పుడు వైభవ్ సూర్యవంశీని చూస్తుంటే నాకు మళ్లీ అదే ఫీలింగ్ కలుగుతోంది. వైభవ్ కూడా చాలా ప్రత్యేకమైన ఆటగాడు. దేవుడే అతన్ని క్రికెట్ కోసం ప్రత్యేకంగా తయారు చేసి పంపినట్లున్నాడు. వైభవ్‌ను తన సహజ సిద్ధమైన శైలిలోనే ఆడనివ్వండి.. దేశానికి గొప్ప పేరు తెస్తాడు." అంటూ ప్రశంసల వర్షం కురిపించారు.ఇటీవల ముగిసిన అండర్ 19 ప్రపంచ కప్‌లో వైభవ్ సూర్యవంశీ 7 మ్యాచ్‌ల్లో 439 పరుగులు చేశాడు. ఆ టోర్నీలో 30 సిక్సర్లు బాది డెవాల్డ్ బ్రెవిస్ రికార్డును బద్దలు కొట్టాడు. టీ20 క్రికెట్‌లో ఇప్పటివరకు 31 మ్యాచ్‌ల్లో 1280 పరుగులు చేసి 4 శతకాలు నమోదు చేశాడు.ఈ అద్భుత ప్రదర్శన నేపథ్యంలోనే వైభవ్ సూర్యవంశీని టీమిండియాలోకి తీసుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే భారత సెలెక్టర్లు వైభవ్ సూర్యవంశీని శ్రీలంక పర్యటనకు వెళ్లే భారత్-ఏ జట్టుకు ఎంపిక చేశారు.

# విరాట్ కోహ్లీపై నెటిజన్లు ఫైర్!



హైదరాబాద్ వేదికగా ఆర్సీబీ, ఎస్ఆర్‌హెచ్ మధ్య జరిగిన మ్యాచ్ వన్‌సైడెడ్‌గా సాగినా గ్రౌండ్‌లో జరిగిన డ్రామా మాత్రం చర్చకు దారితీస్తోంది. కోహ్లీ బ్యాటింగ్ చేసినప్పుడు హెడ్ కవ్విస్తూ కామెంట్స్ చేశాడు. అప్పుడే విరాట్ సీరియస్ అయ్యాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత కూడా హెడ్ షేక్ హ్యాండ్ ఇస్తే పట్టించుకోకుండా విరాట్ వెళ్లిపోయాడు. ఇప్పుడు దీన్నే నెటిజన్లు తప్పుబడుతున్నారు. ఇది అహంకార పూరితమైన ప్రవర్తన అని కామెంట్స్ చేస్తున్నారు. ఉప్పల్‌లో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 255 పరుగులు చేసింది. ఓపెన్ అభిషేక్ శర్మ(56) ఇషాన్ కిషన్(79) మెరుపు ఆరంభాన్ని ఇచ్చారు. చివర్లో హెన్రిచ్ క్లాసెన్ (51) తన స్టైల్‌లో ఇన్నింగ్స్ ముగించాడు. బెంగళూరు బౌలర్లు హైదరాబాద్ బ్యాటటర్లను అడ్డుకోవడంలో విఫలమయ్యారు. 256 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన బెంగళూరు ఇన్నింగ్స్ సమయంలో అసలు డ్రామా మొదలైంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ క్రీజులో ఉన్నప్పుడు చాలా దూకుడుగా కనిపించాడు. వరుసగా ఫోర్లు బాదిన తర్వాత కోహ్లీ ఎస్ఆర్‌హెచ్ ప్లేయర్ ట్రావిన్స్ హెడ్‌ను ఉద్దేశించి వచ్చి బౌలింగ్ చేయ్ అన్నట్టు కామెంట్ చేశాడు. దీనికి సమాధానంగా హెడ్ కేవలం చిరునవ్వుతోనే బదులిచ్చాడు. అయితే ఈ మాటల యుద్ధం కోహ్లీకి కలిసి రాలేదు. కేవలం 15 పరుగులు మాత్రమే చేసి అవుట్ అయ్యాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్ తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టింది." వచ్చాడు, బౌలింగ్ చేశాడు, వికెట్ పడగొట్టి వెళ్లిపోయాడు" అంటూ క్యాప్షన్ ఇచ్చింది. నిజానికి ట్రావిన్స్ హెడ్ బౌలింగ్‌కు వచ్చి ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ వికెట్ తీశాడు. కోహ్లీ హెడ్‌ను బౌలింగ్ చేయమని సవాల్ చేసినందున ఈ పోస్టు కోహ్లీని ఉద్దేశించిందేనని అభిమానులు భావిస్తున్నారు. మ్యాచ్ ముగిసిన తర్వాత కూడా కోహ్లీ కోపం తగ్గలేదు. పెవిలియన్ నుంచి వస్తూ అందరికీ షేక్ హ్యాండ్ ఇచ్చాడు కోహ్లీ. కానీ ట్రావిన్స్ హెడ్‌తో చేతులు కలపకుండా పక్కకు తప్పుకొని వెళ్లిపోయాడు. దీనికి హెడ్ కూడా షాక్ అయ్యి నవ్వి ముందుకెళ్లిపోయాడు. దీనిపై నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మైదానంలో జరిగిన విషయాలను ఇలా సీరియస్‌గా తీసుకోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. రేపో మాపో రిటైర్ కాబోతున్నా కూడా మెచ్యూరిటీ రాలేదా అని ఎద్దేవా చేస్తున్నారు. మరికొందరు కోహ్లీ అహంకారపూరితంగా వ్యవహరించారని అంటున్నారు. ఆ వ్యక్తి యాటిట్యూడే అలా ఉంటుందని, నచ్చితే మాట్లాడుతాడు లేకుంటే అసలు పట్టించుకోడని అంటున్నారు. ఈ మ్యాచ్‌లో భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో బెంగళూరు విఫలమైంది. దీంతో ఎస్ఆర్‌హెచ్ 55 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆర్సీబీ తరఫున వెంకటేష్ అయ్యర్ 44 పరుగులు, రజత్ పాటిదార్ 56 పరుగులు, కృనాల్ పాండ్యా 41 పరుగులు చేశాడు. ఈ ఓటమి బెంగళూరుకు పెద్దగా నష్టం చేయలేదు. మెరుగైన రన్‌రేటు కారణంగా పాయింట్ల పట్టికలో ఆర్సీబీ టాప్2లో ఉంది. నేరుగా క్వాలిఫైయర్ 1కు అర్హత సాధించింది. క్వాలిఫైయర్ 1లో గుజరాత్‌టైటాన్స్‌తో తలపడనుంది.



# రజత్ పాటిదార్ అరుదైన ఘనత..

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ రజత్ పాటిదార్ అరుదైన ఘనత సాధించాడు. ఐపీఎల్‌లో అత్యంత వేగంగా బంతుల పరంగా 100 సిక్సర్లు కొట్టిన భారత ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. శుక్రవారం ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో మ్యాచ్‌లో హర్షల్ పటేల్ పటేల్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టి ఈ ఘనతను సాధించాడు.ఐపీఎల్‌లో 100 సిక్సర్లు పూర్తి చేయడానికి పాటిదార్‌కు 933 బంతులు బంతులు అవసరం అయ్యాయి. ఇంతకముందు ఈ రికార్డు శివమ్ దూబె పేరిట ఉంది. అతడు 100 సిక్సర్లు కొట్టేందుకు 992 బంతులు తీసుకున్నాడు. ఇక ఓవరాల్‌గా ఐపీఎల్‌లో అత్యంత వేగంగా 100 సిక్సర్లు కొట్టిన ఆటగాళ్ల జాబితాలో పాటిదార్ మూడో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో ఆండ్రీ రస్సెల్ అగ్రస్థానంలో ఉండగా.. ఆ తరువాతి స్థానంలో నికోలస్ పూరన్ ఉన్నాడు. ఇక ఈ మ్యాచ్‌లో 39 బంతులు ఎదుర్కొన్న రజత్ పాటిదార్..



# ఎఐతో నకిలీ బికినీ ఫోటోలు

**- నెట్టింట వైరల్ కావడంపై నటి రుక్మిణీ ఆగ్రహం**

'సప్త సాగరాలు దాటి' సినిమాతో తెలుగు ప్రేక్షకులలో మంచి గుర్తింపు తెచ్చుకున్న కన్నడ నటి రుక్మిణి వసంత్‌కు సంబంధించిన కొన్ని బికినీ ఫోటోషూట్ క్లిప్స్ సోషల్ మీడియాలో విపరీతంగా కనిపించడంపై నటి రుక్మిణీ వసంత్ ఆగ్రహం చెందారు. గ్రీన్ కలర్ బికినీ ధరించి ఆమె స్విమ్మింగ్ పూల్‌లోకి దిగుతున్నట్లు ఉన్న ఈ విజువల్స్ నెటిజన్లను ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురిచేశాయి. చుట్టూ కెమెరాలు, టెక్నీషియన్లు ఉండటంతో ఇది ఏదైనా అధికారిక షూట్ అయ్యి ఉంటుందని కొందరు భావించగా, మరికొందరు మాత్రం ఇది ఏఐ డీప్‌ఫేక్ అయ్యి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తంచేశారు. అయితే ఈ వివాదంపై తాజాగా నటి రుక్మిణి వసంత్ అధికారికంగా స్పందిస్తూ ప్రకటన విడుదల చేశారు. ఇంటర్నెట్‌లో తన పేరిట సర్క్యులేట్ అవుతున్న బికినీ చిత్రాలన్నీ పూర్తిగా ఎఐ ద్వారా సృష్టించిన నకిలీ ఫోటోలని ఆమె స్పష్టం చేశారు. ఆ చిత్రాలు పూర్తిగా తప్పుడు సమాచారంతో, కల్పితంగా సృష్టించబడినవని ఆమె పేర్కొన్నారు.

బాధ్యతా రాహిత్యంగా ఇతరుల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తూ ఇటువంటి మార్ఫింగ్ కంటెంట్‌ను తయారు చేయడం మరియు వాటిని వైరల్ చేయడం తీవ్రమైన నేరమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారాన్ని తన టీమ్ చాలా తీవ్రంగా పరిగణిస్తోందని, ఈ ఫోటోలను సృష్టించిన వారిపై, అలాగే వీటిని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ప్రచారం కల్పిస్తున్న వారిపై సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేసి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబోతున్నట్లు రుక్మిణి వెల్లడించారు. నెటిజన్లు ఎవరూ కూడా ఇటువంటి నకిలీ కంటెంట్‌ను ఇతరులకు షేర్ చేయవద్దని, వాటిని ప్రోత్సహించవద్దని ఆమె ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



# అనిరుధ్‌తో లవ్‌లో కావ్య మారన్

**• త్వరలోనే వెడ్డింగ్ అంటూ సోషల్ మీడియాలో చక్కర్లు**

సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఓనర్ కావ్య మారన్‌కు సోషల్ మీడియాలో ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో ఆమె హావభావాలు, రియాక్షన్స్ తరచూ వైరల్ అవుతూ అభిమానుల్లో ప్రత్యేక గుర్తింపును సంపాదించాయి. అభిమానులు ప్రేమగా 'కావ్య పాప' అని పిలుచుకునే ఆమెకు సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం సోషల్ మీడియా, సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కావ్య మారన్ త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అంతేకాదు, ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్‌తో ఆమె పెళ్లి జరగబోతుందనే వార్తలు పెద్ద ఎత్తున వైరల్ అవుతున్నాయి. అయితే ఈ ప్రచారం కొత్తది కాదు. గత ఏడాది నుంచే కావ్య మారన్, అనిరుధ్ మధ్య సాన్నిహిత్యం ఉందంటూ సోషల్ మీడియాలో పుకార్లు వినిపించాయి. ముఖ్యంగా ఇద్దరూ న్యూయార్క్‌లో కలిసి కనిపించారనే వార్తలు రావడంతో డేటింగ్ రూమర్స్ మరింత ఊపందుకున్నాయి. అప్పటి నుంచి వీరిద్దరి గురించి అనేక కథనాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పుడు మరోసారి కొత్త ప్రచారం తెరపైకి వచ్చింది. కొన్ని మీడియా కథనాల ప్రకారం, ఇరువురి కుటుంబ సభ్యులు ఈ వివాహానికి అంగీకారం తెలిపారని, విదేశాల్లో వివాహం జరిపించే అవకాశాలపై చర్చలు జరుగు తున్నాయని సమాచారం. వివాహం అనంతరం చెన్నైలో ఘనంగా రిసెప్షన్ నిర్వహించే ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయనే ప్రచారం నడుస్తోంది. ఇదిలా ఉండగా మరో ఆసక్తికర విషయం కూడా చర్చనీయాంశమైంది. అనిరుధ్‌కు కుటుంబ సంబంధాలు ఉన్న సినీ ప్రముఖులు ఈ వివాహం కోసం ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారనే కథనాలు తమిళ మీడియా వర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే ఈ వార్తలపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మరోవైపు కావ్య మారన్ క్రీడా, వ్యాపార వ్యవహారాల్లో చురుకుగా వ్యవహరిస్తున్నారు. అయితే ఇప్పటివరకు ఈ వివాహ వార్తలపై అటు కావ్య మారన్ కుటుంబం కానీ, ఇటు అనిరుధ్ వర్గాలు కానీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

# అఖిల్ లెనిన్ టీజర్ విడుదల

**• అక్కినేని అభిమానుల్లో ఉత్సాహం**




అక్కినేని అఖిల్ హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'లెనిన్'పై ప్రేక్షకుల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. యువ దర్శకుడు మురళీకిశోర్ అబ్బూరు దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే సినిమా అనౌన్స్‌మెంట్‌తో మంచి అంచనాలు ఏర్పడగా, తాజాగా విడుదలైన టీజర్ సినిమాపై మరింత హైప్ తీసుకొచ్చింది. ఈ సినిమా జూన్ 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది. మరోవైపు అక్కినేని నాగార్జున సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి 40 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రత్యేక సందర్భంగా, 'లెనిన్' టీజర్‌ను విడుదల చేయడం అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. విడుదలైన టీజర్‌లో అఖిల్ స్టైలిష్ లుక్‌తో పాటు మాస్ ఎలిమెంట్స్ కూడా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆయన చెప్పిన డైలాగులు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. మనోడు వస్తున్నాడు? నేను తప్పిపోయి రాలేదు.. మీ అందరినీ వెతుక్కుంటూ వచ్చా? అంటూ అఖిల్ చెప్పిన డైలాగులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. ఈ డైలాగుల్లో కనిపించిన యాటిట్యూడ్, స్క్రీన్ ప్రెజెన్స్ అభిమానులను ఆకట్టుకుంటున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక టీజర్ విడుదలపై నాగార్జున కూడా స్పందించారు. తనకు ఈ టీజర్ ఒక సర్‌ప్రైజ్‌లా అనిపించిందని ఆయన పేర్కొన్నారు. టీజర్ మొత్తం ఎంతో హాయిగా, ఆకట్టుకునేలా అనిపించిందని అభిప్రాయపడ్డారు. మంచి కమ్‌బ్యాక్ కోసం ఎదురుచూస్తున్న ఆయనకు 'లెనిన్' మంచి మైలురాయిగా మారుతుందా అనే ఆసక్తి అభిమానుల్లో కనిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ చూస్తుంటే సినిమాలో యాక్షన్, భావోద్వేగాలు, మాస్ అంశాలు సమపాళ్లలో ఉండబోతున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. దీంతో జూన్ 26న విడుదల కానున్న ఈ సినిమాపై అక్కినేని అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.




# 200 కోట్లు రాబట్టిన కరుప్పు

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, స్టార్ హీరోయిన్ త్రిష జంటగా నటించిన తాజా చిత్రం 'కరుప్పు' తెలుగులో 'వీరభద్రుడు' బాక్సాఫీస్ వద్ద విజయపరంపర కొనసాగిస్తోంది. విడుదలైన కొద్ది రోజులకే ఈ సినిమా భారీ వసూళ్లు నమోదు చేస్తూ కొత్త రికార్డులను సృష్టిస్తోంది. ప్రేక్షకుల నుంచి వస్తున్న విశేష స్పందనతో ఈ చిత్రం తమిళ చిత్ర పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. విడుదలైన వారం రోజుల్లోనే 'కరుప్పు' ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్ల క్లబ్‌లో చేరి సంచలనం సృష్టించింది. ముఖ్యంగా తమిళనాడులో ఈ సినిమా సాధించిన వసూళ్లు ఇప్పుడు సినీ వర్గాల్లో ప్రత్యేక చర్చకు కారణమయ్యాయి. గత తొమ్మిది నెలలుగా తమిళనాడులో ఏ సినిమా అందుకోలేని అరుదైన ఘనతను 'కరుప్పు' సాధించింది. కేవలం తమిళనాడు రాష్ట్రంలోనే రూ.100 కోట్ల మార్క్‌ను దాటిన చిత్రంగా నిలిచింది. ఈ చిత్రాన్ని పంపిణీ చేసిన డిస్ట్రిబ్యూషన్ వర్గాలు కూడా ఈ విజయంపై ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు నమోదు చేసినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ కలెక్షన్లలో ప్రధానంగా తమిళ వెర్షన్ నుంచే అధిక ఆదాయం వచ్చినప్పటికీ, తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదలైన సినిమా కూడా మంచి ఆదరణ పొందుతోంది.

# పెద్ది విజయంపైనే రామ్‌చరణ్ ఆశలు

**- బుచ్చిబాబు దర్శకత్వానికి కూడా సవాలే**




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్.... ఆర్ఆర్ఆర్ తర్వాత గ్లోబల్ స్టార్‌గా ఎదిగిన ఆయనకు అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభించింది. అయితే ఆ తరువాత వచ్చిన సినిమాలు మాత్రం ఆశించిన స్థాయిలో విజయాలు అందుకోలేకపోయాయి. దీంతో ఇప్పుడు చరణ్ కెరీర్‌లో రాబోయే రెండు ప్రాజెక్టులు అత్యంత కీలకంగా మారాయి. ఆచార్యలో కీలక పాత్ర పోషించినప్పటికీ ఆ చిత్రం ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. అనంతరం భారీ అంచనాల మధ్య విడుదలైన గేమ్ ఛేంజర్ కూడా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేకపోయింది. స్టార్ దర్శకుడు, భారీ బ్జడెట్, భారీ తారాగణం ఉన్నప్పటికీ సినిమా ప్రేక్షకుల అంచనాలను పూర్తిగా అందుకోలేకపోయింది. దీంతో ఇప్పుడు అభిమానుల ఆశలన్నీ చరణ్ తదుపరి చిత్రం 'పెద్ది'పై నిలిచాయి. దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కిస్తున్న ఈ చిత్రం గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, గ్లింప్స్, పాటలు, టీజర్‌లకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ముఖ్యంగా చరణ్ మాస్ లుక్, రగ్గడ్ బాడీ లాంగ్వేజ్ అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. చాలా కాలం తర్వాత ఆయనను పూర్తి స్థాయి మాస్ పాత్రలో చూడబోతున్నామనే అంచనాలు అభిమానుల్లో కనిపిస్తున్నాయి. బుచ్చిబాబు తన తొలి చిత్రం ఉప్పెనతోనే దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. భావోద్వేగాలను బలంగా తెరపై చూపించడంలో ఆయన ప్రత్యేక శైలి ఉందని సినీ విశ్లేషకులు చెబుతుంటారు. అదే ఎమోషనల్ టచ్ 'పెద్ది'లో కూడా కనిపించనుందనే టాక్ వినిపిస్తోంది. ఇక 'పెద్ది' తర్వాత చరణ్ చేయబోయే సినిమా మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఎందుకంటే ఆ చిత్రానికి దర్శకత్వం వహించబోయేది సుకుమార్. ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన రంగస్థలం ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. ముఖ్యంగా చిట్టిబాబు పాత్రలో చరణ్ నటనకు భారీ ప్రశంసలు వచ్చాయి. ఆ సినిమా ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా నిలిచింది. ఇప్పుడు మరోసారి అదే కాంబినేషన్ రిపీట్ అవుతుండటంతో అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. ఒకవేళ 'పెద్ది' భారీ విజయాన్ని అందుకుంటే ఆయన మాస్ ఇమేజ్ మరింత బలపడే అవకాశం ఉంది. ఆ తర్వాత సుకుమార్ సినిమా కూడా విజయవంతమైతే గ్లోబల్ స్టార్‌గా ఆయన మార్కెట్ మరింత విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com